నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

సూర్య 18వ వసంతంలోకి ...

visit us @ http://epaper.suryaa.com

సంపుటి 18 | సంచిక 264

మంగళవారం | 15 జూలై 2025 | విజయవాడ | పేజీలు 8+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...
APPSC,TSPSC
పోటీపరీక్షల గైడెన్స్
నిపుణులైన అధ్యాపకులతో
నాణ్యమైన మెటీరియల్
కరెంట్ అఫైర్స్
నమూనా ప్రశ్నాపత్రాలు
విద్యా ఉద్యోగ సమాచారం
'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్
www.suryaepaper.com
చూడండి.

అనుగ్రహం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం : ఉత్తరాయణం - గ్రీష్మ ఋతువు, ఆషాఢ మాసం శుక్ల పక్షం బహుళ పంచమి రా.10.17 వరకు, శతభిషం ఉ.7.08 వరకు వర్జ్యం మ.1.17 నుంచి 2.49
రాహుకాలం మ.3.00 నుంచి 4.30 వరకు దుర్ముహూర్తం ఉ.8.11 నుంచి 9.03 వరకు తిరిగి రా.10.58 నుంచి 11.42 వరకు

## ఇండోనేసియాలో భూకంపం



- 6.8 తీవ్రతతో భూకంపం
- భయంతో ప్రజలు బెంబేలు

ఇండోనేసియాలో భారీ భూకంపం సంభవించింది. సోమవారం తనింబర్ దీవుల ప్రాంతంలో 6.8 తీవ్రతతో భూకంపం సంభవించింది.

వివరాలు-6లో

## డెంగ్యూకు స్వదేశీ పరిష్కారం




6 లో

- ముగింపుదశలో డెంగీఆల్ ట్రయల్స్
- 20 కేంద్రాల్లో 10 వేల మందిపై ఫేజ్ 3 ప్రయోగాలు
- టీకా భద్రత, సమర్థతపై రెండేళ్ల పాటు పర్యవేక్షణ

## సామాన్యులకు సైతం డ్రోన్ సేవలు

- వ్యవసాయం సహా వివిధ రంగాల్లో సేవలు అందించేలా పోర్టల్ రూపకల్పన
- ఏపీ డ్రోన్ మార్ట్ పోర్టల్ ప్రారంభించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు



3 లో

## రాజు గారి నియామకం రాష్ట్రానికే గర్వకారణం

- గోవా రాష్ట్ర గవర్నర్‌గా అశోక్ గజపతిరాజు నియామకం
- గవర్నర్ పదవికి గొప్ప గౌరవం తెస్తారంటూ సోషల్ మీడియాలో పోస్టు
- హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపిన మంత్రి నారా లోకేశ్

టీడీపీ సీనియర్ నేత, కేంద్ర మాజీ మంత్రి పూసపాటి అశోక్ గజపతి రాజు గోవా రాష్ట్ర గవర్నర్‌గా నియమితులైన సందర్భంగా ఏపీ మంత్రి, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ హృదయపూర్వక శుభాకా ంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి లోకేశ్ కృతజ్ఞతలు తెలియజేశారు.



2 లో

## ఉల్ఫా ఉగ్రవాదులపై సర్జికల్ స్ట్రైక్స్

- ముగ్గురు కీలక నేతలు హతం, భారత సైన్యమే చేసిందని ఆరోపణ
- ఈ దాడులకు మాకు ఎలాంటి సంబంధం లేదని ఇండియన్ ఆర్మీ క్లారిటీ



6 లో

## పాలసీలో పారదర్శకత...మద్యంలో నాణ్యతే మా ప్రభుత్వ లక్ష్యం

- పేదల జేబులు గుల్ల కాకూడదు...ఆరోగ్యం దెబ్బతినకూడదు
- అందుకోసమే దేశంలో ఎక్కడా లేని విధంగా మద్యం ధరల తగ్గింపు
- కొత్త విధానంతో అక్రమ మద్యానికి చెక్....పెరిగిన ప్రభుత్వం ఆదాయం
- ఇతర రాష్ట్రాలతో పోల్చితే మన దగ్గరే బ్రాండెడ్ మద్యం ధరలు తక్కువన్న అధికారులు
- నాణ్యత లేని మద్యం పోవడంతో...ప్రజారోగ్యంలో వచ్చిన మార్పును లెక్కించమన్న సిఎం
- ఎక్సైజ్ శాఖ సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు



2 లో

మద్యం విధానంలో పారదర్శకతే ప్రధానమని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారులకు స్పష్టం చేశారు. ఈ అంశంపై ఎలాంటి రాజీ లేదని ఆయన తేల్చి చెప్పారు. సోమవారం రాష్ట్ర సచివాలయంలో అబ్కారీ శాఖపై ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. అనుమానాస్పదంగా ఉన్న బ్రాండ్ల విక్రయాలన్నీ నిలిపివేయాల్సిందిగా ఆయన ఆదేశాలు జారీ చేశారు. జాతీయ, అంతర్జాతీయ బ్రాండ్లు, నాణ్యత ఉన్న మద్యం విక్రయాలు మాత్రమే జరగాలని ఆయన అధికారులకు తేల్చి చెప్పారు. ప్రజల ఆరోగ్యం కంటే ఏదీ ముఖ్యం కాదని అన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ నాన్ డ్యూటీ పెయిడ్ లిక్కర్, నాటు సారా విక్రయాలు జరగడానికి వీల్లేదని స్పష్టం చేశారు.

## చైనాలో ఎస్ జైశంకర్ పర్యటన

సానుకూలతను వ్యక్తం చేసిన కేంద్రమంత్రి

6 లో

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

## ఖర్చు దండిగా దళారులకు పండగ

- పీడీ యాక్ట్ కేసులు పెడతామన్నా జంకని రేషన్ మాఫియా
- జనం తినని బియ్యానికి దండగ ఖర్చు
- అడ్డు అదుపు లేని బియ్యం మాఫియా ఆగడాలు
- అక్రమ కార్డులతోనే అక్రమాలు మొదలు
- రేషన్ బియ్యం తినరు, కార్డులు వదలరు
- ప్రభుత్వ ఖర్చు దళారీలకు ఆదాయం



7 లో

## పొగాకు కొనుగోళ్లలో వేగం పెంచండి

- కొనుగోలు కేంద్రాలను పెంచాలని మార్క్ ఫెడ్ అధికారులకు ఆదేశం
- కేజీ నుంచి 20 క్వింటాల పొగాకు ఉన్న రైతుల వద్ద అర్జెంట్‌గా కొనుగోలు చేయండి
- పెద్ద రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపడతామని సూచన
- రైతులకు నష్టం వాటిల్లకుండా పటిష్ఠ చర్యలు చేపట్టాలని సూచించిన మంత్రి అచ్చెన్నాయుడు

మార్క్ ఫెడ్ ద్వారా చేపట్టిన పొగాకు కొనుగోళ్ల వేగాన్ని మరింత పెంచే దిశగా అధికారులు చర్యలు చేపట్టాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ఆదేశించారు.



3 లో


## వచ్చే నెల నుంచి చేనేతలకు ఉచిత కరెంట్



2 లో

చేనేత కార్మికులకు మంత్రి సవిత శుభవార్త అందించారు. ఆగస్టు 7వ తేదీ నుంచి రాష్ట్రవ్యాప్తంగా చేనేత కూలీలకు నెలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్, పవర్ లూమ్ యూనిట్లకు 500 యూనిట్ల వరకు ఉచితంగా అందిస్తామని సవిత ప్రకటించారు. చేనేత కుటుంబాల ఆరోగ్య భద్రతను దృష్టిలో ఉంచుకుని ప్రత్యేక ఆరోగ్య పథకాన్ని కూడా త్వరలో ప్రవేశపెట్టనున్నట్టు చెప్పారు.

## అంతా ఇంతే!




మన పార్టీకి కూడా గాంధీ పేరే శ్రీరామ రక్ష

## ఈగల్‌తో గంజాయి, డ్రగ్స్‌పై ఉక్కుపాదం

- ప్రభుత్వం, హోమ్ శాఖ, ఈగల్ టీమ్ సమిష్టి కృషితో మంచి ఫలితాలు సాధించాం
- గంజాయి హబ్‌గా పేరొందిన ఉత్తరాంధ్ర ఏజెన్సీని కాఫీ బ్రాండ్‌గా తీర్చిదిద్దాం
- రాష్ట్ర హోమ్, డిజాస్టర్ శాఖ మంత్రి వంగలపూడి అనిత

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో వారి సూచనలు, సలహాల మేరకు డేగ కన్నుతో గంజాయి, డ్రగ్స్‌పై ఉక్కుపాదం మోపి గత ఏడాది కాలంలో మంచి ఫలితాలను సాధించడం జరిగిందని రాష్ట్ర హోం మరియు డిజాస్టర్ శాఖ మంత్రి వంగలపూడి అనిత పేర్కొన్నారు. ప్రభుత్వం, హోం శాఖ మరియు ఈగల్ టీమ్ సమిష్టి కృషి వల్లే ఇది సాధ్యమైందన్నారు.



2 లో

## ఫైబర్ నెట్‌ను మళ్లీ గాడిన పెడదాం



3 లో

- రాజకీయ అవసరాల కోసం ఎఫ్‌ఎస్ఎల్ గత ప్రభుత్వం నాశనం చేసింది
- వైసీపీ నిర్వాకంతో ఐదేళ్లలో 8.70 లక్షల నుంచి 4.50 లక్షలకు పడిపోయిన కనెక్షన్లు
- ఫైబర్ నెట్‌లో వైసీపీ కార్యకర్తల్ని నియమించి నిధుల దుర్వినియోగం
- ఏపీ స్టేట్ ఫైబర్ నెట్‌పై సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్ష

## గోవా గవర్నర్‌గా అశోక్ గజపతిరాజు



- మూడు రాష్ట్రాలకు కొత్త గవర్నర్లు
- హరియాణా గవర్నర్‌గా అషిం కుమార్ ఘోష్
- లద్ధాఖ్ లెఫ్టినెంట్ గవర్నర్‌గా కవీందర్ గుప్తా

వివరాలు-6లో



# ప్రొఫెసర్లుగా పదోన్నతికి నిబంధనల మినహాయింపునకు ప్రభుత్వం అంగీకారం

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : జాతీయ వైద్య సంఘం(ఎన్ ఎంసి) నియమాల మేరకు కొత్త మరియు పాత ప్రభుత్వ వైద్య కళాశాలల్లో ప్రొఫెసర్ పోస్టులను భర్తీ చేసే నిమిత్తం అసోసియేట్ ప్రొఫెసర్లకు పదోన్నతి కల్పించడానికి కనీస అర్హతల్లో మినహాయింపు ఇవ్వడానికి రాష్ట్ర ప్రభుత్వం అంగీకరించింది. సర్వీసు నియమాల ప్రకారం 3 సంవత్సరాల బోధనానుభవం ఉన్న అసోసియేట్ ప్రొఫెసర్లను ప్రొఫెసర్లుగా ప్రమోట్ చేస్తారు. అయితే...ప్రభుత్వ వైద్య కళాశాలల్లో ప్రొఫెసర్ల కొరత ఉంది. 2025-26 సంవత్సరానికి వైద్య విద్య ప్రవేశాలకు ఎన్ ఎంసి అనుమతి పొందడానికి ఈ కొరతను పూరించాల్సి ఉంటుంది. ఇందునిమిత్తం...ఒక సంవత్సరం బోధనానుభవం ఉన్న అసోసియేట్ ప్రొఫెసర్లకు పదోన్నతి కల్పించడానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆమోదించారు. ఈ నిబంధన సడలింపు ఈ ఒక్కసారికి మాత్రమే వర్తిస్తుంది. ఈ నిబంధన సడలింపు నేపథ్యంలో...కాంట్రాక్టు ప్రాతిపదికన ప్రొఫెసర్ల నియామకం చేపట్టాలన్న గత ప్రతిపాదనను వాయిదా వేయాలని వైద్యారోగ్య శాఖ మంత్రి ఆదేశించారు. అర్హత నిబంధన సడలింపు మేరకు అసోసియేట్ ప్రొఫెసర్లకు ప్రొఫెసర్లుగా పదోన్నతి కల్పించిన అనంతరం అవసరం మేరకు కాంట్రాక్టు ప్రొఫెసర్ల నియామకాన్ని పరిశీలించాలని మంత్రి సూచించారు. విజయనగరం, పాడేరు, రాజమహేంద్రవరం, ఏలూరు, మచిలీపట్నం మరియు నంద్యాల ప్రభుత్వ వైద్య కళాశాలలతో పాటు కొన్ని పాత ప్రభుత్వ వైద్య కళాశాలల్లో కూడా ప్రొఫెసర్ల కొరత ఉంది. ఈలోటును పూర్తిచేసేందుకు నిబంధనల్లో సడలింపుతో పదోన్నతులు జరుగనున్నాయి. అసోసియేట్ ప్రొఫెసర్ల లోటును భర్తీ చేయడానికి సర్వీసు నియమాల మేరకు అసిస్టెంట్ ప్రొఫెసర్లకు అవసరం మేరకు పదోన్నతి కల్పించనున్నారు. అసిస్టెంట్ ప్రొఫెసర్ల కొరతను పూరించడానికి గతంలో చేపట్టిన వాకిన్ రిక్రూట్మెంట్ ప్రక్రియను కొనసాగించనున్నారు.



# పాలసీలో పారదర్శకత...మద్యంలో నాణ్యతే ప్రభుత్వ లక్ష్యం

● పేదల జేబులు గుల్ల కాకూడదు...ఆరోగ్యం దెబ్బతినకూడదు ● అందుకోసమే దేశంలో ఎక్కడా లేని విధంగా మద్యం ధరల తగ్గింపు ● కొత్త విధానంతో అక్రమ మద్యానికి చెక్....పెరిగిన ప్రభుత్వ ఆదాయం ● ఇతర రాష్ట్రాలతో పోల్చితే మన దగ్గరే బ్రాండెడ్ మద్యం ధరలు తక్కువన్న అధికారులు ● నాణ్యత లేని మద్యం పోవడంతో...ప్రజారోగ్యంలో వచ్చిన మార్పును లెక్కించమన్న సీఎం ● ఎక్సైజ్ శాఖ సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : మద్యం విధానంలో పారదర్శకతే ప్రధానమని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారులకు స్పష్టం చేశారు. ఈ అంశంపై ఎలాంటి రాజీ లేదని ఆయన తేల్చి చెప్పారు. సోమవారం రాష్ట్ర సచివాలయంలో అబ్కారీ శాఖపై ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. అనుమానాస్పదంగా ఉన్న బ్రాండ్ల విక్రయాలన్నీ నిలిపివేయాల్సిందిగా ఆయన ఆదేశాలు జారీ చేశారు. జాతీయ, అంతర్జాతీయ బ్రాండ్లు, నాణ్యత ఉన్న మద్యం విక్రయాలు మాత్రమే జరగాలని ఆయన అధికారులకు తేల్చి చెప్పారు. ప్రజల ఆరోగ్యం కంటే ఏదీ ముఖ్యం కాదని అన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ నాన్ డ్యూటీ పెయిడ్ లిక్కర్, నాటు సారా విక్రయాలు జరగడానికి వీల్లేదని స్పష్టం చేశారు. ప్రజారోగ్యంపై ప్రభావం పడకుండా నాణ్యమైన మద్యాన్ని మాత్రమే విక్రయించేలా చూడాలని స్పష్టం చేశారు. గత ప్రభుత్వ హయాంలో పెద్ద ఎత్తున నకిలీ బ్రాండ్ల విక్రయాలు ఆంధ్రప్రదేశ్ లో జరిగాయని తద్వారా ప్రజల ఆరోగ్యం పాడైందని అన్నారు.

**నకిలీ బ్రాండ్లతో ప్రజారోగ్యంపై ప్రభావం**

నకిలీ మద్యం బ్రాండ్ల కారణంగా ట్రేడ్ డైవర్ట్ అయ్యిందని తద్వారా రాష్ట్రం ఆదాయం కోల్పోయిందని అన్నారు. అదే సమయంలో ప్రజల ఆరోగ్యం కూడా దెబ్బతిందని సీఎం అన్నారు. 2014 నుంచి 19 మధ్య అమలైన మద్యం పాలసీ ఎలా ఉంది.. గత ప్రభుత్వ హయాంలో అమలు చేసిన విధానం పై అధ్యయనం చేసి నివేదికను ప్రజల ముందు ఉంచాలని సీఎం స్పష్టం చేశారు. కూటమి అధికారంలోకి వచ్చాక అమలు చేసిన నూతన మద్యం పాలసీతో ఏపీ రెవెన్యూ పెరిగిందని స్పష్టం చేశారు. గతంలో పొరుగు రాష్ట్రాలకు తరలిపోయిన ఆదాయం ఇప్పుడు రికవరీ వచ్చిందని అన్నారు. గతంలో జే బ్రాండ్ల కారణంగా గంజాయికి, డ్రగ్స్ కు అలవాటు పడ్డారని ..ప్రజారోగ్యం తీవ్రంగా ప్రభావం పడిందని అన్నారు. అలాగే స్వార్థం కోసం గత పాలకులు తెచ్చిన సొంత బ్రాండ్లు ఇప్పుడు కనిపించకుండా పోయాయని అన్నారు. ప్రజలు కూడా దీన్ని గుర్తించారని అన్నారు.

**మార్కెట్ లో ఉన్నవి ప్రముఖ బ్రాండ్లే**

గత ప్రభుత్వ హయాంలో విక్రయించిన నకిలీ మద్యం బ్రాండ్లను ఎంత వరకు అరికట్టగలిగారని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారుల నుంచి వివరాలు తెలుసుకున్నారు. నాసిరకమైన బ్రాండ్లు ఇంకా ఏమైనా మార్కెట్ లో కొనసాగుతున్నాయా అని సీఎం ఆరా తీశారు. గతంలో విస్తృతంగా స్థాయిలో విక్రయించిన అనామక మద్యం బ్రాండ్లు నూతన పాలసీ అమలు పూర్తిగా తగ్గినట్టు అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. ప్రస్తుతం అన్ని ప్రముఖ బ్రాండ్లు ఇప్పుడు మార్కెట్ లో అందుబాటులో ఉన్నాయని వివరించారు. గతంలో మార్కెట్లో 68 శాతం మేర అనామక బ్రాండ్లకు చెందిన మద్యమే అందుబాటులో ఉండేదని అధికారులు వెల్లడించారు. ప్రస్తుతం ఆ నాసిరకం బ్రాండ్ల విక్రయం జరక్కుండా చూస్తున్నామని అధికారులు సీఎంకు తెలియచేశారు. దేశీయ, విదేశీ కంపెనీలకు చెందిన ప్రముఖ బ్రాండ్లన్నీ ఏపీ మార్కెట్ లో కొనుగోలు దారులకు అందుబాటులో ఉన్నాయని వివరించారు.


**చరిత్రలో తొలిసారి తగ్గిన మద్యం ధరలు**

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక నూతన మద్యం పాలసీ అమలు



అనంతరం అబ్కారీ శాఖ చరిత్రలో తొలిసారి మద్యం ధరలు దిగి వచ్చాయి. మద్యం పై గతంతో పోలిస్తే కనీసం రూ.10 100 వరకూ ధరలు తగ్గినట్టు అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. పేద ప్రజల జేబులు కొల్లగొట్టేలా ప్రభుత్వం వ్యవహరించకూడదు, దోపిడీ ఉండకూడదు అనే ఉద్దేశ్యంతో దేశంలో ఎక్కడా లేని విధంగా మద్యం ధరలు తగ్గించామని సిఎం అన్నారు. ఈ కారణంగా ప్రతీ నెలా కొనుగోలు దారులపై రూ. 116 కోట్ల రూపాయల మేర భారం తగ్గుతుందని అధికారులు తెలిపారు. పొరుగు రాష్ట్రాలైన తెలంగాణా, కర్ణాటక, తమిళనాడు తో పోలిస్తే ఏపీలో విక్రయిస్తున్న టాప్ 30 బ్రాండ్ల మద్యం ధరలు తక్కువగా ఉన్నాయన్నారు. మరోవైపు పర్మిట్ రూమ్ లను అనుమతించే అంశంపై కమిటీ అధ్యయనం చేసిన అనంతరం నిర్ణయం తీసుకోవాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. పర్మిట్ రూంలు లేకపోవడం వల్ల ఎక్కడ పడితే అక్కడ మద్యం తాగుతున్నారని...ఇది సమస్యలకు కారణం అవుతుందని అధికారులు వివరించారు. దీన్ని నివారించేందుకు పెద్ద ఎత్తున కేసులు నమోదు చేస్తున్నా...పూర్తి గా నివారించ లేకపోతున్నామని...పర్మిట్ రూంలు ఇచ్చి...అక్కడి వరకే పరిమితం చేస్తే మంచిది అధికారులు వివరించారు. అలాగే పర్యాటక రంగానికి ఊతమిచ్చేందుకు ఆస్కారం ఉన్న ప్రాంతాల్లోనూ మైక్రో బ్రూవరీలను అనుమతించాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

## రాయచోటి రోడ్డు ప్రమాదంపై
# సీఎం చంద్రబాబు దిగ్భ్రాంతి




ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : అన్నమయ్య జిల్లాలో రాత్రి జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంపై ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. పుల్లంపేట మండలం రెడ్డిచెరువు కట్టపై మామిడి లోడుతో వెళ్తున్న లారీ బోల్తాపడి 9 మంది మృతి చెందడంపై విచారం వ్యక్తం చేశారు. ప్రమాదానికి గల కారణాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రమాదంలో 9 మంది చనిపోయారని, గాయపడిన వారికి మెరుగైన చికిత్స అందిస్తున్నామని అధికారులు సీఎంకు తెలిపారు. రాజంపేట నుంచి రైల్వే కోడూరుకు వీరు ప్రయాణిస్తున్న సమయంలో రాత్రి ఈ ప్రమాదం చోటు చేసుకుందని అధికారులు సీఎంకు వివరించారు. మృతులంతా రైల్వేకోడూరు సెట్టిగుంట ఎస్టీ కాలనీకి చెందిన కూలీలని తెలియడంతో సీఎం తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. కూలీ పనులకు వెళ్లి ఇంటికి వచ్చే సమయంలో మృత్యువాత పడటం బాధాకరమని అన్నారు. మృతుల కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. గాయపడిన వారికి నాణ్యమైన వైద్య చికిత్స అందించాలని సీఎం చంద్రబాబు అధికారులను ఆదేశించారు.

# కూలీల దుర్మరణం బాధాకరం



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : అన్నమయ్య జిల్లా రెడ్డిపల్లె చెరువు కట్ట వద్ద వాహనం బోల్తా పడిన దుర్ఘటనలో తొమ్మిది మంది కూలీలు దుర్మరణం పాలయ్యారని తెలిసి దిగ్భ్రాంతి చెందాను. మృతుల కుటుంబాలకి నా ప్రగాఢ సానుభూతి తెలియచేస్తున్నాను. వీరంతా మామిడి కోతకు సంబంధించిన కూలీలు అని అధికారుల ద్వారా సమాచారం వచ్చింది. క్షతగాత్రులకి మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా యంత్రాంగానికి సూచించాను. బాధిత కుటుంబాలను ప్రభుత్వం తగిన విధంగా ఆదుకుంటుంది.

# 17 నుంచి ఏపీకి భారీ వర్ష సూచన

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఏపీలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణశాఖ కీలక హెచ్చరికలు జారీ చేసింది. ఈ నెల 17 నుంచి రాష్ట్రవ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తాయని వెల్లడించింది. కాగా వాయువ్య బంగాళాఖాతంలో ఏర్పడే అల్పపీడనం ప్రభావంతో వర్షాలు భారీ నుంచి అతి భారీగా కురిసే అవకాశం ఉందని వాతావరణశాఖ స్పష్టం చేసింది. ఇదిలా ఉండగా నిన్న ఏపీలోని పలు జిల్లాల్లో భారీ వర్షాలు కురిసిన విషయం తెలిసిందే.

# రాజు గారి నియామకం రాష్ట్రానికే గర్వకారణం

● గోవా రాష్ట్ర గవర్నర్‌గా అశోక్ గజపతిరాజు నియామకం ● గవర్నర్ పదవికి గొప్ప గౌరవం తెస్తారంటూ సోషల్ మీడియాలో పోస్టు ● హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపిన మంత్రి నారా లోకేశ్

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : టీడీపీ సీనియర్ నేత, కేంద్ర మాజీ మంత్రి పూసపాటి అశోక్ గజపతి రాజు గోవా రాష్ట్ర గవర్నర్‌గా నియమితులైన సందర్భంగా ఏపీ మంత్రి, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి లోకేశ్ కృతజ్ఞతలు తెలియజేశారు. సోషల్ మీడియా వేదికగా స్పందిస్తూ, అశోక్ గజపతి రాజు గారు సమగ్రత, నీతి, ప్రజా సేవకు అంకితభావం వంటి లక్షణాలతో గవర్నర్ కార్యాలయానికి గొప్ప గౌరవాన్ని తీసుకొస్తారని నమ్ముతున్నాను అని లోకేశ్ పేర్కొన్నారు.

## కేంద్రమంత్రి సోనో వాల్‌కు
# అప్పన్న చందన ప్రసాదం



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : .విశాఖ వచ్చిన కేంద్ర పోర్టులు వాటర్ వేస్ శాఖ మంత్రి సర్బానంద్ సోనోవాల్ ను సోమవారం విశాఖ పోర్ట్ ట్రస్ట్ సలహా మండలి కమిటీ మాజీ సభ్యులు, నావెల్ డాక్ యార్డ్ కేటిబి అసోసియేషన్ గౌరవాధ్యక్షులు, జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రిని ఘనంగా సత్కరించిన శ్రీను బాబు సింహాద్రి నాథుడు చందన ప్రసాదం అందజేశారు. అలాగే సింహాచలం ఆలయ విశిష్టతను కేంద్ర మంత్రి కి శ్రీనుబాబు తెలియజేశారు. దేశంలోనే రెండు అవతారాలు కలయిక గల సింహాద్రి నాథుడు అత్యంత మహిమాన్వితుడని తెలియజేయగా మంత్రి స్వామికి సంబంధించిన అన్ని విషయాలను ఆసక్తిగా తెలుసుకున్నారు. అనంతరం పోర్ట్ లో పర్మినెంట్ కాకుండా ఉన్న కొంత మంది మేస్త్రి లు, కార్మికుల సమస్యలను మంత్రి దృష్టికి తీసుకువెళ్లారు.

# ఈగల్‌తో గంజాయి, డ్రగ్స్‌పై ఉక్కుపాదం

● ప్రభుత్వం, హోమ్ శాఖ, ఈగల్ టీమ్ సమిష్టి కృషితో మంచి ఫలితాలు సాధించాం ● గంజాయి హబ్‌గా పేరొందిన ఉత్తరాంధ్ర ఏజన్సీని కాఫీ బ్రాండ్‌గా తీర్చిదిద్దాము ● రాష్ట్ర హోమ్, డిజాస్టర్ శాఖ మంత్రి వంగలపూడి అనిత




ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో వారి సూచనలు, సలహాల మేరకు డేగ కన్నుతో గంజాయి, డ్రగ్స్ పై ఉక్కుపాదం మోపి గత ఏడాది కాలంలో మంచి ఫలితాలను సాధించడం జరిగిందని రాష్ట్ర హోం మరియు డిజాస్టర్ శాఖ మంత్రి వంగలపూడి అనిత పేర్కొన్నారు. ప్రభుత్వం, హోం శాఖ మరియు ఈగల్ టీమ్ సమిష్టి కృషి వల్లే ఇది సాధ్యమైందన్నారు. సోమవారం రాష్ట్ర సచివాలయంలో పాత్రికేయులతో ఆమె మాట్లాడుతూ రాష్ట్రం నుండి గంజాయి, డ్రగ్స్ మహమ్మారిని తరిమికొట్టేందుకు చంద్రబాబు నాయుడు రాష్ట్ర ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన నాటి నుండే ఒక యజ్ఞాన్ని ప్రారంభించడం జరిగిందన్నారు. ఇందులో బాగంగా విద్య, వైద్య, ఎక్సైజ్, గిరిజన సంక్షేమం మరియు హోం శాఖల మంత్రులతో ప్రభుత్వం ఒక సబ్ కమిటీని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కమిటీ నేతృత్వంలోఅమరావతి హెడ్ క్వార్టర్ తో పాటు రాజమహేంద్రవరం మరియు విశాఖపట్నం కేంద్రాలుగా ఈగల్ టాస్కు ఫోర్సును ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అదే విధంగా 26 జిల్లాల్లో ఈగల్ సెల్స్ ను ఏర్పాటు చేసి గంజాయి, డ్రగ్స్ నియంత్రణకై పటిష్టమైన చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. అన్ని ప్రముఖ కేంద్రాల్లో చెక్ పోస్టులు, సిసి కెమేరాలు పెట్టి గంజాయి సాగును, రవాణాను నియంత్రించడం జరిగిందన్నారు. గత ఏడాది కాలంలో దాదావు 831 కేసులను బుక్ చేసి 2,114 మందిని అరెస్టు చేయడమే కాకుండా 23,770 కేజీల గంజాయిని, 27 లీటర్ల హాషిష్ ఆయిల్ ను సీజ్ చేయడం జరిగిందన్నారు. 293 వాహనాలను కూడా సీజ్ చేశామన్నారు. గంజాయి సాగును ప్రోత్సహించే కింగ్ పిన్స్ పై దృష్టి సారించడమే కాకుండా వారి ఆర్థిక లావాదేవీల ఆధారంగా ఏడుగురికి చెందిన రూ.7.75 కోట్ల ఆస్తులను కూడా సీజ్ చేయడం జరిగిందని ఆమె తెలిపారు. ఆపరేషన్ గరుడ లో భాగంగా దాదావు 100 జాయింట్ టీమ్ లు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని మెడికల్ షాపులపై దాడులు నిర్వహించి డ్రగ్స్ అండ్ కాస్మొటిక్ యాక్టు-1940 ని ఉల్లంఘిస్తున్నట్లుగా 150 మెడికల్ షాపులను గుర్తించి సీజ్ చేయడం జరిగిందని ఆమె తెలిపారు. ఒడిస్సా లింక్డు 27 రైళ్లల్లో ఈగల్ టీమ్స్ జాయింట్ రైల్ బేస్డు ఆపరేషన్స్ నిర్వహించి ఆరుగురిని అరెస్టు చేయడమే కాకుండా 37 కేజీల గంజాయిని, 152 గంజా చాక్లేట్స్ ను సీజ్ చేయడం జరిగిందన్నారు. గతంలో గంజాయి, డ్రగ్స్ కు హబ్ గా ఆంధ్రప్రదేశ్ మారిపోయిందని ప్రక్క రాష్ట్రాల డిజిపిలే విమర్శించే వారన్నారు. అయితే ఇప్పుడు రాష్ట్రంలో అటు వంటి పరిస్థితులు లేవని, గంజాయి హబ్ గా పేరొందిన ఉత్తరాంధ్ర ఏజన్సీ ప్రాంతాలైన అరకు, పాడేరు నేడు అత్యుత్తమమైన కాఫీకి బ్రాండ్ గా మంచి పేరు పొందాయన్నారు. ప్రపంచంలోని పలు దేశాలతో పాటు పార్లమెంట్ లో కూడా అరకు కాఫీ అవుట్ లెట్స్ ను పెట్టి ఎంతగానో ప్రమోట్ చేయడం వల్ల ఇది సాధ్యమైందన్నారు. అదే సమయంలో ఈగల్ టాస్కు ఫోర్సెస్, ఈగల్ సెల్స్ ద్వారా 325 హాట్ స్పాట్ స్టాట్ గ్రామాల్లో గంజాయి సాగును నియంత్రించడమే కాకుండా, గిరిజనుల జీవనోపాధికై 35 వేల ప్రత్యామ్నాయ పంటల సాగుకై గత ఏడాది కాలంలో దాదావు 40 లక్షల మొక్కలను పంపిణీ చేస్తూ తగిన ఆర్థిక సహాయాన్ని కూడా అందించడం జరుగుచున్నదన్నారు. ఈ ఏడాది 2 కోట్ల మేర మొక్కలను పంపిణీ చేసే లక్ష్యాన్ని నిర్దేశించుకోవడం జరిగిందన్నారు. ఏఎస్ఆర్ జిల్లాలో 94.77 ఎకరాల్లో గంజాయి సాగును రూపుమాపి, ప్రత్యామ్నాయ పంటల సాగును ప్రోత్సహించేందుకై 31,185 మొక్కలను పంపిణీ చేయడం జరిగిందన్నారు. దాదావు 8,200 అవగాహన శిభిరాలను నిర్వహించి గంజాయి సాగు వల్ల సంభవించే పరిణామాలు, ప్రభుత్వ పరంగా తీసుకుంటున్న కఠిన చర్యలను అమాయకులైన గిరిజనులకు వివరించడం జరిగిందని ఆమె తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని పాఠశాలలు, కళాశాలల్లో దాదావు 40 వేలకు పైగా ఈగల్ క్లబ్ లను ఏర్పాటు చేసి విద్యార్థులు గంజాయి, డ్రగ్స్ బారిన పడకుండా అవగాహన కల్పించడం జరుగుతుందని ఆమె తెలిపారు. ఈగల్ డిఐజి రవికృష్ణ పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా ఈగల్ ఇప్పటికి వరకూ సాధించిన ప్రగతిని వివరిస్తూ గంజాయి, డ్రగ్స్ రహిత రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ ను తీర్చిదిద్దాలనే లక్ష్యంతో భవిష్యత్తులో వ్యూహాత్మంగా చేపట్టనున్న కార్యక్రమాలను వివరించారు. గంజాయి, డ్రగ్స్ నియంత్రణా చర్యల్లో భాగంగా డేటా సెంటర్ ఏర్పాటుతో పాటు మాదకద్రవ్యాల నెట్ వర్కును ఆధునిక సాంకేతిక సహాయంతో చేదించేందుకు చర్యలు తీసుకోనున్నామన్నారు. మాదకద్రవ్యాల సరఫరా, వినియోగించే నేరస్తులపై ఆర్థిక దర్యాప్తు చేయడంతో పాటు ల్యా చట్టాన్ని పటిష్టంగా అమలు పర్చుతామన్నారు. పరివర్తన చెందిన నేరస్తులకు పునరావాసం కల్పిస్తామని, ఈగల్ క్లబ్స్ ద్వారా డ్రగ్స్ ఒద్దు బ్రదర్ అంటూ డ్రగ్స్ వల్ల ఎదురయ్యే దుష్ఫలితాలపై అవగాహన కల్పిస్తామన్నారు.

# వచ్చే నెల నుంచి చేనేతలకు ఉచిత కరెంట్



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : చేనేత కార్మికులకు మంత్రి సవిత శుభవార్త అందించారు. ఆగస్టు 7వ తేదీ నుంచి రాష్ట్రవ్యాప్తంగా చేనేత కూలీలకు నెలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్, పవర్ లూమ్ యూనిట్లకు 500 యూనిట్ల వరకు ఉచితంగా అందిస్తామని సవిత ప్రకటించారు. చేనేత కుటుంబాల ఆరోగ్య భద్రతను దృష్టిలో ఉంచుకుని ప్రత్యేక ఆరోగ్య పథకాన్ని కూడా త్వరలో ప్రవేశపెట్టనున్నట్టు చెప్పారు. అలాగే చేనేత ఉత్పత్తులకు ప్రోత్సాహం కల్పించేందుకు కొత్తగా మరిన్ని ఆప్కో కేంద్రాలను అందుబాటులోకి తీసుకురానున్నట్టు హామీ ఇచ్చారు.

# జగన్ భ్రష్టు పట్టించిన విద్యా వ్యవస్థను లోకేష్ గాడిన పెట్టారు

## ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : 2019-24 మధ్య కాలంలో భ్రష్టు పట్టిన విద్యా వ్యవస్థను కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గాడిలో పెట్టడం జరుగుతోంది. ప్రాథమిక విద్య, కళాశాల విద్య, యూనివర్సిటీలు, ఇంజనీరింగ్ కాలేజీలు అన్ని రకాల విద్యా సంస్థలను తమ రాజకీయ స్వార్థ ప్రయోజనాల కోసం జగన్మోహన్ రెడ్డి వాడుకున్నాడు. లోకేష్ బాబు విద్యామంత్రిగా బాధ్యతలు తీసుకున్నాక వాటన్నిటిని గాడిలో పెట్టడం జరుగుతోంది. జగన్ జీవో నెంబర్ 117 ద్వారా పాఠశాల విద్యను నిర్వీర్యం చేశారు. లోకేష్ ఆ జీవో నెంబర్ 117 ను రద్దు చేసి రాష్ట్రంలో ప్రాథమిక పాఠశాల విద్యను ప్రజల దరిచేరే విధంగా చేశారు. మంచి విలువలతో కూడిన విద్యను అందిస్తున్నారు. ఇందుకు అనేక చర్యలు తీసుకున్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా 1వ తరగతి నుంచి 5 వ తరగతి వరకు ఉన్న ప్రాథమిక పాఠశాలల్ని రాష్ట్రంలోని మోడల్ ప్రైమరీ స్కూల్ వ్యవస్థ పట్ల అందరూ చూసే విధంగా లోకేష్ తీర్చిదిద్దారు. ఇంటర్మీడియట్ విద్యను కూడా జగన్ సర్వనాశనం చేశాడు. గతంలో ఉండిన మధ్యాహ్న భోజన పథకాన్ని రద్దు చేశాడు. లోకేష్ బాధ్యతలు తీసుకున్నాక ఇంటర్మీడియట్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకాన్ని తిరిగి అమలు చేశారు. దీంతో బడుగు, బలహీన వర్గాల విద్యార్థులు చదువుకునే అవకాశం కలిగింది. దీంతోపాటు ఇంటర్మీడియట్ విద్యార్థినీ విద్యార్థులకు అనేక సహాయ సహకారాలు అందించడం జరిగింది. రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాలన్నిటిని రాజకీయ పునరావాస కేంద్రాలుగా జగన్ మార్చేశారు. జగన్ తన బంధువుల కోసం, తన పార్టీ అనుచరుల కోసం విశ్వవిద్యాలయాలను ఒక రాజకీయ పునరావాస కేంద్రాలుగా మార్చేశారు. జగన్ తన సమీప బంధువైన సుందరవల్లిని నెల్లూరులోని సింహపురి యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ గా నియమించడం జరిగింది. తన అనుంగ అనుచరుడైన రామకృష్ణ రెడ్డిని శ్రీకృష్ణదేవరాయ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ గా నియమించడం జరిగింది. తన పార్టీ అభిమాని తన అనుచరుడైన ప్రసాద్ రెడ్డిని ఆంధ్ర యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ గా నియమించడం, కడపలో 2020 సంవత్సరంలో నెలకొల్పిన వైఎస్సార్ ఆర్కిటెక్చర్ యూనివర్సిటీకి సురేంద్రనాథ రెడ్డిని రిజిస్టార్ గా నియమించడం జరిగింది. తన బంధువులను ఆర్థికంగా బలోపేతం చేయడం కోసం వాళ్లకు ఉపాధి చూపించడం కోసం విశ్వవిద్యాలయాలను ఆయన వాడుకోవడం జరిగింది. కానీ లోకేష్ బాబు మంత్రి అయిన తర్వాత విశ్వవిద్యాలయాల్లో రాజకీయాలకు వాడుకోకూడదని చెప్పి ఒక నూతన ఆలోచనతో ఈ దేశంలో పేరెన్నిక గన్న అనేకమంది ప్రొఫెసర్లను, ఉన్నత విద్యావంతులను అందరిని దరఖాస్తు చేసుకొమ్మని చెప్పి అర్హులైనవారిని యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ గా నియమించడం జరుగుతోంది. లోకేష్ కు విద్యా వ్యవస్థ పట్ల చిత్తశుద్ధి ఉంది. 16,324 ఉపాధ్యాయ పోస్టులను డీఎస్సీ ద్వారా భర్తీ చేసేదానికి ఎన్డిఏ ప్రభుత్వం శ్రీకారం చుట్టడం జరిగింది. జగన్మోహన్ రెడ్డి తన ప్రభుత్వ హయాంలో కేవలం 5000 మాత్రమే ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉన్నాయని అపద్ధపు ప్రచారం చేశారు. నాలుగు నెలల్లోనే దాదావు 11,000 ఉపాధ్యాయ పోస్టులను పెంచారు. ఆ ప్రక్రియ కూడా పూర్తికావచ్చింది. ఆగస్టు లోపలనే ఈ రాష్ట్రంలో ఉన్న ఖాళీగా ఉన్న అన్ని టీచర్ పోస్టులను భర్తీ చేసి పాఠశాల విద్యను మరింత సమున్నతంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవడం జరుగుతోంది. గత 10, 15 రోజులుగా కడపలోని ఆర్కిటెక్చర్ యూనివర్సిటీకి సంబంధించిన విద్యార్థులు ఆందోళన చెందడం జరుగుతోంది. దానికి కారణం 2020 సంవత్సరంలో జగన్మోహన్ రెడ్డి తన బావమర్ది కళ్లల్లో ఆనందం చూడడం కోసం యూనివర్సిటీని స్థాపించి అక్కడ సురేంద్రనాథ్ రెడ్డి ని వైస్ ఛాన్సలర్ గా నియమించడం జరిగింది. ఏదైనా ఒక విద్యా సంస్థ ను ఏర్పాటు చేసేటప్పుడు సంబంధిత ప్రభుత్వాల అనుమతులు తీసుకోవాల్సి ఉంటుంది. ఆర్కిటెక్చర్ యూనివర్సిటీ ప్రారంభించేటప్పుడు కౌన్సిల్ ఆఫ్ ఆర్కిటెక్చర్ ఆఫ్ ఇండియా అనుమతి తీసుకొని వాటిని ప్రారంభించాలి. కానీ జగన్ అలా చేయలేదు. మెడికల్ కాలేజీని ఏర్పాటు చేస్తే సరిపోదు. మెడికల్ కాలేజీలను ఏర్పాటు చేయాలంటే బిల్డింగ్లో దాంట్లో ఫ్యాకల్టీనో పరికరాలను ఏర్పాటు చేస్తే చాలదు. నేషనల్ మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా అనుమతి తీసుకోవాలి. అనుమతి ఇచ్చిన తర్వాతనే ఆ కాలేజీలని ప్రారంభించాల్సి ఉంటుంది. కడపలోని ఆర్కిటెక్చర్ కాలేజీకి ఎలాంటి అనుమతులు తీసుకోకుండా వాటిని ప్రారంభించడంతో విద్యార్థులు అనేక రకాల ఇబ్బందులు పడుతున్నారు. ప్రస్తుతం ఆ సమస్య పరిష్కారం కాకపోతే ఆ యూనివర్సిటీ వారు ఇచ్చే సర్టిఫికెట్లు దేశంలో ఎక్కడా కూడా చెల్లవు. వారిచ్చే సర్టిఫికెట్లు నాలుక గీసుకోవడానికి కూడా పనికిరావు. ఈ సమస్య పై విద్యార్థుల ఆందోళనను గమనించి ఇటీవల విద్యాశాఖ మంత్రి లోకేష్ పుట్టపర్తి పర్యటనకు వచ్చినప్పుడు ఆర్కిటెక్చర్ విద్యార్థులందరూ ఆయనను కలిసి వారికి ఉన్న సమస్యలను వివరించడం జరిగింది. చదువుకొని ఉన్నత స్థాయికి ఎదిగే బాధ్యత మీది, మీ సమస్యలను పరిష్కరించే బాధ్యత నాది కాబట్టి మీకు ఎలాంటి భయాందోళన అవసరం లేదు. కౌన్సిల్ ఆఫ్ ఆర్కిటెక్చర్ నుంచి అనుమతులు తీసుకొస్తామని హామీ ఇవ్వడం జరిగింది. జిల్లా అభివృద్ధికి సంబంధించి కడప పార్లమెంట్ సభ్యుడు అవినాశ్ రెడ్డి సమీక్షలపై సమీక్షలు చేస్తున్నారుగానీ విద్యార్థుల సమస్యలు తీర్చడంలో విఫలమయ్యారు. ఎందుకుగాను కౌన్సిల్ ఆఫ్ ఆర్కిటెక్చర్ నుంచి అనుమతి తీసుకొని రావడంలో విఫలమయ్యారో విద్యార్థిని విద్యార్థులకు స్పష్టం చేయాలి. గతంలో ఇస్తుండిన ముతక బియ్యానికి బదులుగా సన్న బియ్యాన్ని ఈరోజు పంపిణీ చేయడం జరుగుతోంది. సన్న బియ్యంతోనే ఈరోజు మధ్యాహ్న భోజన పథకాన్ని నడువుతున్నారు. దీంతో విద్యార్థినీ విద్యార్థులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. విద్యార్థులు, టీచర్లు వారి తల్లిదండ్రులు వారందరి పైన విద్యా వ్యవస్థలో లో ఉన్న అందరికీ ఒక సానుకూలమైన దృక్పదం కోసం ఒకరి అభిప్రాయాలు ఒకరు తెలుసుకోవడం కోసం ఆ పాఠశాలలో విద్య బాగా ఉందా బాగా లేదా అని తెలుసుకోవడం కోసం సత్సంబంధాలు నిలపాలనే ఉద్దేశంతో మెగా పేరెంట్ టీచర్స్ సమావేశాలు ఏర్పాటు చేస్తున్నాం. దేశంలో ఎక్కడ ప్రభుత్వ పాఠశాలల్లో ఇలాంటి సమావేశాలు జరిగిన సందర్భాలు లేవు. ప్రైవేట్ విద్యా సంస్థల్లో జరుగుతున్నాయి తప్ప ప్రభుత్వ పాఠశాలలో మొట్టమొదటిసారిగా దేశంలో ఒకే ఒక్క రోజు ఇన్ని వేల పాఠశాలలో జరిపిన చరిత్ర ఒక ఎన్డిఏ కూటమి, దానికి సారధ్యం వహించిన లోకేష్ బాబుకే సాధ్యమైంది. నేడు



ఉన్నత విద్యను అభ్యసించడానికి రాష్ట్రంలోని విద్యార్థినీ విద్యార్థులు ఇతర రాష్ట్రాలకు, ఇతర దేశాలకు వెళ్తున్నారు. ఇందుకు అడ్డుకట్ట వేయాలనే ఉద్దేశంతో మన రాష్ట్రంలోనే ఉన్నత విద్యా సంస్థలను నెలకొల్పడానికి రాష్ట్ర ప్రభుత్వం అనేక ప్రయత్నాలు చేస్తోంది. ఇందులో భాగంగా నేడు అనేక విద్యా సంస్థలు మన రాష్ట్రానికి రావడం జరుగుతుంది. అందులో ముఖ్యంగా బిట్స్, సెంట్రల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టూల్ డిజైన్, నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ డిజైన్ కాలేజ్, ఇండియన్ ఇంటర్నేషనల్ యూనివర్సిటీ ఆఫ్ లీగల్ ఎడ్యుకేషన్ రీసెర్చ్, ఎల్ఆర్ఐ, సివిల్ సర్వీస్ ఇన్స్టిట్యూట్, ఇండియన్ నేషనల్ క్వాంటం మిషన్ ఇలాంటి అత్యున్నత విద్యా సంస్థలు ఈరోజు ఆంధ్రప్రదేశ్ కు రావడం జరుగుతోంది. 2026-27వ సంవత్సరం లోపల వాటి భవనాల నిర్మాణాలు కూడా పూర్తి చేసుకొని ఈ రాష్ట్రంలో కార్యకలాపాలు ప్రారంభించడం జరుగుతుంది. ఈ రాష్ట్రంలో ఉన్న విద్యార్థిని విద్యార్థులందరూ కూడా ఆ విద్యా సంస్థలు అన్నీ కూడా అందుబాటులోకి రావడం జరుగుతుంది. అంతేకాకుండా 2019-24 మధ్య ఫీజ్ రింబర్స్మెంట్ పై విద్యార్థులకు ప్రభుత్వం అనేక రకాల ఇబ్బందులు పెట్టడం జరిగింది.

## రాష్ట్ర వ్యాప్తంగా అద్దె సవరణలను
# వీలైనంత త్వరగా పూర్తి చేయండి

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఏపీ వక్ఫ్ బోర్డ్ చైర్మన్ అబ్దుల్ అజీజ్ సోమవారం విజయవాడ లోని వక్ఫ్ బోర్డ్ కార్యాలయంలో రెంట్ రివ్యూ కమిటీ తో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కమిటీ వారు పలు సాంకేతిక లోపాలను , క్షేత్ర స్థాయిలో ఎదురవుతున్న సమస్యలను చైర్మన్ దృష్టికి తీసుకుని వచ్చారు. తక్షణమే వారి సమస్యలను పరిష్కరించాలని చైర్మన్ అబ్దుల్ అజీజ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ అద్దె సవరణలను వీలైనంత త్వరగా పూర్తి చేయాలని అన్నారు. త్వరితగతిన పూర్తి చేసేందుకు కావలసిన అన్ని ఏర్పాట్లు చేస్తామని పేర్కొన్నారు. అనంతరం పలువురు సందర్శకుల వద్ద నుండి వినతులు స్వీకరించి వాటిని పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. సమావేశం లో వక్ఫ్ బోర్డ్ సీఈవో మొహమ్మద్ అలీ పాల్గొన్నారు.

# తల్లికి వందనం డబ్బులు వెనక్కి

ఏపీ, స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : పేదరికం కారణంగా ఏ విద్యార్థి చదువుకు దూరం కాకూడదనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం తల్లి వందనం పథకాన్ని అమలు చేస్తోంది. మరింత ఉన్నతంగా ఆలోచించిన ఓ మాతృమూర్తి ఆ డబ్బుల్ని బిడ్డ చదువుతున్న పాఠశాల బాగుకే విని యోగించాలని తిరిగి ఇచ్చేశారు. ఈ ఆదర్శ ఘటన గార మండలం కళింగ పట్నం - మత్స్యలేశం ప్రభుత్వ ప్రాథమి కోన్నత పాఠశాలలో జరిగింది. గ్రామానికి చెందిన ఓ మహిళ తన కుమారుడు స్థానిక పాఠశాలలో రెండో తరగతి చదువుతున్నాడు. ఆమెకు తల్లి వందనం పథకం కింద ప్రభుత్వం రూ.13 వేలు ఇచ్చింది. ఆ మొత్తానికి మరో రూ.2 వేలు కలిపి మొత్తం రూ.15 వేలు పాఠశాల అభివృద్ధికి వినియోగించాలని తిరిగి ఇచ్చేశారు. 'ప్రభుత్వం మా అబ్బాయి చదువుకునేందుకు అన్ని సౌకర్యాలు సమ కూరుస్తోంది. ఏకరూప దుస్తులు, బూట్లు ఇచ్చింది. మధ్యాహ్నం భోజనం పెడుతు న్నారు. అవి చాలు. ఈ డబ్బులు అవ సరం లేదు. పాఠశాల అభివృద్ధికి వాటిని వినియోగించండి' అని ఈ నెల 10న పాఠశాలలో జరిగిన తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమావేశం అనంతరం ప్రధానోపాధ్యాయుడు సుధీరకు అందజేశారు. ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన ఈ విషయం సామాజిక మాధ్యమాల్లో చక్కెర్లు కొడుతోంది.

## చమురు కొరతకు పునరుత్పాదక మార్గమే పరిష్కారం!

భారతదేశం ప్రస్తుత కాలంలో ఎదుర్కొంటున్న అత్యంత కీలక సమస్యల్లో ఒకటి ఇంధన భద్రత. దేశం అభివృద్ధి చెందుతున్న కొద్దీ విద్యుత్ వినియోగం, వాహనాల గణన, పరిశ్రమల విస్తరణ, వ్యవసాయానికి అవసరమైన మోటార్ పంపులు, ఇలా అన్ని రంగాల్లో ఇంధన అవసరం పెరుగుతోంది. కానీ ఈ అవసరాన్ని నింపేందుకు మనం ఎక్కువగా ఆధారపడుతున్నది చమురు దిగుమతులపై. ఈ ఆధారపడటం అతి ఖరీదైనదే కాక, దేశ భద్రతకూ ఒక ప్రమాదకరమైన సంకేతం.

భారతదేశం ప్రస్తుతం ప్రపంచంలోని అతిపెద్ద చమురు దిగుమతిదారులలో ఒకటిగా నిలిచింది. దేశీయంగా చమురు ఉత్పత్తి తక్కువగా ఉండటం వల్ల, మన ఇంధన అవసరాల భారీ భాగాన్ని విదేశాల నుంచి దిగుమతి చేసుకోవాల్సివస్తోంది. ప్రపంచంలో అత్యధిక క్రూడ్ ఆయిల్ ఉత్పత్తి చేసే దేశాల్లో అమెరికా మొదటి స్థానంలో ఉంది. దాని తర్వాత సౌదీ అరేబియా మరియు రష్యా రెండవ, మూడవ స్థానాల్లో నిలుస్తున్నాయి. ఈ మూడు దేశాలు కలిపి ప్రపంచ ఆయిల్ ఉత్పత్తిలో భారీ వాటాను కలిగి ఉన్నాయి. వీటి తర్వాత కెనడా, చైనా, ఇరాక్, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్, బ్రాజిల్, ఇరాన్ మరియు కువైట్ వరుసగా నాలుగవ నుంచి పదవ స్థానాల్లో ఉన్నాయ్. అమెరికా ప్రధానంగా షేల్ ఆయిల్ ఉత్పత్తిలో అగ్రగామిగా నిలవడమే కాకుండా, అధిక ఉత్పత్తి సామర్థ్యంతో ప్రపంచ విపణిలో కీలక పాత్ర పోషిస్తుంది. సౌదీ అరేబియా, రష్యా వంటి దేశాలు తమ సంపదలైన తేలికపాటి మరియు భారమైన క్రూడ్ ఆయిల్ ఉత్పత్తితో ప్రపంచ మార్కెట్ను ప్రభావితం చేస్తుంటాయి. ఈ దేశాల ఉత్పత్తి స్థాయిలే ప్రపంచ ఆయిల్ ధరలపై ప్రత్యక్ష ప్రభావం చూపుతుంటాయి. భారతదేశం ఈ దేశాల నుండి పెద్ద మొత్తంలో క్రూడ్ ఆయిల్ దిగుమతి చేసుకుంటూ, తన దేశీయ ఇంధన అవసరాలను తీర్చుకుంటోంది. ఈ క్రూడ్ ఆయిల్ను దేశంలోని వివిధ రిఫైనరీలు ప్రాసెస్ చేసి, మన వాహనాలకు, పరిశ్రమలకు అవసరమైన పెట్రోల్ , డీజిల్, జెట్ ఇంధనాలు, మరియు ఇతర ఉపఉత్పత్తులుగా మార్చుతాయి.

ప్రపంచ మార్కెట్లో క్రూడ్ ఆయిల్ ధరలు ఎప్పటికప్పుడు మారుతూ ఉంటాయి. ఈ ధరల పెరుగుదల వల్ల భారత్కు భారీ మొత్తంలో విదేశీ కరెన్సీ అవసరం పెరుగుతుంది. దీనివల్ల దేశ ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ఒత్తిడి ఏర్పడుతుంది. అలాగే, అంతర్జాతీయ రాజకీయ పరిస్థితులు, దేశాల మధ్య ఉన్న ఉద్రిక్తతలు కూడా మన క్రూడ్ ఆయిల్ సరఫరాపై ప్రభావం చూపిస్తాయి. ఈ పరిస్థితులు భారతదేశ ఇంధన భద్రతకు తీవ్రమైన సవాళ్లను కలిగిస్తున్నాయి.

చమురు మీద అధికంగా ఆధారపడటం వల్ల వాతావరణ కాలుష్యం కూడా పెరుగుతోంది. నూనె ఆధారిత ఇంధనాల వాడకం కారణంగా కార్బన్ ఉద్గారాలు, గ్రీన్ హౌస్ గ్యాస్ల ఉత్పత్తి పెరిగి, గ్లోబల్ వార్మింగ్ మరియు వాతావరణ మార్పులకు దారితీస్తుంది. దీని కారణంగా భారతదేశం పర్యావరణ పరిరక్షణ విధానాల్లో గట్టి మార్పులు చేయాల్సి వస్తోంది.

ప్రపంచ చమురు ధరలు ఎప్పుడైనా పెరిగే అవకాశం ఉంటుంది. మధ్యప్రాచ్యంలో ఉన్న ఉద్రిక్తతలు, యుద్ధాలు, రాజకీయ గందరగోళం , ఇవన్నీ ధరలపై ప్రభావం చూపిస్తుంటాయి. ఒకవేళ చమురు ధరలు ఒక్కసారిగా పెరిగితే, దేశ ఖజానాపై భారంగా పడుతుంది. వ్యయభారం వాహనదారులపై, వినియోగదారులపై పడుతుంది. ఇది మౌలికంగా స్థిరంగా ఉండాల్సిన ఆర్థిక వ్యవస్థను ఒత్తిడిలోకి నెట్టే ప్రమాదం ఉంది.

ఇలాంటి నేపథ్యంలో పునరుత్పాదక శక్తి వనరులు మన భవిష్యత్తుకు ఆశాజ్యోతి లాంటివి. సౌరశక్తి, గాలిశక్తి, జలశక్తి, బయోగ్యాస్, గ్రీన్ హైడ్రోజన్ వంటి శక్తివనరులు శుభ్రమైనవే కాకుండా, దేశీయంగా ఉత్పత్తి చేయవచ్చు. అంటే భారత్ ఇకపై విదేశీ చమూరుపై ఆధారపడాల్సిన అవసరం ఉండదు. ఇది విదేశీ మారక ద్రవ్యాలను ఆదా చేయడమే కాకుండా, దేశ ఆర్థిక వ్యవస్థను స్వతంత్రంగా, స్థిరంగా ఉంచుతుంది.

ఈ నేపథ్యంలో, భారతదేశం పునరుత్పాదక ఇంధన వనరులను అభివృద్ధి చేయడం అత్యవసరమైంది. సౌర శక్తి, గాలి శక్తి, జలశక్తి, బయోఎనర్జీ, మరియు హైడ్రోజన్ వంటి శక్తి వనరులు మన దేశ భవిష్యత్తుకు శుభ్రమైన, ఆర్థికంగా స్వతంత్రమైన ఇంధన మార్గాలను అందించగలవు. ఈ మార్గాలు వాడటం ద్వారా మనం క్రూడ్ ఆయిల్ మీద ఆధారపడటం తగ్గించి, దేశ ఆర్థిక వ్యవస్థను, పర్యావరణాన్ని కాపాడవచ్చు. భారతదేశం ఈ మార్గంలో అడుగులు వేయడం ఆవశ్యకమే. ప్రపంచం వేగంగా పునరుత్పాదక ఇంధనాల వైపు కదులుతున్న సమయంలో, మన దేశం కూడా ఈ విప్లవంలో భాగమవ్వాలి.

భారతదేశం పునరుత్పాదక ఇంధన రంగంలో ఇప్పటికే అడుగులు వేసింది. "జవహర్లాల్ నెహ్రూ నేషనల్ సోలార్ మిషన్" ద్వారా సౌర విద్యుత్ రంగాన్ని దేశవ్యాప్తంగా అభివృద్ధి చేసే ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఈ మిషన్ ద్వారా భారత్ 100 గిగావాట్లకు పైగా సౌర విద్యుత్ ఉత్పత్తిని లక్ష్యంగా పెట్టుకుంది. ఇంతేకాదు, గాలిశక్తి రంగంలోనూ భారత్ 60 గిగావాట్ల కంటే ఎక్కువ సామర్థ్యాన్ని కలిగి ఉంది. గుజరాత్, తమిళనాడు, మహారాష్ట్ర, కర్ణాటక వంటి రాష్ట్రాలు గాలిశక్తికి అనుకూలమైన ప్రాంతాలుగా అభివృద్ధి చెందుతున్నాయి. కేంద్ర ప్రభుత్వం గ్రీన్ ఎనర్జీ కారిడార్ పేరుతో దేశవ్యాప్తంగా విద్యుత్ పంపిణీకి అవసరమైన మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేస్తోంది. ఇతర ముఖ్యమైన కార్యక్రమాలలో ఇంటర్నేషనల్ సోలార్ అలయన్స్ ఉంది, ఇది భారతదేశం ఆధ్వర్యంలో ప్రారంభమైంది. ఇది 100 కంటే ఎక్కువ దేశాలను కలుపుకుని, ప్రపంచానికి సౌరశక్తి వనరుల అందుబాటును పెంచే ప్రయత్నం. అలాగే గ్రీన్ హైడ్రోజన్ మిషన్ ద్వారా కార్బన్రహిత ఇంధనాల ఉత్పత్తికి బలపడుతోంది. ప్రభుత్వ ప్రోత్సాహక విధానాలు, చట్టపరమైన ప్రణాళికలు, ఉచిత భూముల కేటాయింపు, సబ్సిడీలు,ఇవన్నీ ఈ రంగం అభివృద్ధికి తోడ్పడుతున్నాయి.

పునరుత్పాదక ఇంధనాల వైపు మళ్లడం వల్ల దేశానికి అనేక లాభాలు ఉన్నాయి. ఉపాధి అవకాశాలు పెరుగుతాయి, గ్రామీణ ప్రాంతాల్లో విద్యుత్ లభ్యత మెరుగవుతుంది, పరిశ్రమల ఖర్చులు తగ్గుతాయి, మరియు పర్యావరణ పరిరక్షణలో మన దేశం ప్రముఖ పాత్ర పోషిస్తుంది. అంతేకాదు, భారతదేశం ఒక "క్లీన్స్ ఎనర్జీ గ్లోబల్ హబ్"గా మారేందుకు ఇది ఒక గొప్ప అవకాశంగా మారుతుంది. అందుకే, ఇప్పుడు భారత్కి అసలైన అవసరం, పునరుత్పాదక ఇంధన మార్గాలపై మరింత దృష్టి పెట్టడం. ఇది భవిష్యత్ తరాల భద్రతకు పెట్టే పెట్టుబడి మాత్రమే కాదు, మన ప్రస్తుత ఆర్థిక, సామాజిక స్థిరత్వానికి మూలాధారం కూడా. ఈ మార్పు సాధించాలంటే ప్రభుత్వంతో పాటు ప్రజలు, పరిశ్రమలు, మౌలిక సదుపాయాల రంగం,అన్నీ కలిసి పనిచేయాలి. విద్యుత్ వినియోగంలో స్మార్ట్ మార్గాలు, దైనందిన జీవితంలో శక్తి పొదుపు అలవాట్లు, గ్రీన్ ఎనర్జీ వాడకం వంటి చర్యలు ప్రతి ఒక్కరి నుంచి రావాలి. భారతదేశం చమురు ఆధారిత ఆర్థిక వ్యవస్థ నుంచి పునరుత్పాదక శక్తి ఆధారిత, శాశ్వతమైన అభివృద్ధి దిశగా సాగిపోతే, అది మా తరాల భవిష్యత్తుకు బలమైన భద్రత కలిగించే మార్గం అవుతుంది.

## మారక నిల్వలు కాదు పరిష్కారం

- పెట్టుబడులకు అనుకూల వాతావరణం కావాలి!
- విదేశీ మారక ద్రవ్య నిధులతో ప్రపంచంలో నాలుగవ స్థానంలో భారత్
- సాఫ్ట్వేర్, ఐటీ సేవలు, ఫైనాన్షియల్ సర్వీసెస్ రంగాల్లో విదేశీ కంపెనీల పెట్టుబడులు
- రోడ్లు, పారిశ్రామిక ప్రాంతాలు, రవాణా వ్యవస్థలు నిర్మాణంలో వెనకడుగు
- అన్ని రంగాల్లో ఎదుగుతున్నట్టు కనిపిస్తున్నా తప్పని నత్తనడకలు



**తేజస్వి**
**హైదరాబాద్**

ప్రస్తుతం ప్రపంచంలో ప్రతి దేశం ఆర్థికంగా బలపడటానికి పోటీ పడుతోంది. ఈ పోటీలో ముఖ్యమైన అంశం విదేశీ మారక ద్రవ్య నిల్వలు. ఇవి దేశానికి ఆర్థిక రక్షణగా నిలుస్తాయి. మన దేశం భారత్ ప్రస్తుతం సుమారు 700 బిలియన్ డాలర్ల విదేశీ మారక ద్రవ్య నిధులతో ప్రపంచంలో నాలుగవ స్థానంలో ఉంది. మన ముందు ఉన్న దేశాలు చైనా, జపాన్, స్విట్జర్లాండ్. వీటిలో చైనా వద్ద మూడు ట్రిలియన్ డాలర్లకు పైగా నిల్వలు ఉన్నాయి. మనం చూసినపుడే ఇది భారతదేశానికి గర్వకారణమే. కానీ అసలు ప్రశ్న, మన దగ్గర అంత డబ్బు ఉండగానే, అభివృద్ధి ఎందుకు ముందుకు సాగడం లేదు?

ఇక్కడే అసలు సమస్య దాగుంది. మన దేశానికి ఉన్న డబ్బు చాలా ముఖ్యమైనది. చైనా గతంలో 4 ట్రిలియన్ డాలర్ల విదేశీ నిల్వలు కలిగి ఉండేది. ఆ నిల్వల్లోంచి ఒక ట్రిలియన్ డాలర్లు మౌలిక వసతుల అభివృద్ధి కి ఖర్చు పెట్టింది. ఆ డబ్బుతో రోడ్లు, పారిశ్రామిక ప్రాంతాలు, రవాణా వ్యవస్థలు నిర్మించింది. ఆ ప్రణాళికల వల్లే చైనా వేగంగా అభివృద్ధి చెందింది. కానీ భారతదేశానికి అలాంటి అవకాశం లేదు. మన వద్ద ఉన్న 700 బిలియన్ డాలర్లు అత్యవసరాల నిమిత్తం మాత్రమే వినియోగించగలిగే డబ్బు. దీనిని ఖర్చు చేస్తే ఆర్థిక భద్రతకే ముప్పు వస్తుంది. కాబట్టి మనకు అభివృద్ధికి మరో మార్గం వెతకాల్సి వచ్చింది.

భారతదేశం ఈ రోజు ఆర్థికంగా దాదాపు అన్ని రంగాల్లో ఎదుగుతున్నట్టు కనిపిస్తున్నా, మరింత వేగంగా అభివృద్ధి చెందాల్సిన అవసరం ఉంది. ప్రపంచంలో ఉన్న అన్ని పెద్ద దేశాలు తమ వద్ద ఉన్న విదేశీ మారక ద్రవ్య నిల్వలను జాగ్రత్తగా వాడుతూ, ఒకవేళ అవసరం వచ్చినప్పుడు వాటిని ఉపయోగించి దేశాన్ని ముందుకు తీసుకెళ్లే ప్రణాళికలు వేసుకుంటుంటాయి. చైనా, జపాన్, స్విట్జర్లాండ్ లాంటి దేశాలు ఇందుకు ప్రబలమైన ఉదాహరణలు. ఈ దేశాలు తమ వద్ద ఉన్న డాలర్లను దేశ ఆర్థిక స్థితి మెరుగుపడేందుకు వినియోగించుకుంటూ, పెట్టుబడులకు కేంద్రంగా మారాయి.

భారతదేశం కూడా ఇప్పుడు అదే దారిలో ఉంది అని మనకు అనిపించొచ్చు. ఎందుకంటే మన దగ్గర కూడా ఇప్పుడు దాదాపు 700 బిలియన్ డాలర్ల విదేశీ మారక ద్రవ్య నిల్వలు ఉన్నాయి. ఇది ప్రపంచంలో నాల్గవ స్థానం. కానీ ఈ నిల్వలు ఉంటేనే అభివృద్ధి వస్తుందా? అసలు ఈ డబ్బును మనం వినియోగించగలమా? అన్న ప్రశ్నలు తలెత్తుతాయి. నిజానికి మన వద్ద ఉన్న ఈ డబ్బు ఉపయుక్తమవుతున్నా, దాన్ని అభివృద్ధి పనులకు నేరుగా ఉపయోగించలేం. ఎందుకంటే ఇది దేశానికి ఒక భద్రతా గదిగా పనిచేస్తుంది. విదేశాల నుంచి మనం దిగుమతులు చేసుకునే సమయంలో డాలర్లు అవసరం. ముడి చమురు, సాంకేతిక పరికరాలు, ఔషధ పదార్థాలు వంటి అనేక ముఖ్యమైన వస్తువుల కొనుగోలుకు విదేశీ మారక ద్రవ్యాలు తప్పనిసరి. అంతేకాకుండా, అంతర్జాతీయంగా ఏదైనా ఆర్థిక సంక్షోభం వచ్చినపుడు, లేదా రూపాయి మారక విలువ పడిపోయినపుడు, ఈ నిల్వలే మనకు రక్షణగా నిలుస్తాయి. ఒక రకంగా చెప్పాలంటే, ఈ డబ్బు దేశ భద్రతకు సంబంధించిన ఒక ఆర్థిక కవచం. దాన్ని వినియో గిం చడానికి మెల్లగా, సరిగా ప్రణాళిక చేసి, అత్యవసర పరిస్థితుల్లో మాత్రమే ఉపయోగించగలగాలి. కాబట్టి ఇది చైనాలా ఖర్చు చేసి మౌలిక వసతుల ప్రాజెక్టులకు పెట్టాలనే ఆలోచన ప్రస్తుతం భారత్కు సాధ్యపడదు.

అయితే అభివృద్ధి కావాలంటే పెట్టుబడులు రావాలి. అంతర్జాతీయ పెట్టుబడులు మన దేశ ఆర్థిక వ్యవస్థకు ఊపిరిలా అవసరం. విదేశీ డైరెక్ట్ ఇన్వెస్ట్మెంట్లు (ఎఫ్ డి ఐ ) మరియు విదేశీ పోర్ట్ఫోలియో ఇన్వెస్ట్మెంట్లు (ఎఫ్ పి ఐ ) వృద్ధికి కొత్త ఊతం ఇస్తాయి. ఈ పెట్టుబడులు రావాలంటే మన దేశంలో స్థిరమైన పాలన ఉండాలి. వ్యాపార వాతావరణం అనుకూలంగా ఉండాలి. రాజకీయ విధానాలు స్పష్టంగా ఉండాలి. ఇది సాధించాలంటే మనం పెట్టుబడులకు అనువైన వాతావరణాన్ని నిర్మించాలి. అప్పుడే విదేశీ కంపెనీలు మన దేశంలో పరిశ్రమలు స్థాపించేందుకు ముందుకు వస్తాయి.

ఇది మనకు ఉద్యోగాలుగా మారుతుంది. పరిశ్రమలు వస్తే స్థానికంగా ఉత్పత్తి పెరుగుతుంది. దేశీయ మార్కెట్ విస్తరిస్తుంది. ఆదాయం పెరుగుతుంది. ప్రజల కొనుగోలు శక్తి పెరుగుతుంది. దీన్ని ఆధారంగా తీసుకుని ప్రభుత్వానికి పన్నుల ఆదాయం పెరుగుతుంది. ఇలా ఒక పెట్టుబడి దేశ ఆర్థిక వ్యవస్థలో ఎన్నో మార్పులు తీసుకురాగలదు.

ఇప్పటిదాకా భారతదేశం కొన్ని రంగాల్లో పెట్టుబడులను ఆకర్షించడంలో విజయవంతమైంది. ప్రత్యేకించి సాఫ్ట్వేర్, ఐటీ సేవలు, ఫైనాన్షియల్ సర్వీసెస్ వంటి రంగాల్లో విదేశీ కంపెనీలు పెద్ద ఎత్తున పెట్టుబడులు పెట్టాయి. కానీ ఈ పెట్టుబడులు పునాది స్థాయిలో దేశాన్ని అభివృద్ధి చేసే రంగాల్లో పెట్టబడలేదన్నది వాస్తవం. మౌలిక వసతులు, కర్మాగారాలు, వ్యవసాయ ఆధారిత పరిశ్రమలు వంటి రంగాల్లో పెట్టుబడులు రాలేదు.

పెట్టుబడులు అనేవి ఆర్థిక వ్యవస్థకు ప్రాణవాయువులాంటివి. అవి వస్తేనే పరిశ్రమలు అభివృద్ధి చెందతాయి, ఉపాధి అవకాశాలు పెరుగుతాయి, ప్రజల ఆదాయం పెరుగుతుంది. కానీ మన దేశం ఇంకా పెట్టుబడులను ఆకర్షించడంలో అనేక అడ్డంకులను ఎదుర్కొంటోంది. విదేశీ పెట్టుబడిదారులు మన దేశాన్ని చూసేటప్పుడు భయంతో వెనక్కి తగ్గే అంశాలు ఎన్నో ఉన్నాయి. ఇవి దృష్టిలో పెట్టుకోకుండా అభివృద్ధిని ఊహించడం కష్టం.

భారతదేశంలో పెట్టుబడులు రావడాన్ని అడ్డుకునే మొదటి పెద్ద సమస్య అనుమతుల వ్యవస్థ. ఒక కొత్త వ్యాపారం ప్రారంభించాలంటే అనేక ప్రభుత్వ శాఖల్లో అనుమతులు తీసుకోవాలి. కొన్ని అనుమతులు నెలల తరబడి ఆలస్యమవుతాయి. ఒకే పని కోసం వివిధ శాఖల చుట్టూ తిరగాల్సి వస్తుంది. ఈ ప్రక్రియ సులభంగా లేకపోవడం వల్ల పెట్టుబడిదారుల ఆసక్తి తగ్గిపోతుంది. వారు మన దేశాన్ని 'సులభతరం వ్యాపార దేశంగా' పరిగణించరు. ఇంకొక సమస్య రాజకీయ స్థిరత్వం. కొన్ని రాష్ట్రాల్లో రాజకీయాల వల్ల అస్థిర వాతావరణం ఉండడం వల్ల కొత్త పెట్టుబడులపై నమ్మకాన్ని కోల్పోతున్నారు. ప్రభుత్వం మారిన వెంటనే విధానాలు మారిపోతున్నాయన్న అనుమానం పెట్టుబడిదారుల్లో ఉంటుంది. నేడు ఇచ్చిన భరోసా, రేపు అమలవుతుందా అనే సందేహం వారిని వెనక్కి తీసుకెళ్తుంది. దీని ఫలితంగా, వారు స్థిరమైన పాలన ఉన్న ఇతర దేశాలవైపు మొగ్గుతారు. మరొక ముఖ్యమైన అడ్డంకి మౌలిక వసతుల లోపం. దేశంలో ఇప్పటికీ అనేక ప్రాంతాల్లో రవాణా, విద్యుత్, నీటి సరఫరా, ఇంటర్నెట్ వంటి మౌలిక వసతులు పూర్తిగా అందుబాటులో లేవు. ఒక పరిశ్రమ ప్రారంభించాలంటే ఈ వసతులు చాలా అవసరం. వీటి లోపం పెట్టుబడిదారులను మెట్రో నగరాలకే పరిమితం చేస్తోంది. దీంతో చిన్న పట్టణాలు, గ్రామీణ ప్రాంతాలు పరిశ్రమల వృద్ధికి దూరంగా ఉంటున్నాయి.

నైపుణ్య శక్తి లోపం కూడా పెట్టుబడులపై ప్రభావం చూపుతోంది. మన దేశంలో ఉద్యోగార్థుల సంఖ్య ఎక్కువగా ఉన్నా, ఆర్థిక అవసరాలకు తగిన నైపుణ్యం గల యువత తక్కువగా ఉన్నారు. అనేక పరిశ్రమలు తగిన శిక్షణ పొందిన కార్మికులను కోరుతాయి. కానీ నైపుణ్య కేంద్రాలు పరిమితంగానే ఉన్నాయి. ఇది కూడా పెట్టుబడిదారులకు ఒక పెద్ద నిరుత్సాహకర అంశం.

పన్నుల వ్యవస్థ కూడా మరింత పారదర్శకంగా, న్యాయంగా ఉండాల్సిన అవసరం ఉంది. పెట్టుబడిదారులకు ఎక్కువ పన్నుల భారం ఉంటే, వారిని ఆకర్షించడం కష్టమవుతుంది. అప్పుడే వారు ఇతర పన్ను అనుకూల దేశాలవైపు వెళ్లిపోతారు. పైగా, కొన్ని సందర్భాల్లో చట్టాలు స్పష్టంగా లేకపోవడం, లేదా ఒక్కొక్క రాష్ట్రంలో ఒక్కొక్క విధానం ఉండటం కూడా పెట్టుబడులకు అడ్డుపడుతుంది. తదుపరి, న్యాయ వ్యవస్థ కూడా వేగంగా పని చేయకపోవడం పెట్టుబడిదారులకు ముప్పుగా మారుతోంది. ఒకసారి ఏదైనా వివాదం తలెత్తితే, అది కోర్టుల్లో సంవత్సరాల తరబడి ఉండిపోతుంది. ఇది కంపెనీలకు నష్టాన్ని కలిగిస్తుంది. వ్యాపారానికి వేగం కావాలి, క్లారిటీ కావాలి. అది లేకుండా ఆర్థిక పరిపక్వత సాధ్యం కాదు. ఇలాంటివే కాక, ఎక్సైజ్, లేబర్, ఎన్విరాన్మెంట్ వంటి అనేక ఇతర నియంత్రణలపై స్పష్టత లేకపోవడం కూడా వ్యాపార వాతావరణాన్ని బలహీనంగా చేస్తోంది. ఒక పెట్టుబడిదారు ఎప్పుడూ నష్టాలను తగ్గించుకునే మార్గాల్లో ఆలోచిస్తాడు. మన దేశంలో అనిశ్చితి ఎక్కువగా కనిపిస్తే, అతను పెట్టుబడి పెట్టే ధైర్యం చూపడు.

భారతదేశం ఆర్థికంగా ముందుకు సాగాలంటే, పెద్ద ఎత్తున పెట్టుబడులు రావడం తప్పనిసరి. అయితే పెట్టుబడులు రావడం అనేది సులభంగా జరిగిపోదు. దీని కోసం ఒక సమగ్ర వాతావరణాన్ని, ఒక సహజమైన వ్యవస్థను నిర్మించాలి. ఇది కేవలం ప్రభుత్వ నోటీసులతో లేదా ప్రాజెక్టు ప్రకటనలతో కుదరదు. దీని కోసం ప్రజల నుంచి ప్రభుత్వ వరకు, పాలన నుంచి చట్టాల వరకు, ప్రతి స్థాయిలో మార్పులు అవసరం.

చైనా ప్రస్తుతం ప్రపంచ పెట్టుబడుల కేంద్రంగా మారింది. ప్రపంచంలోని చిన్న నుండి పెద్ద కంపెనీ దాకా చైనాలో పరిశ్రమలు స్థాపించడం ద్వారా తక్కువ ఖర్చుతో ఉత్పత్తులు తయారుచేస్తున్నాయి. ఈ స్థాయికి చైనా ఎలా చేరుకుంది అన్నది తెలుసుకోవడం ద్వారా మన భారత్కి కూడా ఎదిగే మార్గాన్ని గుర్తించడానికి అవకాశం ఉంటుంది. ఎందుకంటే, 1980ల నాటికి చైనా కూడా ఒక అభివృద్ధి చెందుతున్న దేశమే. కానీ నేటి దశకు చైనా ఎలా చేరిందో విశ్లేషిస్తే, మనం చేయవలసిన మార్పులు స్పష్టమవుతాయి.

చైనా విజయానికి పునాది అయినది వ్యూహాత్మక ప్రణాళిక. దశల వారీగా, రాజకీయ నిబద్ధతతో కూడిన అభివృద్ధి పథకాలు చైనా రూపొందించింది. పెట్టుబడులకు అనువైన ప్రాథమిక మార్గాలు, వేదికలు, పారిశ్రామిక వాడలు సృష్టించింది. విదేశీ పెట్టుబడిదారులకు పూర్తిగా భద్రత కలిగించే విధంగా చట్టాలను రూపొందించింది. ముఖ్యంగా, చైనా ప్రభుత్వం పెట్టుబడుల అవసరాన్ని అర్థం చేసుకుని, వాటికి ప్రాధాన్యం ఇచ్చింది. ప్రభుత్వం ఎటువంటి సంకోచం లేకుండా భూమి కేటాయించేది, అనుమతులు వేగంగా ఇచ్చేది, మరియు కంపెనీలకు అవసరమైన మౌలిక వసతులను అందించేది. ఇది పెట్టుబడిదారుల విశ్వాసాన్ని చైనాపై పెంచింది.

మరో ముఖ్యమైన అంశం చైనా కార్మిక శక్తిని బాగా వినియోగించింది. గ్రామీణ ప్రజల్ని పట్టణాలవైపు తరలిస్తూ, వారికి శిక్షణ ఇచ్చి పరిశ్రమల అవసరాలకు సరిపడే నైపుణ్యాన్ని కలిగించింది. తక్కువ జీతాలతో ఎక్కువ ఉత్పత్తి చేసే తరంని తయారుచేసింది. దీని వల్ల చైనా "వరల్డ్ వర్క్షాప్"గా మారిపోయింది. ప్రపంచం మొత్తం నుంచి కంపెనీలు చైనాలో తయారీ కేంద్రాలు ఏర్పరచాయి. అక్కడి కార్మికులు, అక్కడి మౌలిక వసతులు, చట్టాల సరళీకరణబీ ఇవన్నీ కలిపి పెట్టుబడులకు అత్యంత అనుకూల వాతావరణంగా మారాయి.

అదేవిధంగా, చైనా తన ఎగుమతుల వ్యాపారాన్ని విస్తరించే క్రమంలో ప్రపంచ దేశాల మధ్య వాణిజ్య ఒప్పందాలను చేసుకుంది. అనేక దేశాల్లో రహదారులు, పోర్టులు, రైల్వేలు నిర్మిస్తూ తమ పెట్టుబడుల ప్రాముఖ్యతను పెంచింది. "వన్ బెల్ట్ ,వన్ రోడ్ " అనే ప్రాజెక్టు ద్వారా ప్రపంచవ్యాప్తంగా మౌలిక వసతుల్లో పెట్టుబడి పెట్టి తన ప్రభావాన్ని పెంచింది. ఇవన్నీ కలిపి చైనాకు పెట్టుబడుల్లో శక్తివంతమైన స్థానం కల్పించాయి.

ఇప్పుడు మనం ఈ విధంగా చూస్తే, చైనా మాదిరిగా ఎదగాలంటే భారత్ కూడా కొన్ని విషయాల్లో మారాలి. మొదట, మనం ఒక స్పష్టమైన పెట్టుబడి అభివృద్ధి ప్రణాళిక రూపొందించాలి. పారిశ్రామిక వాడలు, ప్రాధాన్యతా రంగాలు ఎక్కడ అభివృద్ధి చేయాలో నిర్ణయించాలి. రాష్ట్రాల మధ్య పోటీ పంచాయితీలా కాకుండా, ఒకటిగా పని చేయాలి. రాష్ట్ర ప్రభుత్వాలు కేంద్రంతో కలసి పెట్టుబడులకు ప్రోత్సాహం ఇవ్వాలి.

అలాగే మనం యువతకు నైపుణ్యాన్ని ప్రాతినిధ్యం చేయాలి. కొత్తగా తయారవుతున్న పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా ట్రైనింగ్ ప్రోగ్రామ్లు రూపొందించాలి. ఇందుకోసం ప్రభుత్వ నిధులతో స్కిల్ సెంటర్లు, టెక్నికల్ యూనివర్సిటీలు ఏర్పాటు చేయాలి. కార్మిక శక్తికి శిక్షణ ఇస్తే పరిశ్రమల నమ్మకం పెరుగుతుంది. దీని ద్వారా మనకు ఎక్కువ కంపెనీలు భారత్ను తమ తయారీ కేంద్రంగా ఎంచుకునే అవకాశం ఉంటుంది.

అంతేగాక, చైనా ఇచ్చిన భరోసా మనం కూడా ఇవ్వాలి. భూముల కేటాయింపు, పన్నులలో రాయితీలు, వేగంగా అనుమతులు %-% ఇవన్నీ మనం పెట్టుబడిదారులకు నమ్మకంగా కల్పించగలిగితేనే భారత్ పెట్టుబడులకు కేంద్రంగా మారుతుంది. మన చట్టాలు స్థిరంగా ఉండాలి, పాలన నెమ్మదిగా కాకుండా స్పందనతో ఉండాలి. చైనా ఇచ్చిన ఆత్మవిశ్వాసాన్ని మనం కూడా కలిగించాలి.

ముందుగా, మన దేశంలో వ్యాపారాన్ని ప్రారంభించడం సులభంగా ఉండాలి. కొత్తగా వ్యాపారం ప్రారంభించాలనుకునే వ్యక్తికి అనుమతుల కోసం నెలల తరబడి ప్రభుత్వ కార్యాలయాలు చుట్టూ తిరగాల్సిన పరిస్థితి ఇక లేదనిపించాలి. ఈ ప్రక్రియను పూర్తిగా డిజిటల్ చేయాలి. పారదర్శకంగా, సమయపాలనతో కూడిన విధంగా ఉండాలి. అన్ని అనుమతుల కోసం ఒకే చోట ఒకే వేదికగా సేవలు అందించగలిగితే పెట్టుబడిదారుల నమ్మకం పెరుగుతుంది.

రెండవది, పాలనలో స్థిరత్వం చాలా కీలకం. ప్రభుత్వం మారినా విధానాలు మారకూడదు. ఒక పెట్టుబడిదారు కొన్నేళ్ల కోసం తన పెట్టుబడి పెట్టే సమయంలో, ఆ పెట్టుబడి భద్రంగా ఉంటుందని భావించాలి. విధానాలు తుడిచేసేలా మారితే పెట్టుబడిదారుల నమ్మకం నశించిపోతుంది. అందువల్ల అన్ని రాష్ట్ర ప్రభుత్వాలు, కేంద్రం కలిసి పని చేయాలి. విధాన స్థిరత్వం ఉండాలంటే రాజకీయంగా అందరికీ ఈ విషయంపై అవగాహన అవసరం.

తర్వాత, మౌలిక వసతుల అభివృద్ధి అత్యంత అవసరం. పరిశ్రమలు స్థాపించాలంటే రహదారులు, రవాణా సౌకర్యాలు, నాణ్యమైన విద్యుత్ సరఫరా, శుద్ధి నీరు, ఇంటర్నెట్ కనెక్టివిటీ వంటి సదుపాయాలు తక్కువ ఖర్చుతో, నాణ్యంగా అందాలి. ఇవి లేకపోతే పరిశ్రమలు పెద్ద నగరాలకు మాత్రమే పరిమితం అవుతాయి. ఈ వసతులను గ్రామీణ ప్రాంతాల వరకు విస్తరింపజేయగలిగితేనే పెట్టుబడులు అంతా విస్తారంగా దేశవ్యాప్తంగా విస్తరిస్తాయి.

పన్నుల వ్యవస్థ కూడా సులభంగా, పారదర్శకంగా ఉండాలి. పెట్టుబడిదారులకు అస్పష్టమైన చట్టాలు భయం కలిగిస్తాయి. ప్రతి రూపాయికీ పన్ను అన్న భావన తప్పించాలి. అవసరమైన చోట పన్ను వసూలు చేయాలి కానీ, పెట్టుబడిదారుడు మన దేశానికి రావడమే తప్పు అన్న భావన కలుగకుండా చూడాలి. జీఎస్టీ విధానం సరైన దిశలో ఉన్నా, దాన్ని మరింత సరళీకరించాల్సిన అవసరం ఉంది.

పర్యావరణ అనుమతులు, కార్మిక చట్టాలు, భూముల కేటాయింపు వంటి అంశాల్లో కూడా సమగ్ర సంస్కరణలు అవసరం. ఒక పరిశ్రమ ప్రారంభించాలంటే భూమి సేకరణ ప్రక్రియ పారదర్శకంగా, వేగంగా జరగాలి. కార్మిక చట్టాలు కార్మికులకు హక్కులు కాపాడుతూ, వ్యాపారాలపై అదనపు భారం పడకుండా ఉండాలి. పర్యావరణ పరిరక్షణను గౌరవిస్తూ, అవసరమైన అనుమతులను వేగంగా అందించగలిగితే పెట్టుబడులకు మంచి సంకేతం ఉంటుంది. ఇవి అన్నీ కలిపి చూస్తే, ఒక పెట్టుబడి అనేది ప్రాథమికంగా విశ్వాసంతో, నమ్మకంతో వస్తుంది. ఆ నమ్మకాన్ని కలిగించగల వాతావరణం భారత్లో ఉండాలంటే ప్రభుత్వ చర్యలు, ప్రజల సహకారం రెండూ అవసరం. మన దేశం పెట్టుబడులకు అనువైన గమ్యస్థానంగా మారాలంటే ఈ మార్పులు ఎంతో కీలకం.

భారతదేశం ప్రస్తుతం విదేశీ మారక ద్రవ్య నిల్వల పరంగా ప్రపంచంలో నాలుగవ స్థానంలో ఉన్నా, అది పూర్తిగా అభివృద్ధికి ఉపయోగపడదని మనం స్పష్టంగా అర్థం చేసుకోవాలి. ఆ నిల్వలు ఒక రక్షణ గోడలా పనిచేస్తాయి, కానీ దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు పెట్టుబడులే అసలైన ఇంధనం. అభివృద్ధి అనేది కేవలం గణాంకాల్లో కనిపించేవి కాకుండా, ప్రతి ఇంటిలో, ప్రతి వ్యక్తి జీవన ప్రమాణాల్లో ప్రతిబింబించాలి. ఆ స్థాయికి చేరుకోవాలంటే పెట్టుబడులు విస్తృతంగా రావాలి. విదేశీ మారక నిల్వల గణాంకాలు గర్వించదగినవే అయినా, అభివృద్ధికి గణాంకాలు కాకుండా, ప్రభావం కలిగించే చర్యలు అవసరం. అభివృద్ధి దిశగా ప్రతి పెట్టుబడి, ప్రతి శ్రమ, ప్రతి నిర్ణయం, దేశాన్ని ముందు దారిలో నడిపే అంగంగా మారాలి. అప్పుడే మనకు నిజమైన ఆర్థిక ప్రగతి సిద్ధమవుతుంది.

## రేపటి యువతకు నేడే డిజిటల్ ఏఐ శిక్షణ ఇవ్వాలి !

**డా: బుర్ర మధుసూదన్ రెడ్డి**
**9949700037**

ప్రపంచంలోని 8.2 బిలియన్ల జనాభాలో 15 నుంచి 24 ఏండ్ల వయస్సు కలిగిన యువత జనాభా 1.22 బిలియన్లు (దాదాపు 15.4 శాతం) ఉన్నారు. అదే విధంగా ప్రపంచవ్యాప్తంగా 15 నుంచి 64 ఏండ్ల వయస్సు కలిగిన పని చేసే లేదా వర్కింగ్ క్లాస్ జనాభా 78 శాతం అనగా 6.4 బిలియన్లు ఉన్నారు. నేడు భారత జనాభా 1.46 బిలియన్లు ఉన్నది. ఇందులో 15 నుంచి 29 ఏండ్ల యువత జనాభా 40 శాతం వరకు ఉన్నది. మన దేశంలో 15 నుంచి 64 ఏండ్ల వయస్సు కలిగిన పని చేసే లేదా వర్కింగ్ క్లాస్ జనాభా 96.1 కోట్లు (లేదా 0.961 బిలియన్లు), అనగా 68 శాతం వరకు ఉన్నది. ఇండియాలో 15 ఏండ్ల లోపు జనాభా 24 శాతం, 64 ఏండ్లు దాటిన వారి జనాభా 7 శాతం వరకు ఉన్నది. ఇతర దేశాలతో పోల్చితే భారత జనాభా సగటు వయస్సు చాలా తక్కువగా 28.8 ఏండ్లు మాత్రమే ఉన్నది. జపాన్ ప్రజల సగటు వయస్సు 49.9 ఏండ్లు ఉన్నది. అందువల్లనే ఇండియాను "యువ భారత్" అని, జపాన్ను "ఓల్డ్ జపాన్" అని పిలుస్తున్నాం. యువత జనాభా అధికంగా ఉండడం వల్ల రాబోయే రోజుల్లో విశ్వ దేశాల్లో భారత్ ముందుండా తన సత్తాను గట్టిగా చాటుకోనున్నది.

**దేశాభివృద్ధికి నైపుణ్య యువతే పునాది:**

యువత అధికంగా ఉండడంతో పాటు ఆ యువత నైపుణ్య విద్యను పొందింతే భారత భవిత ఉజ్వలంగా ఉండనుందని నిపుణులు అంచనా వేస్తున్నారు. అధిక యువ జనాభా కలిగిన యువ భారతాన్ని పలు సవాళ్లు కూడా వెంటాడుతున్నాయి. నేడు పరిశ్రమ ఆశిస్తున్న నైపుణ్యాలకు, నేటి మన యువత కలిగి ఉన్న నైపుణ్యాలకు మధ్య వ్యత్యాసం లేదా గ్యాప్ అధికంగా ఉండడంతో మన యువ శక్తి దేశాభివృద్ధికి అంతగా వినియోగపడడం లేదు. యువతలో అవసర నైపుణ్యాలు కొరవడితే నిరుద్యోగం పెరగడం, తక్కువ స్థాయి ఉద్యోగాలు చేయడం లాంటి ప్రతికూల ఫలితాలు వెక్కిరిస్తున్నాయి. తగిన నైపుణ్యాలు లేని యువతతో నిరుద్యోగ సమస్యలు పెరిగి సమ్మిళిత ఆర్థిక అభివృద్ధి, సమానత్వ భావనలు పలుచబడతాయి. పౌర సమాజ సుస్థిరాభివృద్ధికి, ఆరోగ్యకర సమాజ స్థాపనకు నైపుణ్య యువత మాత్రమే పునాది అవుతారు. బహుళ జాతి కంపెనీలు (ఎంఎన్సిలు) లేదా పరిశ్రమలు కోరుతున్న నైపుణ్యాలను నేటి విద్యాలయాలు బోధిస్తూ, తగు శిక్షణలు ఇవ్వాలి.

**ఏఐ, డిజిటల్ నైపుణ్యాల్లో యువత సాధికారత:**

2014లో ఐరాస తీసుకున్న తీర్మానం ప్రకారం ప్రతి ఏట 15 జూలై రోజున "ప్రపంచ యువత నైపుణ్యాల దినోత్సవం (వరల్డ్ యూత్ స్కిల్స్ డే)" పాటించడం కొనసాగుతున్నది. నేడు మనం 10వ ప్రపంచ యువత నైపుణ్యాల దినం జరుపుకుంటున్న వేళ 2025 ఇతివృత్తంగా "కృత్రిమ మేధ, డిజిటల్ నైపుణ్యాల్లో యువత సాధికారత" అనబడే అంశాన్ని తీసుకున్నారు. నేడు ప్రపంచం 4వ పారిశ్రామిక విప్లవం సాకారం కావడానికి "ఏఐ, సాంకేతిక, వృత్తి విద్య మరియు శిక్షణ" రంగాలు నడుం బిగిస్తే నేటి యువత రేపటి పరిశ్రమలో పనిచేయడానికి సిద్ధం అవుతారు. నేడు ఏఐ రంగం ప్రపంచాన్ని శాసిస్తున్నది. మన జీవితాలు, లెర్నింగ్, చేసే పనులను ఏఐ నిర్ణయించనున్నది. పరిశ్రమ కోరుకున్న నైపుణ్యాల్లో మాత్రమే మన యువతను సదా సిద్ధం చేయాలి.

నైపుణ్య యువతతో సమాజ శాంతి, సమ్మిళిత సుస్థిరాభివృద్ధి సుసాధ్యం అవుతాయని నేటి విద్యాలయాలు, ప్రభుత్వాలు, యువత, పౌర సమాజం, పాలసీ తయారు చేసే వారు గట్టిగా నమ్మాల్సిన అగత్యం ఏర్పడింది. ఉత్తమ వృత్తి శిక్షణ, ఏఐ నైపుణ్యాల్లో వృద్ధి, డిజిటల్ సాధికారత వంటి అంశాల్లో యువత దృష్టి పెట్టాలి. మార్కెట్ అవసరాలకు అనుగుణంగా మన చదువులు కొనసాగాలి. ఉత్తమ శ్రేణి బోధనలు, అవసర మౌళిక వసతులు, నైపుణ్యాల వృద్ధికి తగిన నిధులను వెచ్చించడం, నాణ్యమైన విద్యా బోధనలు నేటి తక్షణ కర్తవ్యం అని మరువరాదు. నేటి యువత నాణ్యమైన నైపుణ్య విద్యను పొందితే మన యువశక్తి దేశానికి వరంగా మారుతుంది. యువతలో నైపుణ్యాలు కొరవడితే యువ శక్తి శాపంగా మారి, అశాంతికి ఆజ్యం పోస్తుంది. మన యువతను నైపుణ్య శక్తిగా మార్చుదాం, అగ్ర రాజ్యాల సరసన సగర్వంగా నిలబడదాం.

పాఠకులు, విశ్లేషకులు, రచయితలు తమ రచనలు క్రింది చిరునామాకు గానీ సూర్య దినపత్రిక ఎడిటోరియల్ మెయిల్ ఐడికి గాని పంపవలసినదిగా మనవి మెయిల్ :
suryaeditpage@gmail.com


SPR publications, Surya Soudha, Plot.No: 185, M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar, Ayyappa Society Opp: Hi-Tech City, Hyderabad - 500 072.

సూర్య
విజయవాడ మంగళవారం
15 జూలై 2025
5

## సిగ్నేచర్ గ్లోబల్ రూ.12,500 కోట్లు లక్ష్యం

రియల్ ఎస్టేట్ సంస్థ సిగ్నేచర్ గ్లోబల్ 2026 ఆర్థిక సంవత్సరంలో రూ.12,500 కోట్ల ప్రీ-సేల్స్ లక్ష్యాన్ని సాధిస్తామని సంస్థ ఛైర్మన్ ప్రదీప్ కుమార్ అగర్వాల్ తెలిపారు. గత ఏడాది రూ.10,290 కోట్ల ప్రీ-సేల్స్‌తో ఐదవ అతిపెద్ద లిస్టెడ్ సంస్థగా అవతరించిన ఈ సంస్థ, ప్రాజెక్టుల సకాలంలో పూర్తిచేయడంలో విశ్వసనీయతను పొందిందని పేర్కొన్నారు. 2025 ఏప్రిల్-జూన్ త్రైమాసికంలో రూ.2,640 కోట్ల బుకింగ్‌లు, 778 ఇళ్ల అమ్మకాలు నమోదయ్యాయి.

ఈ త్రైమాసికంలో చదరపు అడుగుకు సగటు ధర రూ.16,296గా నమోదైంది, ఇది గత సంవత్సరం ధర కంటే 30% పెరిగింది. సంస్థ గత ఆర్థిక సంవత్సరం రూ.101.2 కోట్ల నికర లాభంతో రికార్డు స్థాయి వృద్ధిని నమోదు చేసింది. ఇప్పటివరకు సంస్థ 14.6 మిలియన్ చదరపు అడుగుల గృహ ప్రాజెక్టులను పూర్తి చేయగా, 24.6 మిలియన్ చదరపు అడుగుల ప్రాజెక్టులు రాబోతున్నవి, అలాగే 49.7 మిలియన్ చదరపు అడుగుల కొనసాగుతున్న ప్రాజెక్టులను వచ్చే 2-3 సంవత్సరాలలో పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది.

సిగ్నేచర్ గ్లోబల్ ప్రధానంగా గురుగ్రామ్ ప్రాంతంలో తన ప్రాజెక్టులను అభివృద్ధి చేస్తోంది. ప్రస్తుతానికి మిడ్ ఇన్కమ్ మరియు అఫోర్డబుల్ హౌసింగ్ విభాగాల్లో సంస్థకు బలమైన స్థానం ఉంది. సంస్థ తన ట్రాక్ రికార్డ్, ప్రాజెక్టుల నాణ్యత, మరియు ఖాతాదారులపై నమ్మకంతో ప్రీమియం హౌసింగ్ విభాగంలోనూ అడుగుపెట్టాలని భావిస్తోంది. త్వరితగతిన నగరీకరణ, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అభివృద్ధి, మరియు నిరంతర గృహ అవసరాలు కంపెనీ వృద్ధికి మరింత గట్టి బలాన్నిస్తాయని అగర్వాల్ అభిప్రాయపడ్డారు.



## సామ్సంగ్ గెలాక్సీ జెడ్ ఫోల్డ్7, ఫ్లిప్7 ప్రీ-ఆర్డర్స్ ప్రారంభం




సాంకేతికతలో సరికొత్త ప్రగతికి సంకేతంగా, సామ్సంగ్ ఇండియా తన అత్యంత ఆధునికమైన ఫోల్డబుల్ స్మార్ట్‌ఫోన్లైన గెలాక్సీ %% ఫోల్డ్7, గెలాక్సీ జెడ్ ఫ్లిప్7 మోడళ్లను ప్రీ-ఆర్డర్‌కి అందుబాటులోకి తీసుకొచ్చింది. తక్కువ బరువు, మెరుగైన డిజైన్, పవర్‌ఫుల్ కెమెరాలు, అద్భుతమైన డిస్‌ప్లేలు, గెలాక్సీ ఏఐతో నిండిన వన్ యుఐ 8 ఇంటర్‌ఫేస్ ఈ కొత్త ఫోల్డబుల్స్ వినియోగదారులకు అధునాతన ఫీచర్లను అందించనున్నాయి. ఫోల్డ్7 200 ఎంపీ కెమెరాతో వస్తుండగా, ఫ్లిప్7లో అత్యంత పెద్ద ఫ్లెక్స్ విండో, 4300 ఎంఏహెచ్ బ్యాటరీ లభించనుండటం విశేషం. ఫోల్డ్7 ధర ₹1,74,999 నుంచి ప్రారంభమవుతుండగా, ఫ్లిప్7 ₹1,09,999 నుంచి లభిస్తోంది. ప్రత్యేకంగా సామ్‌సంగ్ డాట్‌కామ్ ద్వారా ప్రీ-ఆర్డర్ చేస్తే మింట్ కలర్ ఎంపికను పొందవచ్చు. ప్రీ-ఆర్డర్‌పై వినియోగదారులకు ₹12,000 విలువైన స్టోరేజ్ అప్‌గ్రేడ్, 24 నెలల వడ్డీ లేని ఈఎంఐ వంటి ఆఫర్లు అందుబాటులో ఉన్నాయి. అంతేకాక, కొత్తగా పరిచయం చేసిన గెలాక్సీ జెడ్ ఫ్లిప్7 ఎఫ్ఈ మోడల్ ₹89,999 ప్రారంభ ధరకు లభించనుండగా, 6కె స్టోరేజ్ అప్‌గ్రేడ్ ప్రయోజనం కూడా లభించనుంది. శామ్‌సంగ్ లైవ్ ద్వారా కొనుగోలు చేస్తే అదనపు ప్రయోజనాలు పొందవచ్చు.

## హ్యూండాయ్ ఆరా కి కొత్త ఎస్ ఏఎంటీ వేరియంట్




**అభివృద్ధి, అందుబాటు కలబోత**

హ్యూండాయ్ మోటార్ ఇండియా లిమిటెడ్ (హెచ్ఎంఐఎల్) తన ప్రముఖ ఎంట్రీ సెడాన్ ఆరా లో కొత్త ఎస్ ఏఎంటీ వేరియంట్‌ను జూలై 14న పరిచయం చేసింది. అత్యాధునిక ఏఎంటీ గేర్‌బాక్స్‌ను మరింత మందికి అందుబాటులోకి తీసుకువచ్చే ఉద్దేశంతో ఈ వేరియంట్‌ను రూపొందించారని కంపెనీ ప్రకటించింది. ₹8,07,700 (ఎక్స్‌షోరూం) ధరకు లభించే ఈ వేరియంట్ యువ భారత వినియోగదారుల అవసరాలను దృష్టిలో ఉంచి స్టైల్, సౌకర్యం, భద్రతల కలయికతో సిద్ధం చేయబడింది.

1.2 లీటర్ల కప్పా పెట్రోల్ ఇంజన్‌తో కూడిన ఈ మోడల్‌లో 6 ఎయిర్‌బ్యాగులు, ఎలక్ట్రానిక్ స్టాబిలిటీ కంట్రోల్ (ఇ.ఎస్.సి.), హిల్ స్టార్ట్ అసిస్టు (హెచ్ఏసీ), టైర ప్రెజర్ మానిటరింగ్ సిస్టమ్ (టిపిఎంఎస్), ఎలక్ట్రిక్ ఫోల్డింగ్ ఓఆర్వీఎంలు, ఎల్ఇడి డిఆర్ఎల్లు వంటి సురక్షిత ఫీచర్లు ఉన్నాయి. ఇది హ్యూండాయ్ ఏఎంటీ టెక్నాలజీని మరింత మందికి చేరవేస్తూ, ఎంట్రీ సెగ్మెంట్‌లో విలువకు నూతన నిర్వచనాన్ని అందించనుంది.

## డిజిటల్ చెల్లింపుల భద్రతపై ఎన్‌పిసిఐ కీలక సూచనలు

డిజిటల్ లావాదేవీలు దేశవ్యాప్తంగా వేగంగా పెరుగుతున్న సమయంలో, వినియోగదారుల భద్రతపై అవగాహన పెరగడం అవసరం. ఈ నేపథ్యంలో నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎన్‌పిసిఐ) ప్రజలకు ఐదు ముఖ్య సూచనలు చేసింది. ప్రతి చెల్లింపు ముందు స్క్రీన్‌పై చూపిన పేరును ధృవీకరించడం, అధికారిక యాప్‌లు, వెబ్‌సైట్ల ద్వారానే చెల్లింపులు చేయడం ముఖ్యమని తెలిపింది. అలాగే ఓటీపీ, పాస్‌వర్డ్, పిన్లాం టి వివరాలను ఎవరితోనూ పంచుకోవద్దని హెచ్చరించింది.

పేమెంట్లు వేగంగా చేయాలని ఒత్తిడి తీసుకొచ్చే వారికి తగిన అనుమానం ప్రదర్శించాలని, పూర్తి తనిఖీ చేసిన తర్వాత మాత్రమే లావాదేవీలు కొనసాగించాలని ఎన్‌పిసిఐ సూచించింది. ఎస్ఎంఎస్, నోటిఫికేషన్లను ఎప్పటికప్పుడు తనిఖీ చేస్తూ, అనుమానాస్పద లావాదేవీలు గమనించిన వెంటనే సంబంధిత బ్యాంకును సంప్రదించాలి. మోసపూరిత చర్యలు ఎదురైనపుడు 1930 నంబరుకు కాల్ చేయవచ్చు లేదా %https://sancharsaathi.gov.in/sfc%/ ద్వారా ఫిర్యాదు చేయవచ్చు. ఈ సూచనలతో యూజర్లు మరింత భద్రంగా, విశ్వాసంతో డిజిటల్ చెల్లింపులు నిర్వహించవచ్చు.

## బంధన్ ఏఎంసీకి 25 ఏళ్ల సంప్రదాయ విజయయాత్ర

హైదరాబాద్, జూలై 14, 2025: బంధన్ ఏఎంసీ లిమిటెడ్ దేశంలో ప్రఖ్యాత అసెట్ మేనేజ్మెంట్ కంపెనీల్లో ఒకటిగా 25 సంవత్సరాలు పూర్తి చేసుకుంది. 1999లో ఏఎన్జెడ్ గ్రిండ్లేస్ మ్యూచువల్ ఫండ్‌గా ప్రారంభమైన సంస్థ, స్టాండర్డ్ చార్టర్డ్ మ్యూచువల్ ఫండ్, ఐడిఎఫ్‌సి ఎఎమ్‌సి అనే దశలను దాటి ప్రస్తుతం బంధన్ ఏఎంసీగా మారింది. ఈ ప్రయాణం విశ్వాసం, ఆవిష్కరణ, మరియు సాధారణ ఆదాయదారులను పెట్టుబడిదారులుగా మార్చేందుకు చేసిన కృషికి నిదర్శనం. ఈ విజయానికి గుర్తుగా సంస్థ "రాజూ భయ్యా కీ కథానీ" పేరుతో సంగీతభరిత యానిమేషన్ ఫిల్మ్‌ను రూపొందించింది. ఇది ఒక సాధారణ ఆదాయదారుడి నుంచి పెట్టుబడిదారుడిగా మారిన ప్రయాణాన్ని స్ఫూర్తిదాయకంగా చెప్పే కథ.

సంస్థ సీఈఓ విశాల్ కపూర్ మాట్లాడుతూ, "గత 25 సంవత్సరాల్లో మేము మిలియన్ల మందిని పెట్టుబడిదారులుగా మారేందుకు ప్రేరేపించాం. కొత్త ఉత్పత్తుల పరిచయం, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత పీఎంఎస్ వ్యూహాలు, డేటా ఆధారిత పెట్టుబడి నమూనాలు, అలాగే వన్ ఇడియట్, దట్టే రహో వంటి వినూత్న శిక్షణ కార్యక్రమాల ద్వారా మేము సమగ్ర ఆర్థిక అవగాహన పెంచే పనిలో ముందుండాం," అన్నారు. ప్రస్తుతం సంస్థ దేశవ్యాప్తంగా 100 బ్రాంచ్‌లతో పాటు జిఐఎఫ్టి సిటీలో మూడు భారత ఫోకస్ ఫండ్లతో సేవల్ని విస్తరిస్తోంది. "వేదార్థ" అనే కొత్త వేదికతో దేశీయ, విదేశీ పెట్టుబడిదారుల కోసం సంపద సృష్టికి కృషి చేస్తోంది.

బంధన్ ఏఎంసీ లక్ష్యం ఇప్పటికీ స్పష్టంగా ఉంది %-% ప్రతి భారతీయుడి ఆర్థిక ప్రయాణంలో విశ్వసనీయ భాగస్వామిగా నిలిచి, ఆదా చేయగలిగిన వారిని పెట్టుబడి చేయగలవారుగా మారుస్తూ ముందుకు సాగడం.

## మహీంద్రా ఫ్యూరియో 8: మార్పును నడిపించే వాణిజ్య వాహనం




మహీంద్రా ఫ్యూరియో 8, తేలికపాటి వాణిజ్య వాహనాల్లో (ఎల్‌సివి) విప్లవాత్మక మార్పులకు నాంది పలుకుతోంది. "అత్యధిక మైలేజీ లేదా ట్రక్కు వాపస్" అనే ధైర్యవంతమైన హామీతో, వినియోగదారులకు మైలేజీపై పూర్తి నమ్మకాన్ని కలిగిస్తుంది. అత్యుత్తమంగా రూపొందించిన 7 అడుగుల లోడింగ్ ఏరియా, 22 అడుగులు /20 అడుగులు లోడ్ బాడీల వేరియంట్లు, మరియు మహీంద్రా యొక్క డ్యుయల్ మోడ్ ఫ్యూయల్ స్మార్ట్ టెక్నాలజీ గల ఎండిఐ ఇంజిన్ వలన ఇది కార్గో సామర్థ్యం, లాభదాయకత, మైలేజీలో స్పష్టమైన ఆధిక్యతను అందిస్తుంది.

వినూత్నత, భద్రత, నిశ్చింతకు కొత్త ప్రమాణాలు

ఫ్యూరియో 8 కేవలం మైలేజీ గ్యారంటీతోనే కాక, 36/48 గంటల సర్వీస్ టర్న్‌అరౌండ్ హామీలు, ఐమాక్స్ టెలీమాటిక్స్ టెక్నాలజీతో డ్రైవర్ విశ్లేషణ, ఫ్లీట్ మానిటరింగ్ వంటి ఆధునిక సదుపాయాలతో కూడినది. అద్భుతమైన భద్రత, తక్కువ టిసిఓ, తక్కువ నిర్వహణ ఖర్చుతో పాటు, వినియోగదారులకు విశ్వాసాన్ని, ఆదాయాన్ని, శ్రేయస్సును అందించడమే ఫ్యూరియో 8 లక్ష్యం. "ట్రక్ బద్లో, తక్‌దీర్ బద్లేగీ" అన్న నినాదాన్ని నిజం చేస్తూ, భారత ఎల్‌సీవీ మార్కెట్‌లో ఇది మార్గదర్శకంగా నిలుస్తోంది.


# నాలుగోరోజూ నష్టాల్లోనే ఐటీ షేర్లలో అమ్మకాలు..



ముంబయి: దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలువరుసగా నాలుగోరోజూ నష్టాల్లో ముగిశాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి ప్రతికూల సంకేతాలు, ట్రేడ్ వార్ భయాలు సూచీలను పడేశాయి. యూరోపియన్ యూనియన్, మెక్సికోపై ఆగస్టు 1 నుంచి 30 శాతం టారిఫ్ విధిస్తున్నట్లు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విధించడం ఇందుకు నేపథ్యం. దీనికి తోడు త్రైమాసిక ఫలితాలు నిరుత్సాహకరంగా ఉండడం మరో కారణం. ముఖ్యంగా ఐటీ షేర్లలో అమ్మకాల ఒత్తిడి కనిపించింది. ఈ క్రమంలోనే నిఫ్టీ 25,100 దిగువకు చేరింది. స్మాల్‌క్యాప్, మిడ్‌క్యాప్ షేర్లు రాణించడం విశేషం.

సెన్సెక్స్ ఉదయం 82,537.87 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 82,500.47) వద్ద స్వల్ప లాభాల్లో ప్రారంభమైంది. కాసేపటికే నష్టాల్లోకి జారుకున్న సూచీ.. రోజంతా అదే ఒరవడి కొనసాగింది. ఇంట్రాడేలో 82,010.38 వద్ద కనిష్ఠాన్ని తాకిన సూచీ.. చివరికి 247.01 పాయింట్ల నష్టంతో 82,253.46 వద్ద ముగిసింది. నిఫ్టీ 67.55 పాయింట్ల నష్టంతో 25,082.30 పాయింట్ల వద్ద స్థిరపడింది. సెన్సెక్స్ 30 సూచీలో ఏషియన్ పెయింట్స్, టెక్ మహీంద్రా, బజాజ్ ఫైనాన్స్, ఇన్ఫోసిస్, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్ షేర్లు ప్రధానంగా నష్టపోయాయి. ఎటర్నల్, టైటాన్, సన్‌ఫార్మా, ఐటీసీ, మహీంద్రా అండ్ మహీంద్రా షేర్లు లాభపడ్డాయి. అంతర్జాతీయ మార్కెట్‌లో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 71.44 డాలర్ల వద్ద కొనసాగుతుండగా.. బంగారం ఔన్సు 3,385 డాలర్ల వద్ద ట్రేడవుతోంది.

# ఏబీఎస్ఎల్ స్ట్రైకర్డ్ ఆపర్చునిటీస్ ఫండ్ సిరీస్ 2



న్యూఢిల్లీ, జూలై 14, 2025 %-% హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ తన 2024-25 ఆర్థిక సంవత్సరానికి చెందిన వార్షిక నివేదికను విడుదల చేయడం సందర్భంగా, బ్యాంక్ చైర్మన్ శ్రీ అతను చక్రవర్తి మరియు మేనేజింగ్ డైరెక్టర్ %ఆ% సిఇఒ శ్రీ సషిధర్ జగదీషన్ ల అధికారిక సందేశాలను విడుదల చేసింది.

ప్రపంచ ఆర్థిక వ్యవస్థ ఎదుర్కొంటున్న అనేక సవాళ్ల మధ్య, ఆర్థిక సంవత్సరం 25లో హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ విశేష స్థిరత మరియు ప్రగతిని ప్రదర్శించిందని ఆయన పేర్కొన్నారు. హెచ్‌డిఎఫ్‌సి లిమిటెడ్ విలీనానికి ఇది తొలి పూర్తి ఆర్థిక సంవత్సరం కావడం, బ్యాంకును సమగ్ర ఆర్థిక సంస్థగా మార్చినట్లు పేర్కొన్నారు. బ్యాంక్ లాభాలు గణనీయంగా పెరగడం, అసెట్స్ నాణ్యత మెరుగ్గా ఉండడం ముఖ్యమైన విషయాలు. కార్పొరేట్ పాలన మెరుగుదల, సాంకేతిక రంగంలో పెట్టుబడులు, సామాజిక బాధ్యతలకు అంకితభావం వంటి వ్యూహాత్మక ప్రాధాన్యతలు స్పష్టంగా కనిపించాయని వివరించారు. హెచ్‌డిబి ఫైనాన్షియల్ ఐపిఓ విజయవంతం కావడం ముఖ్యమైన మైలురాయిగా పేర్కొన్నారు. విలీనంతో ఏర్పడిన సమగ్ర మోడల్ బ్యాంక్‌కు భవిష్యత్‌లోనూ అభివృద్ధికి మద్దతుగా నిలుస్తుందని అభిప్రాయపడ్డారు.

విలీనానంతర సంవత్సరం 25ను బ్యాంక్ పునర్వ్యవస్థీకరణ, స్థిరీకరణ దశగా చూసినట్లు తెలిపారు. ఉద్దేశపూర్వకంగా లోన్ వృద్ధిని నియంత్రిస్తూ, డిపాజిట్ల పెరుగుదలపై దృష్టి కేంద్రీకరించామని, తద్వారా బ్యాలెన్స్ షీట్ బలోపేతమైందన్నారు. అయినప్పటికీ, లాభాల్లో గణనీయమైన వృద్ధిని సాధించామని తెలిపారు. విలీనం వల్ల ఏర్పడిన అనుకూలతలు, ముఖ్యంగా గృహ రుణ వ్యాపార వృద్ధి, కొత్త ఖాతాదారుల చేర్చుకోవడం మరియు క్రాస్-సెలింగ్‌కు అనుకూలంగా పనిచేస్తున్నాయని తెలిపారు. భవిష్యత్తులో జెనరేటివ్ ఏఐ పై భారీగా పెట్టుబడులు బ్యాంక్ మార్పుకు ప్రధాన డ్రైవర్‌గా మారుతాయని వెల్లడించారు. క్రికెట్ ఉపమానం ఇచ్చిన సిఇఒ , "గత ఏడాది సింగిల్స్ తీసుకున్నాం%ొ% ఇప్పుడు బౌండరీల కోసం సిద్ధంగా ఉన్నాం" అంటూ వ్యూహాత్మక వేగవంతమైన వృద్ధి దశలోకి బ్యాంక్ అడుగుపెడుతోందని స్పష్టం చేశారు.

# ఎల్జీ ఎలక్ట్రానిక్స్ ఇండియా ఆధునిక ఏఐ టీవీలను 2025కి విడుదల




న్యూఢిల్లీ, జూలై 14, 2025: ఎల్జీ ఎలక్ట్రానిక్స్ ఇండియా తమ 2025 టీవీ శ్రేణిలో ఓఎల్ఈడీవో మరియు క్యూఎన్ఈడీవో మోడళ్లను లాంఛనంగా విడుదల చేసింది. ఈ టీవీలు తాజా ఆల్ఫా ఏఐ ప్రాసెసర్ జెన్2 తో మద్దతు పొందుతున్నాయి, పిక్చర్, సౌండ్, మరియు యూజర్ ఇంటర్‌ఫేస్‌ను వ్యక్తిగతీకరించి మరింత సమర్థవంతంగా మార్చేలా రూపొందించబడ్డాయి. ఏఐ వాయిస్ ఐడి, ఏఐ చాట్‌బాట్, ఏఐ పిక్చర్/సౌండ్ విజర్డ్ వంటి ఫీచర్లతో టీవీలు యూజర్లకు సరిపోయేలా తక్కువ సమయంతో పెద్ద అనుభూతిని అందిస్తున్నాయి.

ఓఎల్ఈడీవో సిరీస్ లో బ్రైట్‌నెస్ బూస్టర్, ఫిల్మ్‌మేకర్ మోడ్, డాల్బీ విజన్, అట్మోస్ మద్దతుతో అద్భుతమైన పిక్చర్ క్వాలిటీని అందించగా, %ు%క్యూఎన్ఈడీవో మోడల్స్ మినీ ఎల్ ఈడీ బ్యాక్‌లైట్, డైనమిక్ క్వాంటమ్ కలర్ టెక్నాలజీతో అధిక కాంట్రాస్ట్ మరియు నిజమైన రంగులను ప్రదర్శిస్తాయి. వెబ్ఓఎస్ రీ ద్వారా టీవీలు స్మార్ట్ ఫీచర్లు మరియు ఆటో ప్రొఫైల్ కస్టమైజేషన్‌కు మద్దతు ఇస్తున్నాయి. 2025లో 165 హెర్ట్జ్ గేమింగ్ సపోర్ట్, ఎన్విఐడిఐఎ -జి-సింక్, ఎఎమ్‌డి ఫ్రీసింక్ ఫీచర్లతో గేమింగ్ అనుభవం మరింత శక్తివంతంగా మారింది.

ఈ టీవీ శ్రేణి సిఇఎస్ 2025లో బెస్ట్ ఆఫ్ ఇన్నోవేషన్ అవార్డ్ గెలుచుకోవడం ఎల్జీ యొక్క టెక్నాలజీకి మార్గదర్శకతను సూచిస్తుంది. యూజర్ అనుభవాన్ని ప్రాధాన్యంగా తీసుకుని, గేమింగ్, ఫిల్మ్ వీయింగ్, ఇంటెలిజెంట్ ఇంటరాక్షన్ వంటి అనేక కోణాల్లో టీవీ వినియోగాన్ని మరోస్థాయికి తీసుకెళ్లే లక్ష్యంతో ఈ శ్రేణి రూపుదిద్దుకుంది. డాల్బీ అట్మోస్, ఏఐ సౌండ్ ప్రో, వెబ్ఓఎస్ అప్‌డేట్ వంటి ఫీచర్లతో ఎల్జీ కొత్త సంవత్సరాన్ని సాంకేతిక పురోగతిలో ఒక గొప్ప మైలురాయిగా మలిచింది. 2025 ఓఎల్ఈడీవో మరియు క్యూఎన్ఈడీవో టీవీలు వినియోగదారులకు వ్యక్తిగతీకరించిన మరియు ఇంటెలిజెంట్ వినోద అనుభూతిని అందించేందుకు ప్రత్యేకంగా రూపకల్పన చేయబడ్డాయి. కొత్తగా వచ్చిన ఏఐ మేజిక్ రిమోట్ వాయిస్ రికగ్నిషన్‌తో పాటు, ప్రత్యేక ఏఐ బటన్ ద్వారా మరింత సులభంగా టీవీ నావిగేషన్‌ను నిర్వహించేందుకు వీలుగా చేస్తుంది. టీవీని ఆన్ చేసిన వెంటనే యూజర్‌ను ఏఐ స్వాగతం ద్వారా స్వాగతించడం, ఆయా వాయిస్‌లను గుర్తించి ప్రొఫైల్ స్విచింగ్తో పాటుగా వ్యక్తిగత కంటెంట్ సిఫారసులు ఇవ్వడం వంటి సదు-పాయాలు వినియోగదారుల అనుభవాన్ని మరింత బలపరుస్తున్నాయి.

# వరి తెగులు ను అరికట్టడానికి బేయర్ ఫెలుజిత్




గుంటూరు: వ్యవసాయం, ఆరోగ్య సంరక్షణ వంటి జీవ శాస్త్ర రంగాలలో కీలక సామర్థ్యాలు కలిగిన ప్రపంచ సంస్థ బేయర్, వరి సాగులో పాముపోడ తెగులు నుంచి అన్ని మొక్కల భాగాలకు రక్షణ కల్పించడానికి వినూత్న శిలీంద్ర సంహారిణి అయిన ఫెలుజిత్‌ను రూపొందించినట్టు బేయర్ క్రాప్ సైన్స్ విభాగం క్లస్టర్ కమర్షియల్ లీడ్ మోహన్ బాబు అన్నారు.

ఈ ఉత్పత్తి జూలై నెల నుంచి దేశంలోని ముఖ్యమైన వరి పండించే రాష్ట్రాలన్నింటిలో అందుబాటులో ఉంటుందని చెప్పారు.

తెగుళ్లు, వ్యాధుల నుంచి పెరుగుతున్న సవాళ్లతో వ్యవసాయ రంగం పోరాడవలసి వస్తున్న పరిస్థితుల్లో.. నేలలో ఉద్భవించే ఈ నిరంతర వ్యాధిని రైతులు ఎదుర్కునే విధానాన్ని మార్చడానికి పెన్‌ఫ్లూఫెన్, టెబుకోనజోల్‌లను కలిపిన ప్రత్యేకమైన ఫార్ములాతో సిద్ధంగా ఉందన్నారు. దీనిని వినియోగిస్తే దాని ద్వంద్వ చర్య ద్వారా మొక్క దేహం అంతటా పాముపోడ తెగులు పెరుగుదలను సమర్థవంతంగా నిరోధిస్తుందన్నారు. రైతులకు పంట దిగుబడి నాణ్యతను పెంచే నమ్మకమైన పరిష్కారాన్ని అందిస్తుందన్నారు.

ప్రస్తుత మార్కెట్ ప్రమాణాల కంటే రెండు రెట్లు ఎక్కువ ఉండే ఉన్నతమైన సామర్థ్యాన్ని ఒక్క బేయర్ ఫెలుజిత్ స్ప్రే అందిస్తుందన్నారు. రైతులు అనేక రకాలను వినియోగించాల్సిన అవసరం, భారం లేకుండా సమర్థవంతమైన వ్యాధి నియంత్రణను సాధించవచ్చునని చెప్పారు. రైతులకు అత్యంత ప్రభావవంతమైన పరిష్కారం ఫెలుజిత్ , ఇది వారి వ్యవసాయ పద్ధతులను క్రమబద్ధీకరిస్తూనే పోడ తెగులుపై అద్భుతమైన నియంత్రణను అందిస్తుందన్నారు. ప్రపంచ ఆహార భద్రతలో వరి కీలక పాత్ర పోషిస్తున్న నేపథ్యంలో, తక్కువ వ్యయ ప్రయాసలు, పద్ధతులతో వ్యాధిని సమర్థవంతంగా నిర్వహించడానికి, తమ వనరులను సరైన విధంగా వినియోగించడానికి పెరుగుతున్న వ్యవసాయ సవాళ్ల మధ్య లాభదాయకతను పెంచడానికి ఈ ఆవిష్కరణ రైతులకు అవకాశం ఇస్తుందన్నారు.

ఫెలుజిత్ యూఎస్‌పీ దాని ద్వంద్వ క్రియ ఫార్ములాలో ఉంది, పోడ తెగులు కు కారణమయ్యే ప్రధాన జీవి అయిన రైజోక్టోనియాను ఎదుర్కోవడానికి రెండు క్రియాశీల పదార్థాల బలాలను ఇది మిళితం చేస్తుందన్నారు. ఈ వినూత్న విధానం ప్రభావవంతమైన నియంత్రణను నిర్ధారించడమే కాకుండా అప్లికేషన్ సామర్థ్యాన్ని మెరుపరచడం ద్వారా స్థిరమైన వ్యవసాయ పద్ధతులకు మద్దతు ఇస్తుందని చెప్పారు.

# సింజీన్-రిచ్ స్టెమ్ స్కాలర్‌షిప్‌తో మహిళలకు శాస్త్ర విజయం



సింజీన్ ఇంటర్నేషనల్ మరియు రిచ్ భాగస్వామ్యంలో చేపట్టిన స్టెమ్ (సైన్స్, టెక్నాలజీ, ఇంజనీరింగ్, మ్యాథమేటిక్స్) స్కాలర్‌షిప్, మెంటర్‌షిప్ ప్రోగ్రామ్ మూడవ సంవత్సరం (కోహార్ట్)కు అడుగుపెట్టింది. టైర్ 2, 3 సంస్థల నుంచి వచ్చిన 40 మంది యువ మహిళలకీ ఈ సంవత్సరం ప్రోగ్రామ్ లో చోటు లభించింది. గత రెండు కోహార్ట్‌లలో 50 మందికి పైగా విద్యార్థులు ప్రయోజనం పొందారు. ఈ కార్యక్రమం విద్యా మెరిట్, ఆర్థిక నేపథ్యం, పరిశోధనా ధోరణిని పరిగణనలోకి తీసుకుని ఎంపిక ప్రక్రియ నిర్వహిస్తుంది. కార్యక్రమంలో పాల్గొనేవారికి ఆర్థిక సహాయం, మెంటర్‌షిప్, ల్యాబ్‌లో ప్రత్యక్ష అనుభవంతోపాటు ప్రభుత్వ మరియు ప్రైవేట్ పరిశోధనా సంస్థల్లో ఇంటర్న్‌షిప్‌లు అందిస్తారు.

ఈ ప్రోగ్రామ్ ముఖ్యంగా చిన్న పట్టణాల మహిళలకు శాస్త్ర రంగంలో ఉన్న అవకాశాలను అందించేందుకు నిర్మించబడింది. మార్గదర్శకుల లేమి, ఆర్థిక పరిమితులు వంటి అడ్డంకులను అధిగమించేందుకు, ఇది స్కాలర్‌షిప్‌తోపాటు శాస్త్రీయ అనుభవాన్ని, నెట్‌వర్కింగ్ అవకాశాలను అందిస్తుంది. జాతీయ స్థాయిలో నూతన శాస్త్రీయ ప్రతిభను వెలికి తీసే లక్ష్యంతో ప్రారంభమైన ఈ కార్యక్రమం మహిళల %ూజువీ% కెరీర్‌లకు మార్గనిర్దేశం చేస్తోంది. కార్యక్రమం వేగంగా విస్తరిస్తూ, పీహెచ్‌డీ ప్రోగ్రామ్‌లు, పరిశోధన ఉద్యోగాలకు విద్యార్థులను ప్రోత్సహిస్తోంది. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ శాస్త్రీయ విభాగాల, పరిశ్రమల, రీసెర్చ్ సంస్థల సహకారం మరింత బలం చేకూర్చుతోంది. సిఎస్ఐఆర్, సిసిఎంబి వంటి సంస్థల్లో ప్రాజెక్ట్ ఆధారిత ఇంటర్న్‌షిప్‌లతో పాటు శిక్షణా సెమినార్లు, పరిశ్రమ సందర్శనలు కూడా ఇందులో భాగంగా ఉన్నాయి.

## ఏజెంటిక్ ఏఐతో హైపర్ పర్సనలైజేషన్‌కి కొత్త దిక్సూచి



ఏఐ ఇకపై బ్యాక్ఎండ్ ఆటోమేషన్‌కి మాత్రమే పరిమితం కాదు ు ఇది కస్టమర్ అనుభవాల్లో ముందుజరిగే వ్యూహాత్మక పాత్రను పోషిస్తుంది. ఇందులో కీలకం ఏజెంటిక్ ఏఐ. ఇది ప్యాసివ్ డేటా విశ్లేషణను దాటి, స్వతంత్రంగా పనులు ప్రారంభించే, సంబంధిత సందర్భాలను అర్థం చేసుకుని, వాటి ప్రకారం నిర్ణయాలు తీసుకునే సామర్థ్యం గల గోల్స్ ఆధారిత ఏఐ వ్యవస్థ. దీనివల్ల కస్టమర్ల ప్రవర్తన, సమయ అనుగుణ పరిస్థితులు, భావావేశాలను గుర్తించి తక్షణ నిర్ణయాలు తీసుకునే సామర్థ్యం సంస్థలకు లభిస్తుంది.

హైపర్ పర్సనలైజేషన్ రంగంలో ఏజెంటిక్ ఏఐ అధిక ప్రభావాన్ని చూపుతోంది. ఇది కేవలం వ్యక్తిగతీకరించిన అనుభవాలకే పరిమితం కాకుండా, సందర్భోచితంగా, భావోద్వేగాలను గమనించి స్పందించేలా కస్టమర్లతో సంబంధాలను బలపరుస్తుంది. బ్రౌజింగ్ ప్యాటర్న్లు, కొనుగోలు ప్రేరణలు, సమయ ఆధారిత అభిరుచులు వంటి వాటిని విశ్లేషించి, డైనమిక్ కంటెంట్, ధరలు, సేవల పరంగా తక్షణ మార్పులు సాధ్యమవుతాయి. దీని ద్వారా బ్రాండ్‌పై నమ్మకం పెరుగుతుంది, ఖాతాదారుల చొప్పుదల బలపడుతుంది, వ్యాపార వృద్ధికి దోహదపడే విలువను సంస్థలు సాధించగలవు.

## ఎన్ఎస్ఈ విద్యుత్ ఫ్యూచర్స్ విజయవంతంగా ప్రారంభం

నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ ఆఫ్ ఇండియా (ఎన్ఎస్ఈ) విద్యుత్ డెరివేటివ్స్ మార్కెట్‌లో నెలవారీ విద్యుత్ ఫ్యూచర్స్ (ఇఎల్ఇసిఎంబిఎల్) కాంట్రాక్టులను విజయవంతంగా ప్రారంభించింది. ఈ రోజు మధ్యాహ్నం 2 గంటల వరకు 4,000 కంటే ఎక్కువ లాట్లు ట్రేడవ్వగా, ఇవి 200 మిలియన్ యూనిట్ల విద్యుత్ వినిమయానికి సమానం. మొత్తం లావాదేవీ విలువ ₹87.36 కోట్లను దాటి, గరిష్ఠం ₹4,430/మెగావాట్లంవద్ద ప్రారంభమై ప్రస్తుతం సగటు ధర ₹4,364/మెగావాట్లం వద్ద ఉంది. పవర్ ఉత్పత్తిదారులు, డిస్కంలు, పారిశ్రామిక వినియోగదారులు, మార్కెట్ మధ్యవర్తులు పాల్గొన్న ఈ ట్రేడింగ్ ప్లాట్‌ఫామ్ విద్యుత్ ధరల ఊగిసలాటకు హెడ్జింగ్, దీర్ఘకాలిక శక్తి ప్రణాళికకు తోడ్పాటు, భారత ఎ లక్ష్యాలకు బలంగా నిలవనుంది.

## వివో ఎక్స్200ఎఫ్ఈ ఫ్లాగ్‌షిప్ కెమెరాతో విడుదల




వివో తన తాజా ఫ్లాగ్‌షిప్ స్మార్ట్‌ఫోన్ ఎక్స్200ఎఫ్ఈను భారత్‌లో విడుదల చేసింది. దీని ప్రత్యేకత 50ఎంపి జీస్ టెలిఫోటో కెమెరా, 6500 ఎంఏహెచ్ బ్యాటరీ, మరియు 90వా ఫ్లాష్‌చార్జ్ వంటి ఫీచర్లతో కూడిన పవర్‌ఫుల్ ఫొటోగ్రఫీ, లాంగ్ లైఫ్ మరియు వేగవంతమైన చార్జింగ్. ఇది 6.31 అంగుళాల స్క్రీన్, 1.5కే రెజల్యూషన్, 5000 నిట్స్ బ్రైట్నెస్, స్మార్ట్ ఐ ప్రొటెక్షన్ వంటి టెక్నాలజీలతో విజువల్ అనుభూతిని మెరుగుపరుస్తుంది. మన్నికైన శరీర నిర్మాణం,ఐ.పి.68/ఐ.పి.69 రేటింగ్, మరియు మైనస్ 20 డిగ్రీల ఉష్ణోగ్రతలోనూ పనిచేసే శక్తి దీనికి అదనపు బలంగా నిలుస్తుంది.

ఈ ఫోన్ మీడియాటెక్ డైమెన్సిటీ 9300ం ప్రాసెసర్‌తో రన్ అవుతూ ఏఐ ఫీచర్లు, గేమింగ్ టెక్నాలజీ, మరియు ఫొటో/వీడియో పరంగా అత్యున్నత పనితీరు ఇస్తుంది. 50ఎంపి జీస్ టెలిఫోటో, 50ఎంపి మెయిన్, 8ఎంపి అల్ట్రా వైడ్ కెమెరాలతో శక్తివంతమైన కెమెరా సెటప్ ఉంది. వన్-టచ్ సర్చ్‌తో గూగుల్ జెమిని, ఫన్‌టచ్ ఆపరేటింగ్ సిస్టమ్ , స్మార్ట్ ఐకాన్‌లు, స్క్రీన్ ట్రాన్స్‌లేషన్, ఎకో-ఫ్రెండ్లీ డిజైన్, మరియు డేటా ప్రైవసీకి గట్టి భద్రత ఫోన్ ఫీచర్లలో ఉన్నాయి. ధరలు ₹54,999 (12ం256జిబి), ₹59,999 (16ం512జిబి), జూలై 23 నుంచి విక్రయానికి లభ్యం. వివిధ బ్యాంకుల కార్డులపై క్యాష్‌బ్యాక్, ఈఎంఐ ఆఫర్లు, వి-షీల్డ్, మరియు టిడబ్ల్యుఎస్ 3ఇ బండిల్ డీల్ లభ్యం.

## వివో ఎక్స్ ఫోల్డ్5 ఫోల్డబుల్ భారత్లో విడుదలైంది





వివో తన అత్యాధునిక ఫోల్డబుల్ స్మార్ట్‌ఫోన్ ఎక్స్ ఫోల్డ్5ను భారతదేశంలో విడుదల చేసింది. 6000ఎంఏహెచ్ బ్యాటరీతో భారత ఫోల్డబుల్స్‌లో అతిపెద్ద బ్యాటరీ కలిగిన ఈ డివైస్, 80వా వైర్డ్ మరియు 40వా వైర్‌లెస్ ఫాస్ట్ చార్జింగ్‌కు మద్దతిస్తుంది. 2కే జీస్ మాస్టర్ డిస్ప్లే, 4500 నిట్స్ పీక్ బ్రైట్‌నెస్‌తో ఇండియాలో అత్యంత ప్రకాశవంతమైన ఫోల్డబుల్ స్క్రీన్‌ను కలిగి ఉంది. దీనిలో ఉన్న ట్రిపుల్ ప్రొటెక్షన్ (ఐ.పి.ఎక్స్ 8, ఐ.పి.ఎక్స్9, ఐ.పి.ఎక్స్9ం, ఐ.పి.5ఎక్స్) వలన ఇది నీరు, ధూళి, తక్కువ ఉష్ణోగ్రతలతోనూ తట్టుకునే శక్తిని కలిగి ఉంది. ఈ ఫోన్ తేలికగా ఉండి (217గ్రా), అల్ట్రా స్లిమ్ డిజైన్‌తో పాకెట్‌ఫ్రెండ్లీగా ఉంటుంది.

కెమెరా విషయంలో, ఎక్స్ ఫోల్డ్5 లో 50ఎంపి జీస్ టెలిఫోటో (100%ఇ% డిజిటల్ జూమ్), 50ఎంపి మెయిన్ మరియు 50ఎంపి అల్ట్రా వైడ్ లెన్సులు ఉన్నాయి. దీనిలో ఏఐ ఆధారిత ఫీచర్లు, స్నాప్‌డ్రాగన్ 8 జెన్ 3 ప్రాసెసర్, ఎల్ పిడిడిఆర్5ఎక్స్ ర్యామ్ మరియు యుఎఫ్ఎస్ 4.1 స్టోరేజ్ ఉన్నాయి. ఐదు యాప్స్ ఒకేసారి రన్ చేయగల ఆరిజిన్ వర్క్‌బెంచ్, గూగుల్ జెమిని అసిస్టెంట్, డాక్ మాస్టర్ వంటి స్మార్ట్ టూల్స్‌తో ఇది ప్రొఫెషనల్స్, క్రియేటర్స్ కోసం ప్రత్యేకంగా రూపొందించబడింది. ధర ₹1,49,999గా నిర్ణయించబడింది. జూలై 30 నుండి అందుబాటులో ఉండగా, ప్రీ-బుకింగ్ జూలై 14-29 మధ్యలో జరగనుంది. ఈఎంఐ, క్యాష్‌బ్యాక్, ఎక్స్ఛేంజ్ బోనస్ వంటి ఆకర్షణీయ ఆఫర్లు లభిస్తాయి.

## అమేజాన్ పే రివార్డ్స్ గోల్డ్ ప్రారంభం

అమేజాన్ పే 'రివార్డ్స్ గోల్డ్' అనే కొత్త క్యాష్‌బ్యాక్ ప్రోగ్రామ్‌ను ప్రారంభించింది, ఇది రోజూవారీ ఖర్చులపై సరళమైన, నిజాయితీగా 5% వరకు అపరిమిత క్యాష్‌బ్యాక్‌ను అందిస్తుంది. గడచిన మూడు నెలల్లో 25కు పైగా లావాదేవీలు చేసినవారు అర్హత పొందగలుగుతారు. ప్రైమ్ సభ్యులకు 5%, ఇతరులకు 3% క్యాష్‌బ్యాక్ లభిస్తుంది. ఈ ప్రయోజనాలు కిరాణా, దుస్తులు, ప్రయాణం, వినోదం వంటి అనేక విభాగాల్లో వర్తిస్తాయి. యుపిఐ చెల్లింపులు, రీఛార్జీలు, క్యూఆర్ కోడ్ స్కానింగ్ వంటి లావాదేవీల ద్వారా క్యాష్‌బ్యాక్‌ను పొందవచ్చు. ఇది డిజిటల్ చెల్లింపులలో వినియోగదారుల ఆదాలను గణనీయంగా పెంచేందుకు రూపొందించబడిన ప్రోగ్రాం.

## ఎన్ఎండీసీ ఖనిజాలకు 5-స్టార్ సత్కారం



భారతదేశపు అతిపెద్ద ఇనుము ఖనిజ ఉత్పత్తిదారు అయిన ఎన్ఎండీసీ, 2023-24 ఆర్థిక సంవత్సరానికి నాలుగు ఇనుము ఖనిజ గనులకు గాను ప్రతిష్టాత్మక 5-స్టార్ రేటింగ్‌ను అందుకుంది. ఛత్తీస్‌గఢ్‌లోని బైలడిలా ప్రాంతంలోని మూడు గనులు (డిపాజిట్ 14, 14 ఎన్ఎమ్జెడ్, 5) మరియు కర్ణాటకలోని బళ్లారి జిల్లా లోని కుమారస్వామి గనికి ఈ గౌరవం లభించింది. 1,200 కార్యకలాపాల ఖనిజాల్లో కేవలం 95 గనులు మాత్రమే ఈ గుర్తింపును పొందాయి. ఈ పురస్కారాన్ని కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, భజన్‌లాల్ శర్మల సమక్షంలో ప్రదానం చేశారు. ఇది ఎన్ఎండీసీ విధానాలలో శాస్త్రీయత, పర్యావరణ నిర్వహణ, సామాజిక బాధ్యతలపట్ల చూపుతున్న నిబద్ధతకు నిదర్శనంగా నిలిచింది. భారత అభివృద్ధిలో భాగస్వామిగా, స్థిరమైన మైనింగ్ పద్ధతులకూ ఇది ప్రేరణగా మారుతుంది.

# ఆదివాసీ విద్యార్థులకు రాష్ట్రపతి ప్రోత్సాహకం



ఆదివాసీ వ్యవహారాల మంత్రిత్వ శాఖకు చెందిన నేషనల్ ఎడ్యుకేషన్ సొసైటీ ఫర్ ట్రైబల్ స్టూడెంట్స్ కీలక ప్రకటన చేసింది. ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూళ్లలో చదువుతున్న 832 మంది ఇంటర్ విద్యార్థులకు రాష్ట్రపతి ప్రత్యేక నిధి ద్వారా మొత్తం రూ 62.40 లక్షలు విడుదల చేసినట్లు తెలిపింది. ఈ సహాయాన్ని విద్యలో ప్రతిభ కనబర్చిన ఆదివాసీ విద్యార్థులను ఉత్తేజపరిచే ఉద్దేశంతో రాష్ట్రపతి మంజూరు చేశారు.

2024%-%25 విద్యాసంవత్సరానికి గానూ ఇంటర్మీడియట్ బోర్డు పరీక్షలు రాసిన ప్రతి ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్ నుంచి సైన్స్, కామర్స్, హ్యూమానిటీస్ విభాగాల్లో టాపర్లు ఇద్దరిని ఎంపిక చేశారు. ఈ విద్యార్థులందరికీ ఒక్కొక్కరికి రూ 7,500 చొప్పున ఆర్థిక సహాయం అందింది. విద్యార్థుల ఎంపిక ప్రతిభ ఆధారంగా జరిగింది. నిధులు నేరుగా విద్యార్థుల లేదా వారి తల్లిదండ్రుల బ్యాంకు ఖాతాల్లోకి జమయ్యాయి. దీనివల్ల పారదర్శకత, వేగవంతమైన పంపిణీ సాధ్యమైంది. కాగా కొందరు విద్యార్థులు సమాన మార్కులు, ర్యాంకులు సాధించిన నేపథ్యంలో 10 ఈఎంఆర్ఎస్‌లకు చెందిన 20 మంది విద్యార్థుల మధ్య టై బ్రేకర్ నియమాలు వర్తింపజేశారు.

ముందుగా బాలికలకు ప్రాధాన్యత ఇవ్వగా.. ఇంకా సమానత ఉంటే ఇంటర్ మొదటి సంవత్సరం మార్కులు ఆధారంగా తుది ఎంపిక చేశారు.

ఈ కార్యక్రమం నాణ్యమైన విద్యను అందుబాటులోకి తేవడమే కాకుండా, ఆదివాసీ యువతలో నైపుణ్యాలను వికసింపజేసే లక్ష్యాన్ని రాష్ట్రపతి పంచుకుంటున్న సంకల్పాన్ని ప్రతిబింబిస్తుంది.

# ద్వేషపూరిత ప్రసంగాలను నియంత్రించండి

**కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు సుప్రీంకోర్టు నిర్దేశం - భావ ప్రకటన స్వేచ్ఛ పేరుతో విద్వేష పూరిత ప్రసంగాలా? ఇవి చిరాకు కలిగించడం లేదా? - సుప్రీం ఆగ్రహం**



**న్యూఢిల్లీ :** భావ ప్రకటన స్వేచ్ఛకు ఎలాంటి భంగం కలిగించకుండానే, ద్వేషపూరిత ప్రసంగాలను నియంత్రించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను సుప్రీంకోర్టు నిర్దేశించింది. సోషల్ మీడియా ఇన్ఫ్లుయెన్సర్ శర్మిష్ఠ పనోలిపై వజాహత్ ఖాన్ దాఖలు చేసిన పిటిషన్పై విచారణ చేస్తూ సర్వోన్నత న్యాయస్థానం 'ఫ్రీడమ్ ఆఫ్ స్పీచ్' గురించి కీలక వ్యాఖ్యలు చేసింది.

ద్వేషపూరిత ప్రసంగాన్ని "భావ ప్రకటన స్వేచ్ఛ"గా భావిస్తుండడం విచారకరమని జస్టిస్ బీవీ నాగరత్న, జస్టిస్ కేవీ విశ్వనాథన్ ద్విసభ్య ధర్మాసనం పేర్కొంది. వాక్ స్వాతంత్ర్యం విలువ గురించి రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించింది.

"ప్రజలు ద్వేషపూరిత ప్రసంగాలను ఎందుకు అసభ్యకరమైనవిగా, అనవసర ప్రసంగాలుగా భావించడం లేదు? వాస్తవానికి కంటెంట్పై కొంత నియంత్రణ ఉండాలి. ప్రజలు కూడా ద్వేషపూరిత ప్రసంగాలను షేర్ చేయడం, లైక్ చేయడం లాంటివి చేయకుండా తమను తాము నియంత్రించుకోవాలి" అని సర్వోన్నత న్యాయస్థానం పేర్కొంది.

**మత ద్వేషాల్ని రెచ్చగొట్టే విధంగా పోస్టులు**

సోషల్ మీడియాలో ద్వేషపూరిత, మత విద్వేషాలను రెచ్చగొట్టే కంటెంట్ను పోస్ట్ చేశారనే ఆరోపణలపై వజాహత్ ఖాన్పై వివిధ రాష్ట్రాల్లో కేసులు నమోదు అయ్యాయి. అయితే అంతకంటే ముందే, అతను ఒక ఎఫ్ఐఆర్లో పోలీసు కస్టడీలో ఉన్నట్లు, మరొక ఎఫ్ఐఆర్లో జ్యుడీషియల్ కస్టడీలో ఉన్నట్లు ఉంది. ఈ రెండూ పశ్చిమ బెంగాల్లోనే నమోదు కావడం గమనార్హం. తరువాత ఆ రాష్ట్రం వెలుపల నమోదైన ఓ కేసులో వజాహత్ ఖాన్ను అదుపులోకి తీసుకున్నారు. అయితే ఆ అరెస్టును సుప్రీంకోర్టు నిలిపివేసింది.


ఈ నేపథ్యంలో వజాహత్ ఖాన్ తనపై దాఖలైన అన్ని కేసులను సవాల్ చేస్తూ సుప్రీంకోర్టులో పిటిషన్ వేశాడు. వాజాహత్ ఖాన్ గతంలో తాను చేసిన ట్వీట్లకు క్షమాపణలు చెప్పినట్లు ఆయన తరఫు న్యాయవాది ధర్మాసనానికి తెలియజేశారు. ఈ కేసు విచారణ సందర్భంగా, ద్వేషపూరిత ప్రసంగాలను, పోస్టులను నియంత్రించే మార్గాలను సూచించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను, వజాహత్ ఖాన్ తరఫున హాజరైన న్యాయవాదిని సర్వోన్నత న్యాయస్థానం కోరింది. అంతేకాదు వజాహత్ ఖాన్కు ఉపశమనం కల్పిస్తూ, 'ఒక వ్యక్తిపై పలు ఎఫ్ఐఆర్లు నమోదు చేసి, అతనిని జైలులో పెట్టడం వల్ల ప్రయోజనం ఏమిటి?' అని ప్రశ్నించింది.

**ఒకే వ్యక్తిపై బోలెడు ఎఫ్ఐఆర్లు ఎందుకు?**

ఈ కేసుపై జూన్ 24న చేసిన విచారణ సందర్భంగా, సుప్రీంకోర్టు న్యాయమూర్తులు విశ్వనాథన్, ఎన్. కోటీశ్వర్ సింగ్లతో కూడిన ధర్మాసనం కేంద్రంతో సహా అసోం, దిల్లీ, హరియాణా, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాలకు నోటీసులు జారీ చేసింది. వివిధ రాష్ట్రాల్లో తనపై నమోదైన ఎఫ్ఐఆర్లను ఏకీకృతం చేయాలని కోరుతూ వజాహత్ ఖాన్ చేసిన పిటిషన్పై స్పందించాలని కోరింది.

# గోవా గవర్నర్‌గా అశోక్ గజపతిరాజు

**మూడు రాష్ట్రాలకు కొత్త గవర్నర్లు - హరియాణా గవర్నర్‌గా ఆషిం కుమార్ ఘోష్- లద్దాఖ్ లెఫ్టినెంట్ గవర్నర్‌గా కవీందర్ గుప్తా**



న్యూఢిల్లీ : మూడు రాష్ట్రాలకు నూతన గవర్నర్లను నియమిస్తూ రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఉత్తర్వులు జారీ చేశారు. గోవా గవర్నర్‌గా టీడీపీ సీనియర్ నేత, కేంద్ర మాజీ మంత్రి అశోక్ గజపతిరాజును నియమించారు. హరియాణా ఝగా ఆషిమ్ కుమార్ ఘోష్ నియమితులయ్యారు. లద్దాఖ్ లెఫ్టినెంట్ గవర్నర్‌గా బిడి మిశ్రా రాజీనామాను ఆమోదించిన రాష్ట్రపతి ఆయన స్థానంలో కవీందర్ గుప్తాను నియమించారు. ఈ మేరకు రాష్ట్రపతి భవన్ నుంచి ప్రకటన వెలువడింది. వారు బాధ్యతలు స్వీకరించిన తేదీల నుంచే ఈ నియామకాలు అమలులోకి వస్తాయని ప్రకటనలో పేర్కొంది.

**ఆరుసార్లు ఎమ్మెల్యేగా, ఒకసారి ఎంపీగా :** తెలుగు రాష్ట్రాల్లోని సీనియర్ రాజకీయ నేతల్లో అశోక్ గజపతిరాజు ఒకరు. ఏడు సార్లు ఎమ్మెల్యేగా, ఒకసారి ఎంపీగా ఆయన విజయం సాధించారు. 1978లో తొలిసారి జనతా పార్టీ తరఫున ఎమ్మెల్యేగా విజయం సాధించిన అశోక్, ఆ తర్వాత టీడీపీలో చేరారు. ఆ పార్టీ నుంచి ఆరుసార్లు ఎమ్మెల్యేగా, ఒకసారి ఎంపీగా గెలుపొందాం. 1983, 1985, 1989, 1994, 1999, 2009లో టీడీపీ తరఫున విజయం సాధించారు. 2014లో అదే పార్టీ నుంచి లోక్‌సభకు పోటీ చేసి జయకేతనం ఎగురవేసి కేంద్ర ప్రభుత్వంలో పౌరవిమాన యాన శాఖ మంత్రిగా బాధ్యతలు నిర్వహించారు. దివంగత ఎన్టీఆర్, చంద్రబాబు మంత్రివర్గాల్లో అశోక్‌గజపతిరాజు పలు కీలక శాఖల బాధ్యతలు నిర్వర్తించారు. ఎన్టీఆర్ హయాంలో ఎక్సైజ్, వాణిజ్య పన్నుల శాఖల మంత్రిగా, చంద్రబాబు హయాంలో ఆర్థిక, శాసనసభ వ్యవహారాలు, రెవెన్యూ శాఖల మంత్రిగా విధులు నిర్వర్తించారు. చాలా కాలంగా టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడిగా ఆయన కొనసాగు తున్నారు. 2024 ఎన్నికల్లో అశోక్‌గజపతిరాజు కుమార్తె అదితి గజపతిరాజు విజయనగరం ఎమ్మెల్యేగా గెలుపొందారు.

**ముగిసిన బండారు దత్తాత్రేయ గవర్నర్ ప్రస్థానం:**

మరోవైపు గవర్నర్‌గా బండారు దత్తాత్రేయ పదవీకాలం ముగిసింది. 2019 నుంచి 2025 వరకు ఆయన గవర్నర్‌గా పనిచేశారు. 2019లో హిమాచల్‌ప్రదేశ్ గవర్నర్‌గా నియామకమైన ఆయన, ఏడాదిన్నరపాటు సేవలు అందించారు. అనంతరం హరియాణా గవర్నర్‌గా దత్తాత్రేయ నియామకమయ్యారు. అక్కడ దాదాపు నాలుగేళ్లపాటు సేవలందించారు. గతంలో ఆయన 2014 నుంచి 2019 వరకు తెలంగాణలోని సికింద్రాబాద్ నుంచి లోక్‌సభ సభ్యుడిగా ఉన్నారు.

**ప్రొఫెసర్ అషిమ్ కుమార్ ఘోష్ ప్రస్థానం:**

ప్రొఫెసర్ అషిమ్ కుమార్ ఘోష్ బంగాల్లోని హావ్డాకు చెందినవారు. ఆయన 1999 నుంచి 2002 వరకు బంగాల్ బీజేపీ అధ్యక్షుడిగా పనిచేశారు. 2023లో హావ్డా లోక్‌సభ స్థానం నుంచి బీజేపీ అభ్యర్థిగా ఉప ఎన్నికల్లో పోటీ చేసి ఓడిపోయారు. బంగాల్‌లో సంఘ్, బీజేపీ మూలాలను బలోపేతం చేయడంలో అషిమ్ కుమార్ ఘోష్ ముఖ్యమైన పాత్ర పోషించారని చెబుతారు. ఆయన ప్రస్తుతం బంగాల్‌లోని పార్టీ మార్గదర్శక్ మండల్‌లో ఉన్నారు.

**కవిందర్ గుప్తా రాజకీయ జీవితం:**

కవిందర్ గుప్తా జమ్మూ కశ్మీర్‌లోని బీజేపీ అగ్ర నాయకుల్లో ఒకరు. 1993 నుంచి 1998 వరకు భారతీయ యువ మోర్చా జమ్మూ కశ్మీర్ విభాగానికి అధ్యక్షుడిగా ఉన్నారు. ఆ తర్వాత 2005 నుంచి 2010 వరకు వరుసగా మూడుసార్లు జమ్మూ నగర మేయర్‌గా ఎన్నికయ్యారు. అనంతరం 2014లో జరిగిన జమ్మూ కశ్మీర్ శాసనసభ ఎన్నికల్లో గాంధీనగర్ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. 2015 మార్చి 19న జమ్మూ కశ్మీర్ శాసనసభ స్పీకర్‌గా నియమితులయ్యారు. 2018 ఏప్రిల్ 30న జమ్మూ కశ్మీర్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రిగాను బాధ్యతలు చేపట్టారు. 2018 జూన్ 19న, బీజేపీ- పీడీపీతో పొత్తును తెంచుకోవడంతో గుప్తా ప్రమాణ స్వీకారం చేసిన 51 రోజుల తర్వాత ఉప ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేశారు.

# డెంగ్యూకు స్వదేశీ పరిష్కారం.. ముగింపుదశలో డెంగిఆల్ ట్రయల్స్

**20 కేంద్రాల్లో 10 వేల మందిపై ఫేజ్ 3 ప్రయోగాలుద-టీకా భద్రత, సమర్థతపై రెండేళ్ల పాటు పర్యవేక్షణ**




**న్యూఢిల్లీ :** భారతదేశంలో డెంగ్యూ వ్యాధి నివారణలో మైలురాయిగా నిలిచే స్వదేశీ టెట్రావాలెంట్ డెంగ్యూ వ్యాక్సిన్ త్వరలో అందుబాటులోకి రానుంది. 'డెంగిఆల్' పేరుతో అమెరికాలోని నేషనల్ ఇన్స్టిట్యూట్స్ ఆఫ్ హెల్త్ సహకారంతో పనాసియా బయోటెక్ అభివృద్ధి చేసిన ఈ వ్యాక్సిన్ ప్రస్తుతం మూడో దశ క్లినికల్ ట్రయల్స్‌లో ఉంది. ఇది నాలుగు డెంగ్యూ వైరస్ సెరోటైప్‌ల నుంచి రక్షణ కలిగించే లైవ్-అటెన్యూయేటెడ్ టీకా కావడం విశేషం. ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్ భాగస్వామ్యంతో నిర్వహిస్తున్న ఈ ట్రయల్స్‌లో అక్టోబర్ నాటికి దాదాపు 10,500 మంది వాలంటీర్లను నమోదు చేసే లక్ష్యం ఉంది. ఇప్పటికే పూణే, చెన్నై, కోల్‌కతా, ఢిల్లీ, భువనేశ్వర్ సహా ఇతర నగరాల్లోని కేంద్రాల్లో 8,000 మందికి పైగా వాలంటీర్లు పాల్గొన్నారు. టీకా లేదా ప్లేసిబో ఇవ్వడమూ ఇందులో భాగం.

ఈ ట్రయల్స్‌ను పూణేలోని ఐసిఎంఆర్ -నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ట్రాన్స్‌లేషనల్ వైరాలజీ, నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ వైరాలజీ, చెన్నైలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎపిడెమియాలజీ సంయుక్తంగా నిర్వహిస్తున్నాయి. ప్రస్తుతం భారత్‌లో డెంగ్యూ వ్యతిరేకంగా లైసెన్స్ పొందిన ఏ టీకా అందుబాటులో లేనందున ఇది ఎంతో కీలకం.

డాక్టర్ మనోజ్ ముర్హేకర్ ( ప్రకారం, మొదటి, రెండో దశల ట్రయల్స్‌లో భద్రతాపరమైన ఎలాంటి సమస్యలు కనిపించలేదు. మూడో దశ ట్రయల్‌లో టీకా తీసుకున్నవారిని రెండేళ్లపాటు పర్యవేక్షించి, దీర్ఘకాలిక రోగనిరోధక శక్తిని అంచనా వేస్తారు.

2023లో ప్రారంభమైన ఈ మల్టీసెంటర్, డబుల్-బ్లైండ్, రాండమైజ్డ్, ప్లేసిబో నియంత్రిత ట్రయల్ తొలిగా రోహ్‌తక్‌లోని పండిట్ భగవత్ దయాళ్ శర్మ %ూ+×మీ%లో ప్రారంభమైంది. ఈ టెట్రావాలెంట్ స్ట్రెయిన్ అమెరికాలో అభివృద్ధి అయింది. ఇది బ్రెజిల్‌లో ట్రయల్స్‌లో మంచి ఫలితాలు చూపినట్టు కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ వెల్లడించింది. పనాసియా బయోటెక్ ఈ స్ట్రెయిన్ ఆధారంగా పూర్తి స్థాయి ఫార్ములేషన్ అభివృద్ధి చేస్తూ, ప్రాసెస్ పేటెంట్‌ను కూడా పొందింది. డెంగ్యూ భారతదేశంలో ప్రధాన ప్రజారోగ్య సవాలుగా కొనసాగుతోంది. ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకారం 2023 చివరినాటికి 129 దేశాల్లో డెంగ్యూ వ్యాప్తి ఉందని నివేదికలు వెల్లడించాయి. భారత్ టాప్ 30 దేశాల్లో ఒకటిగా ఉండగా, ఇక్కడి కేసులలో 75-80 శాతం లక్షణాలు లేకుండానే ఉంటాయి. అయినా దోమల ద్వారా వ్యాధి వ్యాప్తి అవకాశముంటుంది. పిల్లల్లో ఆసుపత్రి పాలవడం, మరణాలు నమోదు కావడం గమనార్హం. పెద్దవారిలో అయితే డెంగ్యూ హెమరాజిక్ ఫీవర్, షాక్ సిండ్రోమ్ వంటి పరిస్థితులు ఎదురవుతున్నాయి.

2024లో ఇప్పటివరకు 2.3 లక్షల కేసులు, 297 మరణాలు నమోదవ్వగా, మార్చి వరకు మాత్రమే 12,000కి పైగా కేసులు గుర్తించారు. ఈ నేపథ్యంలో డెంగిఆల్ వ్యాక్సిన్ భారతదేశానికి ఓ కీలక దిశను చూపనుంది.

ఈ వ్యాక్సిన్ విజయవంతమైతే, దేశీయంగా అభివృద్ధి అయిన తొలి టెట్రావాలెంట్ డెంగ్యూ టీకాగా చరిత్రలో నిలిచే అవకాశం ఉంది. దీని ద్వారా డెంగ్యూ నియంత్రణలో భారత ఆరోగ్య రంగం కొత్త దశలోకి అడుగుపెడుతుందన్న ఆశలు వెల్లువెత్తుతున్నాయి.

# కేరళ నర్సును రక్షించేందుకు అన్ని ప్రయత్నాలు చేస్తున్నాం

## - సుప్రీంకోర్టుకు తెలిపిన కేంద్రం





**న్యూఢిల్లీ:** యెమెన్లో ఉరిశిక్ష పడిన కేరళ నర్సును రక్షించేందుకు భారత ప్రభుత్వం 'సాధ్యమైనంత వరకు' అన్ని ప్రయత్నాలు చేస్తోందని కేంద్రం ప్రభుత్వం సోమవారం సుప్రీంకోర్టుకు తెలియజేసింది. ప్రభుత్వం తరఫున సుప్రీంకోర్టుకు హాజరైన అటార్నీ జనరల్ వెంకట రమణి, "యెమెన్లోని పరిస్థితులను, చట్టాలను పరిగణనలోకి తీసుకుంటే, భారత ప్రభుత్వం పెద్దగా ఏమీ చేయలేదని సుప్రీంకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ విక్రమ్నాథ్, జస్టిస్ సందీప్ మెహతాల ద్విసభ్య ధర్మాసనానికి ఆయన తెలియజేశారు. "భారత ప్రభుత్వం కేరళ నర్సును రక్షించేందుకు ఎంత దూరం వెళ్లాలో అంత దూరం వెళ్లింది" అని ఆయన సర్వోన్నత న్యాయస్థానానికి తెలియజేశారు.

."భారత్ - యెమెన్‌ల మధ్య దౌత్య సంబంధాలు లేవు. అందుకే ఉరిశిక్షను వాయిదా వేయడం లేదా నిలిపివేయడం సాధ్యమేనా? అని అక్కడి ప్రాసిక్యూటర్‌కు ఓ లేఖ రాశాం. అంతేకాదు అక్కడ చాలా ప్రభావవంతమైన షేక్లతోనూ సంప్రదింపులు చేసింది. ఈ విధంగా మన దేశ పౌరురాలిని రక్షించేందుకు భారత ప్రభుత్వం తన శాయశక్తులా ప్రయత్నిస్తోంది. అయితే యెమెన్ విషయంలోని సున్నితత్వాన్ని దృష్టిలోపెట్టుకొని, ఈ విషయంలో మన ప్రభుత్వం చేయగలిగింది పెద్దగా ఏమీ లేదు. ఈ కేసుకు దౌత్యపరంగా ఎలాంటి గుర్తింపు లేదు. బ్లడ్ మనీ కేవలం ప్రైవేటు సంప్రదింపులు మాత్రమే" అని అటార్నీ జనరల్ వెంకట రమణి సర్వోన్నత న్యాయస్థానానికి తెలియజేశారు.

దీనిపై న్యాయమూర్తి జస్టిస్ సందీప్ మెహతా స్పందిస్తూ, "ఇది చాలా ఆందోళనకరం. ఒకవేళ ఆమె (నిమిష) ప్రాణాలు కోల్పోతే, అది చాలా బాధాకరం" అని వ్యాఖ్యానించారు.

**ఇంతకీ ఆమెకు ఉరిశిక్ష ఎందుకు వేశారు?**

కేరళలోని పాలక్కాడ్ జిల్లాకు చెందిన నిమిష ప్రియ నర్సు కోర్సు పూర్తి చేసింది. తర్వాత ఆమె 2008లో యెమెన్‌కు వెళ్లింది. 2011లో వివాహం చేసుకున్న ఆమె అక్కడే ఓ క్లినిక్ తెరవాలని అనుకుంది. అయితే యెమెన్ చట్టాల ప్రకారం, ఆ దేశానికి చెందిన తలాల్ అదిబ్ మెహదీని ఆమె వ్యాపార భాగస్వామిగా చేసుకుంది. వీరిద్దరూ కలిసి అల్‌అమన్ మెడికల్ కౌన్సిల్ అనే సెంటర్‌ను ప్రారంభించారు. అది కొంత కాలంపాటు సజావుగానే సాగింది. కానీ నిమిష ప్రియ భర్త, కుమార్తె కేరళకు వెళ్లిన తరువాత, ఆమెకు వ్యాపార భాగస్వామి మెహదీ నుంచి వేధింపులు మొదలయ్యాయి. దీంతో 2017లో ఆమె అక్కడి నుంచి పారిపోయేందుకు ప్రయత్నించింది. మెహదీకి మత్తు మందు ఇచ్చి, తన పాస్‌పోర్టు తీసుకొని వెళ్లిపోవాలని ప్లాన్ చేసింది. ఈ ప్రయత్నంలో ఆమె ఇచ్చిన మత్తు మందు మోతాదు ఎక్కువ కావడంతో మెహదీ మృతి చెందాడు. ఈ కేసును విచారించిన యెమెన్ కోర్టు ఆమెకు మరణశిక్ష విధించింది. ఈ శిక్ష ఈ నెల 16న అమలు చేయనున్నారు. గతేడాది నిమిష ప్రియ తల్లి ప్రేమకుమారి యెమెన్ వెళ్లి, కూతురుని రక్షించేందుకు ప్రయత్నం చేశారు. మెహదీ కుటుంబానికి నష్ట పరిహారం ఇచ్చి, తన కుమార్తెను కాపాడుకునేందుకు ప్రయత్నించినప్పటికీ అవి ఫలించలేదు. దీనితో ఆమెను రక్షించాలని కోరుతూ సుప్రీం కోర్టులో ఇటీవల పిటిషన్ దాఖలు అయ్యింది. దీనిని విచారించేందుకు సుప్రీం కోర్టు కూడా అంగీకరించింది. ఈ నేపథ్యంలో ప్రభుత్వం తరఫున అటార్నీ జనరల్ సుప్రీం కోర్టు ముందు హాజరై, నిమిష ప్రియను రక్షించేందుకు కేంద్ర ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాల గురించి తెలియజేశారు.


## ఇండోనేసియాలో భారీ భూకంపం

**6.8 తీవ్రతతో భూకంపం - భయంతో ప్రజలు బెంబేలు**

ఇండోనేసియాలో భారీ భూకంపం సంభవించింది. సోమవారం తనింబర్ దీవుల ప్రాంతంలో 6.8 తీవ్రతతో భూకంపం సంభవించింది. భూమి ఉపరితలం క్రింద 10 కిలోమీటర్ల లోతులో భూకంపం సంభవించినట్లుగా జర్మన్ రీసెర్చ్ సెంటర్ ఫర్ జియోసైన్సెస్ తెలిపింది. భయంతో ప్రజలు బయటకు పరుగులు తీశారు. ఆస్తి, ప్రాణ నష్టంపై అధికారులు ఎలాంటి సమాచారం ఇవ్వలేదు.ద తువాల్ నగరానికి 177 కిలోమీటర్ల దూరంలో భూకంప కేంద్రం ఉన్నట్లు గుర్తించారు. సునామీ వచ్చే అవకాశాలు లేవని ప్రభుత్వ వాతావరణ శాఖ వెల్లడించింది. సోమవారం మధ్యాహ్నం 12:49 గంటల సమయంలో భూకంపం సంభవించినట్లు సమాచారం. జాతీయ విపత్తు ప్రతిస్పందన బృందాలు ఇప్పటికే రంగంలోకి దిగి, సహాయక చర్యలు ప్రారంభించాయి. ఇళ్లు, ఇతర మౌలిక సదుపాయాలు దెబ్బతిన్నట్లు తెలుస్తోంది. ఇండోనేషియాలో ఎక్కువగా భూకంపాలు సంభవిస్తూ ఉంటాయి. 2021లో ఇండోనేసియాలో 6.2 తీవ్రతతో సంభవించిన భూకంపంతో 100 మందికి పైగా చనిపోయారు. ఇక 2018లో పాలూ ప్రాంతంలో 7.5 తీవ్రతతో సంభవించిన భూకంపంతో సునామీ కారణంగా 2,200 మందికి పైగా మృతి చెందారు. ఇక 2004లో 9.1 తీవ్రతతో అత్యంత భీకరమైన భూకంపం సంభవించింది. హిందూ మహాసముద్రంలో వచ్చిన సునామీతో ఇండోనేషియాలోనే దాదాపు 2.3 లక్షల మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ ప్రభావం తమిళనాడు, ఆంధ్రప్రదేశ్‌పై కూడా ప్రభావం చూపించింది. అనేక మంది ప్రాణాలు కోల్పోయారు.

# చైనాలో ఎస్.జైశంకర్ పర్యటన

**సానుకూలతను వ్యక్తం చేసిన కేంద్రమంత్రి**



**బీజింగ్:** భారత విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్ చైనాలో పర్యటిస్తున్నారు. ఐదు సంవత్సరాల తర్వాత తొలిసారిగా చైనా పర్యటనకు వెళ్లిన జైశంకర్.. సోమవారం బీజింగ్‌లో చైనా ఉపాధ్యక్షుడు హాన్ జెంగ్‌తో సమావేశం అయ్యారు. ప్రపంచ వ్యాప్తంగా నెలకొన్న ఉద్రిక్తతల నేపథ్యంలో చైనాతో బహిరంగ చర్చలకు జైశంకర్ పిలుపునివ్వడం ఆసక్తిరేపుతోంది. ఇప్పటికే రష్యాతో సత్సంబంధాలు ఉన్న దేశాలపై 500 శాతం సుంకాలు విధిస్తామంటూ ట్రంప్ హెచ్చరిస్తున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో చైనాతో భారత్ ప్రత్యక్ష చర్చలు జరపడం ఆసక్తి రేపుతోంది. ప్రస్తుతం రష్యాతో చైనా, భారత్ సంబంధాలు కొనసాగుతున్నాయి.

ఇదిలా ఉంటే చైనా పర్యటనపై జైశంకర్ సానుకూలతను వ్యక్తం చేశారు. ద్వైపాక్షిక సంబంధాలు బలపడబోతున్నట్లు తెలిపారు. సానుకూలంగా జరుగుతున్నట్లు జైశంకర్ విశ్వాసం వ్యక్తం చేశారు. ఇక హాన్ జెంగ్‌తో జరిగిన సమావేశంలో చైనా షాంఘై సహకార సంస్థ ) అధ్యక్ష పదవికి భారతదేశం మద్దతు వ్యక్తం చేసింది. ఈ మేరకు జైశంకర్ ఎక్స్‌లో పోస్టు చేశారు. "ఈరోజు నేను బీజింగ్‌కు వచ్చిన వెంటనే ఉపాధ్యక్షుడు హాన్ జెంగ్‌ను కలవడం సంతోషంగా ఉంది. చైనా ఎసిఓ అధ్యక్ష పదవికి భారతదేశం మద్దతు తెలియజేశాను. ద్వైపాక్షిక సంబంధాలలో మెరుగుదలను గమనించాను. నా పర్యటన సమయంలో జరిగే చర్చలు సానుకూల పథాన్ని కొనసాగిస్తాయనే విశ్వాసాన్ని వ్యక్తం చేశాను." అని పేర్కొన్నారు. గత అక్టోబర్‌లో కజాన్‌లో ప్రధాని మోడీ-చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ సమావేశం తర్వాత.. ఇరు దేశాల ద్వైపాక్షిక సంబంధాలు క్రమం క్రమంగా మెరుగుపడుతున్నట్లు కనిపిస్తోంది. ఇక భారతదేశం-చైనా దౌత్య సంబంధాలకు 75 ఏళ్లు పూర్తయ్యాయని జైశంకర్ పేర్కొన్నారు.

ద్వైపాక్షిక సంబంధాలపై చైనా విదేశాంగ మంత్రి వాంగ్ యిని కూడా జైశంకర్ కలవనున్నారు. జైశంకర్-వాంగ్ యి చివరిసారిగా ఫిబ్రవరిలో జోహన్నెస్‌బర్గ్‌లో జరిగిన జీ20 సమావేశంలో కలుసుకున్నారు. ఇక జూలై 15న టియాంజిన్‌లో జరిగే షాంఘై సహకార సంస్థ విదేశాంగ మంత్రుల సమావేశానికి కూడా జైశంకర్ హాజరవుతారు.

# ఉల్ఫా ఉగ్రవాదులపై "సర్జికల్ స్ట్రైక్స్"

**కీలక నేతలు హతం, భారత సైన్యమే చేసిందని ఆరోపణ..**
**ఈ దాడులకు మాకు ఎలాంటి సంబంధం లేదని ఇండియన్ ఆర్మీ క్లారిటీ..**



న్యూఢిల్లీ : భారతదేశానికి వ్యతిరేకంగా వేర్పాటువాద ఉద్యమం చేస్తున్న నిషేధిత "యునైటెడ్ లిబరేషన్ ఫ్రంట్ ఆఫ్ అసోం (ఇండిపెండెంట్)" లేదా "ఉల్ఫా" ఉగ్రవాదుల స్థావరాలపై డ్రోన్లు, మిస్సైళ్లతో దాడులు జరిగాయి. మయన్మార్‌లోని సాగైయాంగ్ ప్రాంతంలో జరిగిన ఈ దాడుల్లో కీలకమైన ఉల్ఫా ఉగ్రవాదులు మరణించారు. అయితే, ఈ దాడులను భారత సైన్యం జరిపిందని, ఆదివారం ఉగ్రవాద సంస్థ ప్రకటన విడుదల చేసింది. ఇదిలా ఉంటే, ఈ దాడులతో తమకు సంబంధం లేదని భారత సైన్యం ఖండించింది. అస్సాం ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మ రాష్ట్ర పోలీసులు ఎలాంటి దాడిలో పాల్గొనలేదని స్పష్టం చేశారు. చర్చలకు వ్యతిరేకంగా ఉల్ఫాలోని ఒక వర్గం సాయుధపోరాటం ద్వారా అస్సాంను భారత్ నుంచి వేరు చేయాలని ఉద్యమిస్తోంది. ఇది భారత సరిహద్దుల్లోని మయన్మార్‌లో మొబైల్ శిబిరాలను నిర్వహిస్తోంది. ఈ ఉగ్రసంస్థ చీఫ్ పరేష్ బారువా నేతృత్వంలో పనిచేస్తోంది. ఇతను మయన్మార్, చైనా సరిహద్దు ప్రాంతంలో ఉంటాడనే సమాచారం ఉంది. మొత్తం 150 డ్రోన్లు, క్షిపణులతో దాడులు చేయడంతో ముగ్గురు అగ్ర నాయకులు చనిపోయినట్లు ఉల్ఫా చెప్పింది. ఆదివారం తెల్లవారుజామున ఈ దాడి జరిగింది. ఉల్ఫా లోయర్ కౌన్సిల్ ఛైర్మన్ అయిన నయన్ అసోమ్ అలియాస్ నయన్ మేధీ డ్రోన్ దాడిలో మరణించాడు. దాదాపు 19 మంది గాయపడ్డారని ఉగ్రవాద సంస్థ ప్రకటించింది. అయితే, కొన్ని నివేదికల ప్రకారం, దాడిలో ఇజ్రాయిల్, ఫ్రెంచ్ డ్రోన్లను ఉపయోగించినట్లు తెలిపాయి. 2019లో భారతదేశం మయన్మార్‌తో కలిసి ఆపరేషన్ సన్‌రైజ్ అనే కోడ్‌నేమ్‌తో సరిహద్దుల్లో ఆపరేషన్ నిర్వహించాయి. ఆ సమయంలో ఉల్ఫా, నాగా ఉగ్రవాద సంస్థలైన ఉగ్రస్థావరాలను ధ్వంసం చేశారు

# పరిహారం కాదు.. జవాబుదారీతనం కావాలి

**విమాన ప్రమాదం నివేదికపై బాధిత కుటుంబాలు ఆందోళన**



**అహ్మదాబాద్ :** అహ్మదాబాద్ విమాన ప్రమాదంపై ప్రాథమిక నివేదిక వచ్చాక బాధిత కుటుంబాల్లో ఆవేదన మొదలైంది. రెండు ఇంధన స్విచ్‌లు ఆగిపోవడం వల్లే ప్రమాదం జరిగినట్లుగా 15 పేజీల ప్రాథమిక నివేదికలో తేటతెల్లమైంది. అయితే ఈ నివేదికపై బాధిత కుటుంబ సభ్యులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. విమాన సాంకేతిక లోపాన్ని పక్కన పెట్టి.. పైలట్లపై నిందలు మోపడం ఏ మాత్రం భావ్యం కాదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇలాంటి నివేదికలు అంగీకరించబోమని వాపోతున్నారు.

ప్రాథమిక నివేదికను అంగీకరించబోమని అమీన్ సిద్ధిఖీ అన్నారు. సిద్ధిఖీ బావమరిది అకీల్, అతడి భార్య, కుమార్తె ప్రమాదంలో చనిపోయారు. టేకాఫ్‌కు ముందు ఇంధన్ స్విచ్‌లు ఎలా ఆపివేయొచ్చు.. ఇది పైలట్ తప్పిదమా? మరేదైనానా? అని సిద్ధిఖీ ప్రశ్నించారు. ఎయిర్‌లైన్ సంస్థ అందించే పరిహారాన్ని సిద్ధిఖి తిరస్కరించారు. తమకు పరిహారం కాదు.. జవాబుదారీతనం కావాలని డిమాండ్ చేశారు. చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. ఇలా పలువురు బాధిత కుటుంబాలు ఆవేదన వ్యక్తం చేశారు. తమకు న్యాయం జరగాలని వేడుకున్నారు.

**ప్రాథమిక నివేదిక..**

ప్రాథమిక నివేదికలో టేకాఫ్ అయిన కొన్ని సెకన్ల తర్వాత ఒకదాని తర్వాత ఒకటి.. రెండు ఇంజిన్ ఇంధన స్విచ్‌లు ఆపివేయబడ్డాయని తెలిపింది. 15 పేజీల ప్రాథమిక నివేదికలో సాంకేతిక లోపంతోనే ఈ ప్రమాదం జరిగినట్లుగా సూచించింది. అయితే ప్రమాదం జరిగిన విమానంలో ఇంధన స్విచ్‌లను ఎయిరిండియా రెండు సార్లు మార్చినట్లు సమాచారం. అంటే రెండు స్విచ్‌లు కూడా స్ట్రాంగ్‌గానే ఉన్నాయని తెలుస్తోంది. అయితే కాక్‌పిట్ వాయిస్ రికార్డింగ్‌లో ఒక పైలట్ మరొక పైలట్‌ను "నువ్వు ఎందుకు కట్ చేశావు?" అని అడుగుతున్నట్లు రికార్డైంది. మరొక పైలట్ "నేను చేయలేదు" అని ప్రతి స్పందించినట్లు తెలుస్తోంది. అంటే పైలట్ల మధ్య ఏదో గందరగోళం నెలకొన్నట్లుగా అంతర్జాతీయ మీడియాలో కథనాలు వెలువడుతున్నాయి. ఉద్దేశపూర్వకంగానే ఆత్మహత్య చర్యతో రెండు ఇంధన స్విచ్‌లు ఆపేసినట్లుగా మీడియాలో వార్తలు వస్తున్నాయి.

**ఖండన..**

ఇంధన స్విచ్ ఆఫ్‌పై వస్తున్న నిందను పైలట్ సంఘాలు తీవ్రంగా ఖండిస్తున్నాయి. ప్రాథమిక నివేదిక రాకుండానే ఎలా కథనాలు ప్రసారం చేస్తారంటూ నిలదీస్తున్నాయి. తుది నివేదిక వచ్చాక అప్పుడు అంగీకరిస్తామని పైలట్ సంఘాలు పేర్కొన్నాయి. అప్పటి వరకు ఎలాంటి తప్పుడు కథనాలు ప్రచురించొద్దని.. ప్రజలను గందరగోళానికి నెట్టొద్దని కోరుతున్నాయి. ఇదిలా ఉంటే ప్రాథమిక నివేదికను వైట్‌సైట్‌లో ఉంచారు. కానీ దానిపై ఎవరూ సంతకం చేయలేదు. పారదర్శకతను కోరుకుంటున్నామని.. దర్యాప్తు ప్యానెల్‌లో తమకు ప్రాతినిధ్యం ఇవ్వాలని కోరుతున్నట్లు పైలట్ సంఘాలు స్పష్టం చేశాయి. జూన్ 12న అహ్మదాబాద్ ఎయిర్‌పోర్టు నుంచి ఎయిరిండియా విమానం లండన్‌కు బయల్దేరింది. టేకాఫ్ అయిన కొన్ని సెకన్లకే విమానం సమీపంలోని హాస్టల్‌పై కూలిపోయింది. ఒక్కరు మినహా 241 మంది చనిపోయారు. హాస్టల్‌లో మెడికోలు కూడా చనిపోయారు. ఇలా మొత్తం 271 మంది ప్రాణాలు కోల్పోయారు. మృతుల కుటుంబాలకు ఎయిరిండియా రూ.కోటి పరిహారం అందించింది..

# పాకిస్థాన్‌లో "రామాయణం"

**రామలక్ష్మణులు, సీతా వేషధారణలో పాక్ పౌరులు..**



**పెషావర్:** రామాయణం ఒక పవిత్రమైన హిందూ గ్రంథం. వాల్మీకి రామాయణం భారతీయ సాహిత్యంలో ఒక ముఖ్యమైన ఇతిహాసం. మనిషి ఎలా జీవించాలో రామాయణం ద్వారా తెలుస్తుంది. రామాయణం జీవిత విలువల్ని బోధించడమే కాదు.. వాటిని కాపాడేందుకు మార్గాలు చూపిస్తుంది. తాజాగా ఈ రామాయణ గాథను పాకిస్థాన్ గడ్డపై ప్రదర్శించారు. కరాచీ నగరంలో ఓ నాటక బృందం ఈ భారతీయ ఇతిహాసాన్ని కళ్లకు కట్టినట్లు ప్రదర్శించింద. ఇందులోని కళాకారులు పాకిస్థానీయులే కావడం విశేషం. ఆర్టిఫీషియల్ ఇంటిలిజెన్స్- %ూ×% మెరుగుదలను ఉపయోగించి ఇతిహాసానికి ప్రాణం పోసేందుకు ప్రయత్నించారు. ఈ నాటకాన్ని చూసిన స్థానిక పాకిస్థానీయులు ప్రసంశలు కురిపించారు. పాకిస్థాన్‌కు చెందిన యోగేశ్వర్ కరేరా, రాణా కజ్మాకు నాటక రంగంపై చిన్నప్పటి నుంచే ఆసక్తి ఉండేది. థియేటర్ ఆర్ట్స్, పలు విభాగాల్లో శిక్షణ సైతం పొందారు. మరికొందరితో కలిసి నాటక బృందంతో కలిసి.. గత నవంబర్‌లో ది సెకండ్ ఫ్లోర్ పేరిట ఉన్న ఆర్ట్ గ్యాలరీలో తొలిసారి రామాయణాన్ని ప్రదర్శించారు. స్థానికుల నుంచి మంచి ఆదరణ లభించింది. వీరికి ఉత్సాహం పెరిగింది. కృత్రిమమేధ సాయంతో వేదికను రంగులమయంగా మార్చి%ొ% ఆర్ట్స్ కౌన్సిల్ ఆఫ్ కరాచీలో మూడు రోజులపాటు రామాయణాన్ని ప్రదర్శించారు. స్థానికులు సహా పలువురు ప్రముఖులు, విమర్శకుల ప్రశంసలు అందుకున్నారు. "రామాయణం నాటకాన్ని ప్రదర్శిస్తే పాకిస్థాన్ ప్రజల నుంచి విమర్శలు, బెదిరింపులు ఎదురవుతాయని నేను ఎప్పుడూ భావించలేదు.. రామాయణాన్ని దృశ్యకావ్యంగా మలిచాం.. స్థానికుల నుంచి మద్దతు లభించడం గొప్ప విషయం. ఈ నాటకానికి ఆదరణతోపాటు నటీనటుల కృషికి విమర్శకులు సైతం ప్రశంసలు కురిపించారు." అని డైరెక్టర్ యోగేశ్వర్ కరేరా వెల్లడించారు



# మంత్రి పాదయాత్రలో బాధితుడి విన్నపం

## ఆరోగ్య సమస్యపై స్పందించిన మంత్రి-ఆసుపత్రి ఖర్చులకు ఆర్థిక సాయం

అమరావతి స్టేట్ బ్యూరో : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ ధర్మవరం పట్టణంలో చేపట్టిన ప్రజాసంక్షేమ పాదయాత్రలో భాగంగా తిక్క స్వామి నగర్ ప్రాంతాన్ని శుక్రవారం సందర్శించారు. ఈ పాదయాత్ర మొదటి రోజు, తిక్క స్వామి నగర్ ప్రాంతాన్ని సందర్శించగా, అక్కడ నివాసముంటున్న ప్రేమ్ కుమార్ అనే యువకుడు మంత్రి ని ప్రత్యక్షంగా కలిసాడు. ఆ యువకుడు తన కాలు గాయంతో (ఇంజురీతో) తీవ్ర వేదన అనుభవిస్తున్నానని, గాయస్థానంలో స్వెల్లింగ్ (ఉబ్బరం) వచ్చిందని, ఈ గాయం కారణంగా తిరుపతి రుయా ఆసుపత్రిలో వైద్యం పొందుతున్నానని మంత్రికి వివరించాడు. తన ఆరోగ్య పరిస్థితిని ప్రత్యక్షంగా విని, చూసి, ఆ యువకుడి బాధను అర్థం చేసుకున్న మంత్రి సత్య కుమార్ వెంటనే స్పందించారు.ప్రేమ్ కుమార్కు మెరుగైన వైద్యం అందించేందుకు తగిన ఆదేశాలు జారీ చేశారు. అనంతరం ప్రేమ్ కుమార్ వైద్యం మరియు ప్రయాణ ఖర్చుల విషయంలో ఆర్థిక సహాయం కోరగా, మంత్రి ఆదేశాల మేరకు బీజేపీ నాయకులు సోమ్లా నాయక్, బాధితుడి నివాసంలో స్వయంగా కలిసి ఆర్థిక సహాయాన్ని అందజేశారు.

# అశోక్‌కు సీఎం చంద్రబాబు శుభాకాంక్షలు

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి: మూడు రాష్ట్రాలకు నూతన గవర్నర్లను రాష్ట్రపతి ద్రౌపదీముర్మ్ము నియమించారు. గోవా గవర్నర్గా తెదేపా సీనియర్ నేత, కేంద్ర మాజీ మంత్రి పూసపాటి అశోక్గజపతిరాజు నియమితులయ్యారు. హరియాణా గవర్నర్గా ప్రొఫెసర్ ఆషిమ్కుమార్ ఘోష్, లద్దాఖ్ లెఫ్టినెంట్ గవర్నర్గా కవీందర్ గుప్తాను నియమించారు. ఈ మేరకు రాష్ట్రపతి ఉత్తర్వులు జారీ చేశారు. ఇప్పటి వరకు హరియాణా గవర్నర్గా పనిచేసిన బండారు దత్తాత్రేయ పదవీకాలం ముగిసింది. విజయనగరం జిల్లా ప్రజలకు, రాష్ట్ర రాజకీయ వర్గాలకు పరిచయం అక్కర్లేని పేరు పూసపాటి అశోక్ గజపతిరాజు.

విజయనగర సంస్థానాధీశుల వారసుడే అయినప్పటికీ రాచరికపు పోకడలకు దూరంగా ఉంటూ సిసలైన ప్రజానాయకుడిగా గుర్తింపు పొందారు. నీతి, నిజాయతీలకు నిలువుటద్దంగా నిలిచారు. నమ్మిన సిద్ధాంతాలకు తుది దాకా కట్టుబడే నైజం. విజయనగరం మహారాజు అయిన డాక్టర్ పీవీజీ రాజు కుమారుడైన అశోక్ గజపతి రాజు జిల్లా ప్రజలకు రాజుగారిగా చిరపరిచితులు. జిల్లా టీడీపీ శ్రేణులు ఆయనను పెద్దాయనగా గౌరవించి ఆ పేరుతోనే సంభోదిస్తుంటాయి.

అశోక్ గజపతిరాజు 1951 జూన్ 26న జన్మించారు. గ్వాలియర్లోని సింధియా, హైదరాబాద్ పబ్లిక్ స్కూల్, విశాఖలోని ప్రభుత్వ కృష్ణా కళాశాలలో చదువుకున్నారు. పుట్టింది రాజవంశంలోనే అయినా సామ్యవాద భావాలను చిన్నప్పటి నుంచే పుణికి పుచ్చుకున్నారు. విద్యార్థి దశలో కూడా ఎన్నో ఉద్యమాల్లో పాల్గొన్నారు. ప్రత్యేకాంధ్ర ఉద్యమంలో ప్రముఖ పాత్ర పోషించారు. ఎమర్జెన్సీ సమయంలో ప్రభుత్వ దమనకాండను నిరసిస్తూ ప్రత్యక్ష రాజకీయ అరంగేట్రానికి తెరతీశారు.

**సీఎం చంద్రబాబు శుభాకాంక్షలు..**

గోవా గవర్నర్గా నియమితులైన తెదేపా సీనియర్ నేత అశోక్ గజపతిరాజుకు ఏపీ సీఎం చంద్రబాబు అభినందనలు తెలిపారు. గవర్నర్గా ఆయన నియామకం ఏపీ ప్రజలకు గర్వకారణమన్నారు. గవర్నర్గా అశోకు్న నియమించిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము , ప్రధాని మోదీకి చంద్రబాబు కృతజ్ఞతలు తెలిపారు. అశోక్గజపతి విజయవంతంగా పదవీకాలం పూర్తి చేసుకోవాలని ఆకాంక్షించారు.

అశోక్ గజపతిరాజుకు మంత్రి లోకేశ్ అభినందనలు తెలిపారు. ఆయనకు ఈ గౌరవాన్ని అందించిన రాష్ట్రపతి, ప్రధానికి కృతజ్ఞతలు తెలిపారు. నిజాయతీ, నిబద్ధతతో గవర్నర్ పదవికి అశోక్ గజపతి వన్నె తెస్తారని విశ్వసిస్తున్నట్లు లోకేశ్ పేర్కొన్నారు. స్పీకర్ అయన్నపాత్రుడు కూడా అశోక్ గజపతికి శుభాకాంక్షలు తెలిపారు.

**మంత్రి ఆనం**

తెలుగుదేశం పార్టీకి సేవలందించిన సీనియర్ నాయకులు, కేంద్ర మాజీ మంత్రి శ్రీ పూసపాటి అశోక్ గజపతిరాజు గోవా రాష్ట్ర గవర్నర్గా నియమితులైన సందర్భంగా హర్షం వ్యక్తం చేస్తున్నట్లు మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి తెలిపారు.

తెలుగు ప్రజల సామర్థ్యం, నాయకత్వ విలువలు దేశవ్యాప్తంగా గుర్తింపు పొందుతున్నాయనే విషయాన్ని ఈ నియామకం మరోసారి రుజువు చేస్తోందని పేర్కొన్నారు.

సుదీర్ఘ రాజకీయ అనుభవం, పాలనా పరమైన పరిజ్ఞానం గోవా రాష్ట్ర అభివృద్ధికి మార్గదర్శకంగా నిలుస్తాయని ఆశిస్తున్నట్లు వెల్లడించారు



మంత్రి అచ్చెన్నాయుడు మరోవైపు మంత్రి అచ్చెన్నాయుడు సీనియర్ నాయకులు, కేంద్ర మాజీ మంత్రి పూసపాటి అశోక్ గజపతిరాజు గోవా రాష్ట్ర గవర్నర్గా నియమితులైన సందర్భంగా హర్షం వ్యక్తం చేశారు. ఏ బాధ్యతలు వారికి అప్పగించినాసరే తన వంతు సమర్ధవంతమైన కృషి చేస్తూ, ఆ పదవికే వన్నె తెచ్చే నాయకులు అశోక్ గజపతి రాజుఅని కొనియాడారు.

గోవా గవర్నర్ గా నియమితులైన తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు, కేంద్ర మాజీ మంత్రి పూసపాటి అశోక్ గజపతి రాజుకు రాష్ట్ర రోడ్లు మరియు భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. సుధీర్ఘ రాజకీయ, పరిపాలనా అనుభవం, సమర్థ నాయకత్వం, రాజకీయ హుందాతనం కలిగిన అశోక్ గజపతిరాజుకు గవర్నర్ గా సముచిత గౌరవం లభించడం సంతోషకరమన్నారు.

# తిరుపతి రైల్వేస్టేషన్‌లో అగ్నిప్రమాదం

● రెండు రైళ్లలో మంటలు ● ప్రమాదంపై విచారణ



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి: తిరుపతి రైల్వేస్టేషన్లో సోమవారం తెల్లవారుజామున ఘోర అగ్నిప్రమాదం జరిగింది. స్టేషన్లో లూప్లైన్లో ఆగివున్న రాయలసీమ ఎక్స్ప్రెస్, షిరిడీ ఎక్స్ప్రెస్ రైళ్లలో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. మంటలు దూకుడు పెరిగి బోగీల్లోకి వ్యాపించడంతో రైల్వే స్టేషన్లో ఒక్కసారిగా హడావుడి వాతావరణం నెలకొంది. దట్టమైన పొగ మైదానాన్ని కమ్మేసింది. ఘటన స్థలానికి వెంటనే అగ్నిమాపక సిబ్బంది చేరుకుని మంటల్ని అదుపులోకి తీసుకువచ్చేందుకు తీవ్రంగా శ్రమించారు. కొన్ని గంటల పాటు శ్రమించి మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. ప్రధానాంశాలు:మంటలు పొడిచిన రాయలసీమ ఎక్స్ప్రెస్, షిరిడీ ఎక్స్ప్రెస్ రెండూ లూప్లైన్లో ఆగివుండగా ప్రమాదం చోటుచేసుకుంది. మంటలు ఎలా చెలరేగాయన్న విషయం స్పష్టంగా తెలియాల్సి ఉందిముందు జాగ్రత్త చర్యగా రైళ్లలో ఉన్న ప్రయాణికులను అప్రమత్తం చేసి రైల్వే అధికారులు ఖాళీ చేయించారు. ప్రమాదంలో ఎవరికైనా గాయాలయ్యాయా? మరణాలేమైనా జరిగాయా అనే విషయంపై అధికారిక సమాచారం రావాల్సి ఉంది. ఈ ఘటనపై రైల్వే శాఖ అధికారులు విచారణకు ఆదేశించారు. ప్రమాదానికి గల కారణాలపై దర్యాప్తు కొనసాగుతోంది. రైళ్ల రాకపోకలపై ఈ ఘటన ప్రభావం చూపినట్టు అధికారులు తెలిపారు. ఇదే సమయంలో, ప్రయాణికుల భద్రతకు మరింత బలమైన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని విమర్శలు వ్యక్తమవుతున్నాయి.



# రాష్ట్ర ప్రజల్ని భయభ్రాంతుల్ని చేస్తున్న పేర్ని నాని

## ఎమ్మెల్యే వర్ల కుమారరాజ

● పెడన ఎపిసోడ్, గుడివాడ అల్లర్లు, పామర్రు లో పేర్ని నాని చేసిన వ్యాఖ్యలతో ప్రజలు భయభ్రాంతులౌతున్నారు
● త్వరలో చంద్రన్న తెస్తున్న అన్నదాత సుఖీభవ, జగన్ కు దుఖీభవ కానుంది
● చంద్రబాబు తిరుమల, తిరుపతి దేవస్థానం మెట్టు ఎక్కి దేవుని దర్శనం చేసుకుని సాయంత్రానికల్లా దిగగలరు. పేర్ని నాని ఎక్కగలరా?
● చంబల్ లోయలోని బందిపోట్లకు, రామాంతపురం రౌడీలకు, కంజర్ పట్టు కిరాతకులకు, బెజవాడ బ్లేడ్ బ్యాచ్‌కు, వైసీపీ నాయకులకు తేడాలేదు
● ప్రశాంతమైన పామర్రును పేర్నినాని పాడుచేయచూస్తున్నాడు ఎమ్మెల్యే వర్ల కుమారరాజ


ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి: వైసీపీ నాయకులు చేసిన తప్పులు, అవినీతి, దుర్మార్గాలు ఒక్కొక్కటిగా బయటపడుతున్నాయి. వైసీపీ నాయకులు డైవర్షన్ పాలసీ మొదలుపెట్టారు. రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తున్నారు. బూతు పురాణాలు వల్లెవేస్తున్నారు. సొంత కార్యకర్తలను బలితీసుకునే విధానమే పేర్నినాని ఎపిసోడ్. పామర్రు ప్రశాంతమైన నియోజకవర్గం. అన్న ఎన్టీరామారావు నడయాడిన చోటు పామర్రు నియోజకవర్గం. అందరికీ కూడు, గుడ్డ, నీడ ఇవ్వాలన్న పవిత్ర ఆశయంతో ఎన్టీరామారావు తెలుగుదేశం పార్టీని స్థాపించారు. అలాంటి వ్యక్తి జన్మించిన నిమ్మకూరు ఉన్న ప్రాంతం మా నియోజకవర్గం. మా నియోజకవర్గంలో 80 శాతంకు పైగా రైతాంగం ఉన్నారు. కులాలు, మతాలు, వర్గాల మధ్య విద్వేషాలతో సంబంధం లేకుండా అన్నదమ్ముల్లాగ కలిసి మెలిసి ఉండే ప్రశాంతమైన మా పామర్రుని పేర్ని నాని పాడు చేయడానికి పూనుకున్నాడు . ఓట్ల కోసం దొంగ పట్టాలిచ్చి ప్రజల్ని మోసం చేశాడు. బియ్యం బొక్కిన గజదొంగ, వీటన్నింటితోపాటు ఇటీవల ఉచ్చ నీచాలు మరచి మాట్లాడాడు. రాష్ట్ర ప్రజల్ని భయభ్రాంతుల్ని చేసే విధంగా పేర్ని నాని ఒరవడి ఉంది. విషం చిమ్మే విపక్ష నేత జగన్. చంబల్ లోయలోని బందిపోట్లకు, రామాంతపురం రౌడీలకు, కంజర్ కట్టు కిరాతకులకు, బెజవాడ బ్లేడ్ బ్యాచీకి వైసీపీ నాయకులకు తేడాలేదు. పేర్ని నాని ఒక హాల్ లో విస్తృత స్థాయి సమావేశం నిర్వహించి.. కార్యకర్తల్ని సమావేశపరచి "రాత్రుళ్లు అడ్డొస్తే నరికేద్దాం, చీకట్లో పనికానిచ్చేద్దాం, ఉదయాన్నే ప్రజాస్రవంతిలో కలిసిపోదాం" అన్నారు. ఇది బందిపోట్లు, బ్లేడ్ బ్యాచ్ లు చేసే పని. కిరాతకులు ఉదయాన్నే రెక్కీ నిర్వహించి రాత్రుళ్లు దాన్ని అమలుపరుస్తారు. పామర్రు నియోజకవర్గ ప్రజలు భయభ్రాంతులతో ఉన్నారు. రాత్రిళ్లు అశాంతితో బతుకుతున్నారు. పేర్ని నాని మాటలు చాలా దుర్మార్గం, దౌర్భాగ్యం. పేర్ని నాని చేసిన వ్యాఖ్యల వీడియో బయట పడినప్పటికి జగన్ ఎందుకు మౌనంగా ఉన్నారు. కుట్రలు, కుతంత్రాలకు తాడేపల్లి ప్యాలెస్ నుండే సిగ్నల్స్ వస్తున్నాయి. ముఖ్యమంత్రి చంద్రబాబు కొట్టిన సూపర్ సిక్స్ బాల్ జగన్మోహన్ రెడ్డికి కనబడటంలేదు. మైండ్ బ్లాక్ అయింది. విషం చిమ్ముతున్నారు. మొదటి బాల్ పెన్షన్ ల కే జగన్ కు మైండ్ బ్లాక్ అయింది. ఇక తల్లికి వందనం తో జగన్ ఫ్లాట్ అయ్యారు. 'మా తుఝే సలాం' అంటు ఎంతమంది పిల్లలుంటే అంతమందికి తల్లికి వందనం ఇస్తున్నారు. ఏదో ఒకటి చేయాలి, రోడ్ల మీదికొచ్చి అరాచకాలు చేయాలని ఈ రకంగా చేస్తున్నాడు. రాబోయే రోజుల్లో అన్నదాత సఖీభవ అమలుచేయనున్నాం. అన్నదాతలందరూ సుఖంగా ఉంటే జగన్ కు మాత్రం దుఖీభవ కానుంది. ఒకొక్క బాల్ పడుతోంది. ఆఖరి బాల్ పడే సమయానికి వైసీపీ నామరూపాలు లేకుండా పోతుంది. డైవర్షన్ పాలిటిక్స్ ద్వారా పేర్ని నాని ప్రజల్ని రెచ్చగొట్టాలని చూస్తున్నారు. పందికొక్కుల్లా బియ్యం బొక్కిన విషయం అందరికీ తెలుసు. ఓట్లు దండుకోవడానికి దొంగపట్టాలిచ్చిన విషయం కూడా అందరికీ తెలుసు. కొడాలి నానీ, వంశీ విషయంలో చట్టం తన పని తాను చేసుకెళ్తుంది. సుపరిపాలన తొలి అడుగుతో రాష్ట్రంలో కూటమి నాయకులు బీజీగా ఉన్నారు. వైసీపీ నాయకులు తమ ఉనికిని కాపాడుకునే ప్రయత్నం చేస్తున్నారు. రప్పా, రప్పా కాన్సెప్ట్ తో కార్యకర్తల్ని బలితీసుకోకుండా చూడాలి. తప్పు చేసినవారికి వారు చేసిన తప్పుకు తగ్గట్టుగా శిక్ష పడుతుంది. మాది గాంధేయవాదం. అహింసతో కూడిన ప్రభుత్వం. రేపటి పౌరులకు మంచి భవిష్యత్తు ఇవ్వాలన్నదే చంద్రబాబు కాన్సెప్ట్. ఇతర రాష్ట్రాలవారంతా అమరావతి వైపు చూడాలి. రాష్ట్రం బాగుంటే చాలు. రాబోయే రోజుల్లో ఏ కార్యక్రమం కూడా ఆగదు. సూపర్ సిక్స్ లు అన్నీ అమలౌతాయి. సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలతోపాటు రాష్ట్రానికి పెట్టుబడులు వస్తాయి. రాష్ట్రం సుభిక్షంగా ఉంటుంది. అందుకు చంద్రబాబు అహర్నిశలు కృషి చేస్తున్నారు. వైసీపీ నాయకులు అడుగడుగునా ఆటంకాలు సృష్టిస్తున్నారు. అంతా చట్టబద్ధంగా, ప్రజాస్వామ్యయుతంగా పాలన ఉంటుంది. తెలంగాణకు హైదరాబాద్ ఉంది, తమిళనాడుకు చెన్నై ఉంది, కర్నాటకకు బెంగళూరు ఉంది, మహారాష్ట్రకు ముంబాయి ఉంది, మరి ఆంధ్రప్రదేశ్ వారికి ఏమున్నాయని ఎవరైనా అడిగితే.. మాకు చంద్రబాబు గారి తెలివితేటలున్నాయి, ఆయన విజనే మాకు పెట్టుబడి అంటాం. రాబోయే రోజుల్లో అమరావతి, పోలవరం, బనకచర్ల పూర్తి అవుతాయి. యువకుడు చేసే పనికంటే చంద్రబాబు పదిరెట్లు ఎక్కువ చేస్తున్నారు. పవన్ కల్యాణ్ చెప్పినట్లుగా చంద్రబాబు ఇంకా మూడు సార్లు ముఖ్యమంత్రిగా మసలుతారు. చంద్రబాబు తిరుమల, తిరుపతి దేవస్థానం మెట్టు ఎక్కి దేవుని దర్శనం చేసుకుని సాయంత్రానికల్లా దిగగలరు. పేర్ని నాని ఎక్కగలరా? వయసు తో పనిలేదు, సేవ చేయాలనే తపన ఉండాలి. వైసీపీ నాయకులు చేసిన పని మనం చేయకూడదు. వారికి మనకు తేడా ఏముంది. వారు ప్రజాగ్రహానికి గురయ్యారు. 11 సీట్లకే పరిమితమయ్యారు. నేడు మనకు ప్రజలు పెద్ద ఎత్తున మేండేట్ ఇచ్చింది సుపరిపాలన చేయమని, వైసీపీ నాయకులు బురద జల్లుతారు, విషం చిమ్ముతారు సమయానుకూలంగా వారు చేసే పనులకు శిక్షలుంటాయని ఎమ్మెల్యే లివర్ల కుమారరాజలి తెలిపారు.

# బి. సరోజ మృతి తీరని లోటు - సినీ నటుడు బాల కృష్ణ



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి.: దక్షిణ భారత సినీ పరిశ్రమలో ఒకనాడు ధ్రువతారగా వెలుగొందిన ప్రముఖ నటీమణి "పద్మభూషణ్" బి. సరోజాదేవి పరమపదించారన్న వార్త అత్యంత బాధాకరమని శాసన సభ్యులు నందమూరి బాల కృష్ణ అన్నారు. అప్పట్లో తెలుగులో ఎన్ టి ఆర్, తమిళంలో ఎంజి ఆర్, కన్నడంలో రాజ్ కుమార్ తో ఏకకాలంలో హిట్ పెయిర్ గా వెలుగొందిన ఘనత ఆమెది అని అన్నారు. మా తండ్రి గారి కాంబినేషన్లో 20 సంవత్సరాల కాలంలో దాదాపు 20 చిత్రాలలో హీరోయిన్ గా నటించారు. ఆయనతో శ్రీరాముడి ప్రక్కన సీతాదేవిగా, రావణాసురుడి ప్రక్కన మండోదరిగానూ నటించిన ప్రత్యేకత ఆమె సొంతమన్నారు. బి. సరోజా దేవి మరణం భారతీయ చిత్ర పరిశ్రమకు, ముఖ్యంగా దక్షిణ భారత చిత్ర పరిశ్రమకు తీవ్ర విచారకరమైన పరిణామం. ఆమె వెండితెరపై మరియు నిజజీవితంలో చేసిన సేవలు రాబోయే తరాల తారలకు, చలనచిత్ర వర్గాల వారికి స్ఫూర్తినిస్తాయి.

# అత్యవసర పరిస్థితుల్లో ప్రాణాలు రక్షించే ఈసీఎంవో



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి: ఈసీఎంవో (ఎక్స్ట్రా కార్పోరియల్ మెంబ్రేన్ ఆక్సిజనేషన్)అనేది వైద్య రంగంలో ప్రాణాలను రక్షించే అత్యున్నత సాంకేతిక పద్ధతి అని డాక్టర్ సునీల్ పూబోణి అన్నారు. డాక్టర్ ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయంలో గుండె విఫలమైనప్పుడు ఈసీఎంవో పై అవగాహన కార్యక్రమం సోమవారం నిర్వహించారు. .డాక్టర్ ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ డాక్టర్ పి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో , ఆరోగ్య విశ్వవిద్యాలయం రిజిస్టర్ డాక్టర్ వి రాధికా రెడ్డి పర్యవేక్షణలో మొట్ట మొదటిసారిగా విదేశాల నుండి ఆంధ్రప్రదేశ్ కు వచ్చిన డాక్టర్ సునీల్ పూబోణి పాల్గొని పలు అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమాన్ని ఆరోగ్య విశ్వవిద్యాలయం నుండి ఆంధ్రప్రదేశ్ లోని అన్ని వైద్య కళాశాలలకు ఆన్లైన్ ద్వారా ప్రసారం చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ సునీల్ పూబోణి మాట్లాడుతూ ఈసీఎంవో అనేది ఊపిరితిత్తులు లేదా గుండె విఫలమైనప్పుడు ప్రాణాలను రక్షించే సాంకేతికత అని వెల్లడించారు. తీవ్రమైన గాయం లేదా ఇన్ఫెక్షన్, గుండెపోటు, ఊపిరితిత్తుల వైఫల్యం లేదా గుండె వైఫల్యం ఉన్నవారికి వైద్యులు ఈ విధానాన్ని ని సిఫార్సు చేయవచ్చన్నారు. . రోగ నిర్ధారణను నిర్ణయించేటప్పుడు లేదా చికిత్స ప్రారంభించేటప్పుడు తీవ్రంగా అనారోగ్యంతో ఉన్న రోగిని స్థిరీకరించడానికి వైద్యులు ఈసీఎంవో ఉపయోగించవచ్చన్నారు. . గుండె లేదా ఊపిరితిత్తుల మార్పిడి కోసం ఎదురుచూస్తున్న వారికి ఇది రక్త ఆక్సిజన, ప్రసరణకు మద్దతు ఇస్తుందని వివరించారు.

గుండెపోటు తర్వాత, కొన్ని సందర్భాల్లో గుండె చాలా బలహీనంగా ఉంటుందని, ఇటువంటి సమయాల్లో శరీరానికి తగినంత రక్త సరఫరాను అందించలేకపోవచ్చుని . సాధారణ సాంప్రదాయ ఇంటెన్సివ్ కేర్ శారీరక విధులకు మద్దతు ఇవ్వలేని పరిస్థితులలో ఈ విధానాన్ని అమలు చేయవచ్చని వెల్లడించారు. ఊపిరితిత్తులు లేదా గుండె కోలుకునే వరకు ఇది తాత్కాలిక ప్రక్రియని, పాశ్చాత్య ప్రపంచంలో, ఈ సాంకేతికత విస్తృతంగా ఉపయోగించబడుతోందని వెల్లడించారు.

ఇప్పటికే భారతదేశంలో కొన్ని కార్పొరేట్ ఆసుపత్రులు ఈ సాంకేతికతను ఉపయోగిస్తున్నాయని చెప్పారు. యూనిట్ను స్థాపించడానికి, తగినంత సౌకర్యాలు, వైద్యులు, నర్సింగ్ సిబ్బందికి శిక్షణ అవసరమని తెలిపారు. ప్రభుత్వ రంగంలో శిక్షణ సౌకర్యాలు, ప్రాథమిక సౌకర్యాలను ఏర్పాటు చేయడం వలన వైద్య ఖర్చులను గణనీయంగా తగ్గించడం సాధ్యమనే ఆయన అభిప్రాయపడ్డారు.

ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ అన్ని వైద్య కళాశాల ప్రిన్సిపాల్స్, సుపారీటెండెంట్స్, అన్ని విభాగాధిపతులు, యు జి, పీ జి వైద్య విద్యార్థులు, డాక్టర్ ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయం డైరెక్టర్ ఆఫ్ పబ్లికేషన్స్ విభాగం డాక్టర్ సుధ, ఎస్ వి వైద్య కళాశాల పిఆర్ఓ వీరకిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఖర్చు దండిగా - దళారులకు పండగ

● పీడీ యాక్ట్ కేసులు పెడతామన్నా జంకని రేషన్ మాఫియా ● జనం తినని బియ్యాని కి దండగ ఖర్చు ● అడ్డు అదుపు లేని బియ్యం మాఫియా ఆగడాలు ● అక్రమ కార్డులతోనే అక్రమాలు మొదలు ● రేషన్ బియ్యం తినరు, కార్డులు వదలరు ● ప్రభుత్వ ఖర్చు దళారీల కు ఆదాయం



గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : ఆంధ్రప్రదేశ్లో ప్రభుత్వ లెక్కల ప్రకారం కోటి 55లక్షల కుటుంబాలు ఉంటే అందులో కోటి 48లక్షల మందికి రేషన్ కార్డులు ఉన్నాయి. కేవలం ఏడు లక్షల కుటుంబాలకు మాత్రమే రేషన్ కార్డు లేదు. రాష్ట్రంలో దాదాపు కోటి 55లక్షల మందికి గ్యాస్ కనెక్షన్లు ఉన్నాయి. ప్రభుత్వ లెక్కల్లో కోటి 62 లక్షల కుటుంబాలు ఉన్నాయి. కుటుంబాల లెక్కకు రేషన్ కార్డుల లెక్కకు ఎక్కడా పొంతన కుదరదు. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లు, కార్పొరేషన్లు, యూనివర్శిటీల ఉద్యోగులు 14లక్షల మంది ఉంటారు. కుటుంబాలకు, రేషన్ కార్డులకు మధ్య ఆ మాత్రం వ్యత్యాసం కూడా లేదు. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు, సాయుధ బలగాలు కూడా లెక్కేస్తే అనర్హులకు పెద్ద ఎత్తున రేషన్ కార్డులున్న సంగతి స్పష్టం అవుతుంది. రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద సంఖ్యలో అనర్హులకు రేషన్ కార్డులు కొనసాగుతున్నాయి. అపార్ట్మెంట్లలో వేల రుపాయల అద్దె చెల్లించి నివాసం ఉండే వారు సైతం తెల్ల రేషన్ కార్డులు కలిగి ఉంటున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ పథకాల కోసం అడ్డదారిలో దక్కించుకున్న రేషన్ కార్డుదారుల్లో చాలామంది రేషన్ బియ్యాన్ని తీసుకోవడం లేదు.

**అక్రమ కార్డులతోనే మొదలు**

రేషన్ కార్డుల జారీకి అర్హతలను నిర్ణయించినా కొన్నేళ్లుగా అక్రమంగా తెల్ల రేషన్ కార్డుల జారీ కొనసాగింది. 2006కు ముందు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో రెండు రకాల రేషన్ కార్డులు ఉండేవి. దారిద్ర్యరేఖకు దిగువన ఉండే వారికి తెల్ల కార్డులు, ఎగువను ఉన్న వారికి పింక్ కార్డులను ప్రభుత్వం జారీ చేసేది. తెల్ల కార్డు దారులకు బియ్యంతో పాటు ఇతర సరుకులు లభిస్తే పింక్ కార్డులకు కిరోసిన్, చక్కెర, గోధుమలు వంటి వాటిని సబ్సిడీ ధరలకు పంపిణీ చేసేవారు. వంట గ్యాస్ వినియోగం గణనీయంగా పెరిగడంతో 2000 సంవత్సరానికి ముందే కిరోసిన్ పంపిణీ నిలిచిపోయింది.

2004 కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత ఫీజు రియింబర్స్మెంట్, ఆరోగ్య శ్రీ వంటి పథకాలను అప్పటి ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి ప్రవేశపెట్టారు. ఈ పథకాలకు తెల్ల రేషన్ కార్డును ప్రామాణికంగా నిర్ణయించారు. 2009 నాటికి పింక్ కార్డులు మాయమై తెల్లరేషన్ కార్డులు మాత్రమే మిగిలాయి. 2009 తర్వాత రాజకీయ పరిణామాల నేపథ్యంలో ముఖ్యమంత్రిగా కిరణ్ కుమార్ రెడ్డి ప్రభుత్వంలో ప్రజలను ఆకట్టుకునే క్రమంలో విచ్చలవిడిగా రేషన్ కార్డులు పుట్టుకొచ్చాయి. 2014లో రాష్ట్ర విభజన జరిగే నాటికి లెక్కకు మించి రేషన్ కార్డులు జారీ చేశారు. ప్రభుత్వ ఉద్యోగులు, అధిక ఆదాయం అనే తేడా లేకుండా ఏపీలో రేషన్ కార్డులు జారీ అయ్యాయి.

2014 తర్వాత ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో అధికారంలోకి వచ్చిన ప్రభుత్వాలకు రేషన్ కార్డుల ఏరివేత సమస్యగా మారింది. రెవిన్యూ, సివిల్ సప్లైస్ సిబ్బందితో పాటు, గ్రామ, వార్డు సచివాలయ సిబ్బంది క్షేత్ర స్థాయిలో చూసిచూడనట్టు వ్యవహరించడంతో రేషన్ కార్డుల సంఖ్య ఏటేటా పెరుగుతూ వచ్చింది.

**రేషన్‌బియ్యం తినరు, కార్డుల్ని వదలరు...**

ప్రస్తుతం ఏపీలో కోటి 48లక్షల తెల్ల రేషన్ కార్డులు ఉన్నవాయి. వీటిలో 92లక్షల కార్డులకు కేంద్ర ప్రభుత్వం నుంచి రేషన్ అందుతోంది. మరో 56లక్షల కార్డుల్ని రాష్ట్ర ప్రభుత్వం అందిస్తోంది. రేషన్ కార్డులకు అందించే బియ్యం కోసం రాష్ట్ర ప్రభుత్వం ఏటా రూ.5700కోట్లను వెచ్చిస్తోంది. కేంద్రం ఇచ్చే వాటాతో కలిపితే అది రూ.13వేల కోట్లకు చేరువలో ఉంటుంది. రేషన్ కార్డులతోనే ఆరోగ్యశ్రీ, ఫీజు రియింబర్స్మెంట్, డిబిటి పథకాలను ముడిపెట్టడంతో ఏదో ఒక మార్గంలో రేషన్ కార్డును దక్కించుకుకుంటున్నారు.

**ప్రభుత్వ ఖర్చు.. దళారులకు ఆదాయం..**

చౌక ధరల దుకాణాల ద్వారా ప్రభుత్వం అందించే బియ్యాన్ని 90శాతం మంది ఆహారంగా వినియోగించడం లేదు. ప్రభుత్వం బోనస్ కలిపి రైతుల నుంచి కనీస మద్దతు ధరతో కొనుగోలు చేస్తున్న ధాన్యాన్ని పేదలకు ఆహారంగా సరఫరా చేస్తోంది. ఇలా కిలోకు రూ.43.50 ఖర్చవుతోంది. ఒక కుటుంబంలో నలుగురు సభ్యులు ఉంటే వారికి 20కిలోల బియ్యం ప్రభుత్వం రైస్ కార్డుపై ఇస్తోంది. అంటే నెలకు ఒక్కో కుటుంబానికి రూ.870 ఖరీదైన బియ్యం అందుతోంది.

అదే బియ్యాన్ని కార్డు దారుడు తీసుకోకుండా రేషన్ దుకాణాలు, మొబైల్ వాహనాలకే వదిలేస్తే కిలోకు రూ.10-12 కార్డుదారుడికి చెల్లిస్తున్నారు. కార్డులో నలుగురు సభ్యులు ఉంటే బియ్యంకు బదులుగా రూ.200 వారికి ఇస్తున్నారు. ఏడాదికి సగటున రూ.10,440 విలువైన బియ్యాన్ని రూ.2400కు అమ్మేసుకుంటున్నారు.

రాష్ట్రంలో ప్రస్తుతం ప్రతి నెల 3,24, 797 మెట్రిక్ టన్నుల బియ్యాన్ని రేషన్ కార్డులకు చెల్లిస్తున్నారు. ఇందులో బీపీఎల్ కార్డులు, ఏపిఎల్ కార్డులు, అంత్యోదయ అన్న యోజన కార్డులు, సోషల్ వెల్ఫేర్ హాస్టల్స్, మిడ్ డే మీల్స్, అన్నపూర్ణ స్కీమ్, అదనపు ఏపిఎల్ కార్డులు ఉన్నాయి. మొత్తం 3.24లక్షల మెట్రిక్ టన్నుల బియ్యంలో 80శాతం పైగా తిరిగి బ్లాక్ మార్కెట్లకే వెళుతోంది.

**జనం తినని బియ్యానికి దండగ ఖర్చు...**

ఏపీలో ప్రభుత్వ పథకాలకు వైట్ రేషన్ కార్డును అనుసంధానించడంతోనే ఈ అక్రమాలకు కారణం అవుతోంది. 2014-19 మధ్య రేషన్ బియ్యం స్థానంలో నగదు చెల్లించాలని చంద్రబాబు ప్రభుత్వం యోచించింది. ఎన్నికలు సమీపించడంతో పాటు విపక్షాల విమర్శలకు కారణమవుతుందనే ఉద్దేశంతో బియ్యం బదులు నగదు చెల్లించే ఆలోచన ఉపసంహరించుకున్నారు.

**వేల కోట్ల ఆదాయం..**

రేషన్ కార్డు దారుల నుంచి రూ.10కు కొనుగోలు చేసే బియ్యాన్ని దళారులు రూ.16-18కు మండల, జిల్లా స్థాయి విక్రేతకు అందిస్తారు. ప్రతి జిల్లాలో రేషన్ బియ్యం మాఫియాను నియంత్రించే నాయకులు ఉన్నారు. రేషన్ వాహనాలు, దుకాణాల నుంచి బియ్యాన్ని నేరుగా వీరికి అందిస్తారు. ఒక్కో మండలంలో నెలకు సగటున 250-300 మెట్రిక్ టన్నుల బియ్యం బ్లాక్ మార్కెట్లకు తరలిపోతోంది. ప్రతి నెల రెండున్నర లక్షల కిలోల నుంచి 3లక్షల కిలోల బియ్యాన్ని రేషన్ మాఫియా సొమ్ము చేసుకుంటుంది.

జిల్లా స్థాయి మాఫియా నుంచి మద్యం తయారీ దారులు, ఎగుమతి దారులకు చేరే సరికి దాని ధర గరిష్టంగా రూ.36-38కు చేరుతోంది. రేషన్ కార్డుదారుడికి రూ.10 దక్కితే అదే బియ్యం మీద దళారులు కిలోకు రూ.26-28వరకు సంపాదిస్తున్నారు. ఫలితంగా అన్ని రాజకీయ పార్టీలకు రేషన్ బియ్యం మిఠాయిలా మారింది.



**ఉక్కుపాదం ఒట్టిదే**

ప్రభుత్వం మారిన వెంటనే రేషన్ బియ్యం అక్రమ ఎగుమతులపై ఉక్కుపాదం మోపుతామని ప్రకటించింది. వాస్తవానికి రేషన్ దుకాణాలు, బియ్యం తరలింపు దందా మాత్రమే చేతులు మారింది. గత ఆర్నెల్లలో గతంలో ఉన్న వారి స్థానంలో కొత్త దళారులు పుట్టుకొచ్చారు. ఒక్కో రేషన్ దుకాణంలో ప్రతి నెల లక్షల రుపాయలు ఆదాయం కనిపిస్తుండటంతో చోట మోట నాయకులు తమ ప్రాంతంలో రేషన్ దందా కోసం ముఖ్యమైన నేతల్ని ఆశ్రయిస్తున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా మొబైల్ డెలివరీ యూనిట్లతో బియ్యం రవాణా చేస్తుండటంతో బ్లాక్ మార్కెటింగ్ యథేచ్ఛగా సాగుతోంది. గత వారం క్రితం గుంటూరు జిల్లా వట్టిచెరుకూరు మండలంలో ఒక మిల్లులో 700. క్వింటాళ్ల బియ్యం పట్టుకున్నారు. కానీ ఆ బియ్యం ఎవరివో ఇంతవరకూ తేల్చలేదు. దీన్ని బట్టి రేషన్ బియ్యం వెనుక ఎవరి హస్తముందో ఇట్టే తెలుస్తోంది.

అనర్హులకు రేషన్ బియ్యం పంపిణీతో మొదలవుతున్న వ్యవహారంలో ప్రభుత్వం వేల కోట్లు ఖర్చు చేస్తుంటే అదే బియ్యాన్ని బ్లాక్ మార్కెట్కు తరలించి రాజకీయ నాయకులు కోట్లు కూడబెడుతున్నారు. ఈ వ్యవహారంలో అన్ని పార్టీల నాయకులకు భాగస్వామ్యం ఉంది. ప్రతి రేషన్ దుకాణం సివిల్ సప్లైస్ అధికారులకు నెలవారీ మమూళ్లు ముదుతున్నాయి.

అసలు జనం ఆహారంగా వినియోగించని బియ్యం చుట్టూ వేల కోట్ల రుపాయల దందా నడుస్తోంది. గతంలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కాకినాడలో అక్రమంగా ఎగుమతి చేస్తున్న రేషన్ బియ్యాన్ని పట్టుకోవడం సంచలనం సృష్టించింది. కానీ ఇప్పటివరకు బియ్యం అక్రమ ఎగుమతులను కట్టడి చేయలేకపోయారు.

# రాష్ట్ర వ్యాప్తంగా అద్దె సవరణలను పూర్తి చేయండి

## షేక్. అబ్దుల్ అజీజ్, ఏపీ వక్ఫ్ బోర్డ్ చైర్మన్



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి:ఏపీ వక్ఫ్ బోర్డ్ చైర్మన్ అబ్దుల్ అజీజ్ సోమవారం విజయవాడ లోని వక్ఫ్ బోర్డ్ కార్యాలయంలో రెంట్ రివ్యూ కమిటీ తో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కమిటీ వారు పలు సాంకేతిక లోపాలను , క్షేత్ర స్థాయిలో ఎదురవుతున్న సమస్యలను చైర్మన్ దృష్టికి తీసుకుని వచ్చారు. తక్షణమే వారి సమస్యలను పరిష్కరించాలని చైర్మన్ అబ్దుల్ అజీజ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ అద్దె సవరణలను వీలైనంత త్వరగా పూర్తి చేయాలని అన్నారు. త్వరితగతిన పూర్తి చేసేందుకు కావలసిన అన్ని ఏర్పాట్లు చేస్తామని పేర్కొన్నారు.

అనంతరం పలువురు సందర్శకుల వద్ద నుండి వినతులు స్వీకరించి వాటిని పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. సమావేశం లో వక్ఫ్ బోర్డ్ సీఈవో మొహమ్మద్ అలీ పాల్గొన్నారు.

# కేంద్ర ఆయుష్ మంత్రితో మంత్రి సవితమ్మ భేటీ



అమరావతి స్టేట్ బ్యూరో: కేంద్ర ఆయుష్ శాఖ మంత్రి ప్రతాప్ రావు జాదవ్ ను రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మ మర్యాదపూర్వకంగా ఢిల్లీ లో కలిశారు. ఈ సందర్భంగా రాష్ట్రంలోని బీసీ సంక్షేమ హాస్టల్ లోని విద్యార్థుల ఆరోగ్య అభివృద్ధి కోసం ప్రతిపాదించిన ప్రాజెక్ట్ ఆరోగ్య బాల ఆయుర్ ఆంధ్ర ఇనిషియేటివ్ పై వినతి పత్రాన్ని కేంద్రమంత్రికి మంత్రి సవితమ్మ సమర్పించారు. ఈ ప్రాజెక్టు కింద పోషకాహార లోపాలతో బాధపడుతున్న జిల్లాల్లోని బీసీ హాస్టల్లో విద్యార్థులకు ముఖ్యంగా కిషోర్ వయస్సు ,బాలికలకు అశ్వగంధ శతావరి, బ్రహ్మీ,తులసి శంకు పుష్పి, వంటి ఆయుర్వేదిక మూలికలతో తయారైన హెర్బల్ న్యూట్రిషన్ సప్లిమెంటును అందించనున్నారు.

ఇది ఎఫ్ ఎస్ ఎ ఐ ప్రమాణాలకు అనుకూలంగా ఉండి భోజన ప్రణాళికలతో సమన్వయం చేస్తూ ఆరోగ్యపరంగా శాస్త్రీయంగా రూపొందించబడినదని తెలిపారు . ఈ ప్రాజెక్టు యొక్క ముఖ్య లక్ష్యాలు విద్యార్థులు పోషకహార లోపాల నివారణ రోగనిరోధక శక్తి పెంపు మానసిక అభివృద్ధి ఏకాగ్రత మెరుగుదల ఆయుర్వేదం ఆధారిత ఆరోగ్య సంస్కృతి ప్రోత్సహిస్తుందని తెలిపారు.

ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడు గారి ఆయుర్ ఆంధ్ర దృష్టికి అనుగుణంగా రాష్ట్రంలోని బీసీ విద్యార్థులకునూతన ఆయుర్వేదం ఆధారిత పోషకఆహారాలను అందించేందుకు ఈ ప్రాజెక్టు కీలమైన అడుగని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఈ వినతిని కేంద్రమంత్రి గౌరవంగా స్వీకరించి అన్ని విధాలుగా పరిగనిమిస్తామని హామీ ఇచ్చినట్లు మంత్రి సవితమ్మ తెలిపారు.

# అవుట్ అండ్ అవుట్ కామెడీ & ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ 'కొత్తపల్లిలో ఒకప్పుడు'



రానా దగ్గుబాటి స్పిరిట్ మీడియా ప్రజెంట్ చేస్తున్న రూరల్ కామెడీ 'కొత్తపల్లిలో ఒకప్పుడు'. కంచరపాలెం, ఉమా మహేశ్వర ఉగ్ర రూపస్య వంటి విమర్శకుల ప్రశంసలు పొందిన చిత్రాలతో అనుబంధం కలిగిఉన్న నటి-చిత్రనిర్మాత ప్రవీణ పరుచూరి ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. పరుచూరి విజయ ప్రవీణ ఆర్ట్స్ ఈ ప్రాజెక్టును నిర్మిస్తోంది. మనోజ్ చంద్ర, మోనికా ప్రధాన పాత్రలు పోషిస్తున్నారు. ఫస్ట్ లుక్, టీజర్ ట్రైలర్‌కి మంచి రెస్పాన్స్ వచ్చింది. ఈ సినిమా ఈ నెల 18న సినిమా విడుదల కానుంది. ఈ సందర్భంగా హీరో మనోజ్ చంద్ర విలేకరుల సమావేశంలో సినిమా విశేషాలు పంచుకున్నారు.

మీ నేపథ్యం ఏమిటి ? సినిమా అవకాశం ఎలా వచ్చింది?

మాది వైజాగ్. ఏరోనాటికల్ ఇంజనీరింగ్ చదువుకోడానికి హైదరాబాద్ వచ్చాను. నాకు సినిమాలంటే చిన్నప్పటి నుంచి ఇష్టం. 17 ఏళ్లప్పుడే ఒక సినిమాకి ఆడిషన్ కూడా ఇచ్చాను. చదువు కొనసాగిస్తూనే ప్రయ త్నాలు చేశాను. కొన్ని షార్ట్ ఫిలిమ్స్ చేశాం. అలాగే టీవీలో కొంతకాలం ఇంటర్వ్యూలు చేశాను. అక్కడ కొన్ని పరిచయాలు ఏర్పడ్డాయి. తర్వాత ఉద్యోగం కోసం వేరే వేరే దేశాలు తిరుగుతూ చివరికి అమెరికా వెళ్లాను. నాకు ఎప్పుడు కూడా సినిమాల్లోకి రావాలనే ఉండేది. చిన్న చిన్న పాత్రలు చేశాను కానీ అవి అంత గుర్తింపు తెచ్చేలా రాలేదు.

– కేరాఫ్ కంచరపాలెం సినిమా చూసిన తర్వాత నాకు మళ్ళీ అసలు చిగురించాయి. ఆ తర్వాత స్టోరీ రైటింగ్ కంటెంట్ క్రియేషన్ మీద చాలా ఆసక్తి ఏర్పడింది. కోవిడ్ సమయంలో హాలీవుడ్ ఫిలిం క్లాసెస్ లో కొన్ని ఫిలిం క్లాసెస్ అటెండ్ అయ్యే వాడిని. అలా ఓ క్రిస్మస్ ఫిలింలో ఒక అవకాశం దొరికింది. ఆ సినిమాతో నైజీరియా వెళ్లే అవకాశం దొరికింది. అది ఒక మంచి ఎక్స్‌పీరియన్స్.

–మెన్ ఇన్ బ్లూ అనే ఫిలిం లో ఛాన్స్ వచ్చింది. ఆ సినిమాకి అంతర్జాతీయంగా మంచి పేరు వచ్చింది. ఈ సినిమా తీసిన డైరెక్టర్ ఒక కథను రాసుకొని దానికి ప్రవీణ పరుచూరి యాక్టర్ అయితే బాగుంటుంది అని నాతో చెప్పడం జరిగింది. నాకు అప్పటికే ప్రవీణ గారితో పరిచయం ఉంది. సరిగ్గా ఇదే సమయంలో ప్రవీణ గారు, రామకృష్ణ అనే క్యారెక్టర్ కోసం వెతుకుతున్నారు.

–రామకృష్ణ క్యారెక్టర్ గురించి చెప్పి స్క్రిప్ట్ చదవమని ఇచ్చారు. అది నాకు చాలా నచ్చింది. ఈ సినిమాల్లో హీరో క్యారెక్టర్ లా అనిపించింది. ఎలాగైనా ఈ పాత్రని చేయాలని చాలా హోంవర్క్ చేసుకున్నాను. ఆడిషన్స్ ఇచ్చాను. ఫైనల్‌గా ప్రవీణ్‌గారికి నచ్చాయి. ఇంకా చాలా మార్పులు చేశారు. మొత్తానికి తను అనుకున్నట్లుగా క్యారెక్టర్ కి నేను న్యాయం చేయగలనని వారికి నమ్మకం కుదిరింది. అలా ఈ సినిమా చేసే అవకాశం దక్కింది.

ఈ సినిమా కాన్సెప్ట్ ఏమిటి? మీ క్యారెక్టర్ ఎలా ఉండబోతుంది?

–ఇది ఒక ఊరి కథ. నేను రామకృష్ణ అనే పాత్రలో కనిపిస్తా. అప్పన్న అనే ఒక వడ్డీ వ్యాపారి దగ్గర నేను పని చేస్తుంటాను. తను ఇచ్చిన అప్పులన్నీ నేను వసూలు చేస్తుంటాను. అప్పన్నకి జనాలకి మధ్య ఉన్న మీడియం నేను. నా పాత్ర కూడా ఒక అవకాశం అది పాత్ర. రామకృష్ణ కి ఒక రికార్డింగ్ డాన్స్ స్టూడియో ఉంటుంది. అప్పన్న నుంచి ఎంత త్వరగా బయటపడాలని తాపత్రయపడుతుంటాడు. అలాగే రామకృష్ణకి సావిత్రి అనే అమ్మాయి అంటే ఇష్టం. ఒకరోజు సావిత్రిని కలవడానికి ఒక గడ్డి వాము దగ్గరికి వెళ్తాడు. ఆ తర్వాత ఏం జరిగిందనేది కథ.

–రామకృష్ణ క్యారెక్టర్ వెరీ చాలెంజింగ్. ఒక కొత్త యాక్టర్ గా నాపై నమ్మకం ఉంచడం నాకు మరింత బాధ్యతను పెంచింది. ఒక ఆర్టిస్ట్ గా నాకు చాలా ఫ్రీడం ఇచ్చారు. సినిమా ఛానల్ అద్భుతంగా వచ్చింది అన్ని జాగ్రత్తలు తీసుకుని సినిమా చేశాం. ఒక పెద్ద సినిమాలాగే చేశాం.

బెనర్జీ, రవీంద్ర విజయ్ గారితో నటించడం ఎలా అనిపించింది?

–సీనియర్ యాక్టర్స్‌తో నటించడం ఒక అదృష్టం. అందరం కూడా ఒక ప్రొఫెషనల్ వేవ్ లెంత్ లో వర్క్ చేసాం. ప్రవీణగారు అందరిని ఒక టీంగా అద్భుతంగా ముందుకు తీసుకువెళ్లారు.


ప్రవీణతో వర్క్ చేయడం ఎలా అనిపించింది?

–ప్రవీణ గారు ఒక పాషన్ తో వచ్చినప్పుడు డైరెక్టర్. ప్రొఫెషనల్ గా ముందుకు నడిపించారు. ఎన్ని కష్టాలు వచ్చినా సినిమాని ఎక్కడ కాంప్రమైజ్ కాకుండా తీశారు. చాలా అద్భుతమైన క్వాలిటీతో సినిమాలు తీసుకొచ్చారు.

# అగ్రహారంలో అంబేద్కర్

## -అసాధారణ విజయం సాధించాలి

మన భారత రాజ్యాంగ రూపశిల్పి బాబా సాహెబ్ అంబేద్కర్ సిద్ధాంతాల స్ఫూర్తితో రూపొందిన చిత్రం "అగ్రహారంలో అంబేద్కర్". "దళిత సంచలనం" పద్మశ్రీ మందా కృష్ణ మాదిగ ఈ చిత్రం టైటిల్ సాంగ్ రిలీజ్ చేశారు. కృష్ణచైతన్య ఎన్నో కష్టాలు పడి తెరకెక్కించిన ఈ చిత్రం అసాధారణ విజయం సాధించా లని ఆయన ఆకాంక్షించారు. అంబేద్కర్ అభిమానులైన ప్రతి ఒక్కరూ "అగ్రహారంలో అంబేద్కర్" చిత్రం చూసి తీరాలని పిలుపు నిచ్చారు. ఇప్పటికే పలు ప్రతిష్టాత్మక అంతర్జాతీయ చలన చిత్రోత్సవాలలో పురస్కారాలు అందుకున్న ఈ చిత్రాన్ని రామోజీ – లక్ష్మోజి ఫిల్మ్స్ పతాకంపై మంతా కృష్ణచైతన్య స్వీయ దర్శకత్వంలో నిర్మించారు. హీరో కూడా ఆయనే కావడం విశేషం. ఆయన మాట్లాడుతూ..." అంబే ద్కర్ భావజాలాన్ని విశ్వవ్యాప్తం చేయడమే లక్ష్యంగా తెరకెక్కిన ఈ చిత్రం టైటిల్ సాంగ్ రిలీజ్ చేసిన మందా కృష్ణకి బిగ్ బిగ్ థాంక్స్. ఈ చిత్రాన్ని సినిటేరియా మీడియా వర్క్స్ ద్వారా ప్రపంచవ్యాప్తంగా విడుదల చేసేం దుకు సన్నాహాలు చేస్తున్నాం, కుల మత ప్రాంత వర్గ వైష మ్యాలకు అతీతంగా సమ సమాజ స్థాపన కోసం కృషి చేసిన అంబేద్కర్‌కు గొప్ప నివాళిగగా.. ఎన్నో వ్యయప్రయాసలకు లోనై తెరకెక్కించిన ఈ చిత్రాన్ని ప్రతి ఒక్కరూ ఆదరిస్తారని ఆశిస్తున్నాం" అన్నారు.




# "వర్జిన్ బాయ్స్" సక్సెస్ మీట్

రాజ్ గురు ఎంటర్‌టైన్మెంట్స్ గ్యానర్ పై రాజా దారపునేని నిర్మాతగా దయానంద్ దర్శకత్వంలో జూలై 11వ తేదీన ప్రేక్షకుల ముందుకు వచ్చిన చిత్రం వర్జిన్ బాయ్స్. ఈ చిత్రంలో మిత్ర శర్మ, గీతానంద్, శ్రీహాన్, జర్నీఫర్, రోనిత్, అన్షుల, బబ్లు, కౌశల్ తదితరులు కీలకపాత్రలు పోషించారు. అయితే ఎంతో




ప్రేక్షక ఆదరణతో ఈ సినిమా విజయవంతమైన సందర్భంగా చిత్ర బృందం సక్సెస్ మీట్ పెట్టడం జరిగింది. ఈ సందర్భంగా మీడియా సమక్షంలో కేక్ కటింగ్‌తో చిత్ర బృందం వేడుకలు చేసుకున్నారు. ఈ సందర్భంగా నిర్మాత దారపునేని రాజా మాట్లాడుతూ...మా వర్జిన్ బాయ్స్ చిత్రాన్ని ఆదరించిన ప్రేక్షకులందరికీ ధన్యవాదాలు. మాకు మొదటి నుండి సపోర్టుగా నిలిచిన మీడియా వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను. నిన్న సిటీలోని వేరు వేరు థియేటర్లకు వెళ్లినప్పుడు అక్కడ ప్రజాదరణ చూసి ఎంత సంతోషం వేసింది. అయితే ఇంత గొప్ప ఆదరణ పొందుతున్న సినిమాపై కొంతమంది మీడియా ముసుగులో విషం జల్లుతున్నారు. మేము థియేటర్లలో చూసినప్పుడు ప్రేక్షకులకు ఈ సినిమా ఎంతగా నచ్చిందో స్వయంగా అర్థమైంది.

# U/A సర్టిఫికేట్ పొందిన 'హరి హర వీరమల్లు'

దేశవ్యాప్తంగా ఉన్న సినీ అభిమానులంతా ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న చిత్రం 'హరి హర వీరమల్లు: పార్ట్ 1 స్వార్డ్ VS స్పిరిట్'. పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ నటించిన ఈ పీరియడ్ యాక్షన్ చిత్రం జూలై 24, 2025 న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుంది. మరో పది రోజులలో ప్రేక్షకుల ముందుకు రానున్న 'హరి హర వీరమల్లు' చిత్రంపై అంచనాలు తారాస్థాయిలో ఉన్నాయి. తాజాగా ఈ సినిమా సెన్సార్ నుంచి U/A సర్టిఫికేట్ ను పొందింది. 17వ శతాబ్దపు మొఘల్ సామ్రాజ్యం నేపథ్యంలో తెరకెక్కిన చిత్రానికి జ్యోతి కృష్ణ, క్రిష్ జాగర్లమూడి దర్శకులు. చారిత్రక యోధుడు వీరమల్లు పాత్రలో పవన్ కళ్యాణ్ కనువిందు చేయనున్నారు. నిరంకుశత్వానికి వ్యతిరేకంగా.. న్యాయం, ధర్మం కోసం పోరాడిన వీరుడి ప్రయాణాన్ని ఈ చిత్రంలో చూడబోతున్నాం. బాబీ డియోల్ ప్రతినాయకుడిగా కనిపించనున్న ఈ చిత్రంలో నిధి అగర్వాల్, నర్గీస్ ఫక్రీ, నోరా ఫతేహి వంటి అద్భుతమైన తారాగణం నటించింది. ఆస్కార్ విజేత ఎం.ఎం. కీరవాణి సంగీతం సమకూర్చారు. ట్రైలర్ విడుదలైన తర్వాత 'హరి హర వీరమల్లు'పై అంచనాలు ఆకాశాన్ని తాకాయి. ప్రేక్షకులతో పాటు సినీ ప్రముఖులు సైతం ట్రైలర్ ను ఎంతగానో ప్రశంసించారు. ఈ చిత్రం వసూళ్ల పరంగా సరికొత్త రికార్డులు నమోదు చేస్తుందని ట్రేడ్ వర్గాలు అంచనా వేస్తున్నాయి.

**సెన్సార్ బోర్డు సభ్యుల ప్రశంసలు**

'హరి హర వీరమల్లు' చిత్రం సెన్సార్ నుంచి %ఖ/ూ% సర్టిఫికేట్ ను పొందింది. ఈ చిత్ర నిడివి 2 గంటల 42 నిమిషాలు. ఈ రెండున్నర గంటల వెండితెర అద్భుతం.. సెన్సార్ బోర్డు సభ్యులను ఎంతగానో ఆకట్టుకుంది. ముఖ్యంగా సినిమాకి ప్రధాన బలంగా నిలిచిన ఆకర్షణీయమైన కథనాన్ని, భారీ విజువల్స్ ను వారు ప్రశంసలతో ముంచెత్తారు.

**వైజాగ్ లో ఘనంగా ప్రీ రిలీజ్ వేడుక**

'హరి హర వీరమల్లు'పై అంచనాలను మరింత పెంచుతూ.. జూలై 20వ తేదీన వైజాగ్ లో ఘనంగా ప్రీ రిలీజ్ వేడుకను నిర్వహించడానికి నిర్మాతలు సన్నాహాలు చేస్తున్నారు. ఈ వేడుకకు భారీ సంఖ్యలో అభిమానులు తరలివస్తారని భావిస్తున్నారు.



# జూలై 18న 'ఆంధ్ర కింగ్ తాలూకా'

ఎనర్జిటిక్ స్టార్ రామ్ పోతినేని తన అప్ కమింగ్ మూవీ 'ఆంధ్ర కింగ్ తాలూకా'లో రిఫ్రెషింగ్ అవతార్‌లో కనిపించనున్నారు. ఇందులో అతను సినిమా అభిమానిగా అలరించనున్నాడు. మహేష్ బాబు పి దర్శకత్వంలో ప్రతిష్టాత్మక మైత్రి మూవీ మేకర్స్ బ్యానర్‌పై నవీన్ యెర్నేని, వై. రవిశంకర్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ప్రొడక్షన్ చివరి దశలో ఉంది. ప్రస్తుతం హైదరాబాద్‌లో కీలకమైన నెల రోజుల షెడ్యూల్ జరుగుతోంది. ఆంధ్ర కింగ్ తాలూకాలో సంగీతం కీలక పాత్ర పోషిస్తుంది. వివేక్ – మెర్విన్ ద్వయం స్వరపరి చిన సౌండ్‌ట్రాక్ మ్యూజిక్ లవర్స్‌ని అలరించనున్నారు. ఆల్బమ్ నుంచి ఫస్ట్ సింగిల్ జూలై 18న విడుదల అవుతుంది. ట్రాక్ కోసం ప్రమోషనల్ పోస్టర్‌లో రామ్ ఉత్సాహంగా తెరచాపతో నాటు పడవపై ప్రయాణిస్తున్నట్లు కనిపించడం ఆకట్టుకుంది.



ఈ చిత్రంలో భాగ్యశ్రీ బోర్సే కథానాయికగా నటిస్తుండగా, కన్నడ సూపర్ స్టార్ ఉపేంద్ర కీలక పాత్ర పోషిస్తున్నారు. సిద్ధార్థ నుని సినిమాటోగ్రఫీని, శ్రీకర్ ప్రసాద్ ఎడిటింగ్, అవినాష్ కొల్లా పొడక్షన్ డిజైనర్ గా పని చేస్తున్నారు. చిత్రీకరణ చివరి దశకు చేరుకోవడంతో పాటు మ్యూజిక్ ప్రమోషన్‌లు ప్రారంభం కానుండటంతో మేకర్స్ సినిమాకి వున్న సెలబ్రేషన్ మూడ్‌కి తగ్గట్టు ఫుల్ జోష్ ప్రమోషనల్ క్యాంపెయిన్‌కి రెడీ అవుతున్నారు.

# 'విశాల్ 35' ప్రాజెక్ట్.. పూజా కార్యక్రమాలు

దక్షిణ సినిమా ప్రముఖ నటులలో ఒకరైన నటుడు విశాల్ ఇటీవల 'మధ గజ రాజా' చిత్రంతో భారీ బ్లాక్ బస్టర్ హిట్ సాధించారు. ఆ చిత్రం విజయం తర్వాత విశాల్ ఇప్పుడు తన 35వ చిత్రాన్ని ప్రారంభించారు. దీనిని ప్రముఖ నిర్మాత ఆర్.బి. చౌదరి




ప్రతిష్టా త్మక బ్యానర్ సూపర్ గుడ్ ఫిల్మ్స్ నిర్మిస్తోంది. ఆర్.బి. చౌదరి 1990లో 'పుదు వసంతం' చిత్రంతో సూపర్ గుడ్ ఫిల్మ్స్‌ను ప్రారంభించారు. అప్పటి నుండి ఈ బ్యానర్ అనేక విజయ వంతమైన చిత్రాలను అందించింది. తమిళ, తెలుగు సినిమాకు అనేక మంది కొత్త దర్శకులను పరిచయం చేయడంలో ముఖ్యమైన పాత్ర పోషించింది. ప్రస్తుతం విశాల్‌తో చేస్తున్న ఈ ప్రాజెక్ట్ సూపర్ గుడ్ ఫిల్మ్స్ బ్యానర్‌కి 99వ చిత్రం. ఈ కొత్త చిత్రానికి రవి అరసు దర్శకత్వం వహించనున్నారు. ప్రఖ్యాత సినిమాటోగ్రాఫర్ రిచర్డ్ ఎం. నాథన్ కెమెరామెన్‌గా వ్యవహరిస్తున్నారు. నటుడు విశాల్, దర్శకుడు రవి అరసు కాంబోలో ఇది మొదటి చిత్రం. ముఖ్యంగా 'మధ గజ రాజా' చిత్రం ఘన విజయం తర్వాత విశాల్ మరోసారి సినిమాటో గ్రాఫర్ రిచర్డ్ ఎం. నాథన్‌తో జతకట్టడం విశేషం. ఎన్.బి. శ్రీకాంత్ ఎడిటర్‌గా పని చేయను న్నారు. దురైరాజ్ కళా దర్శకుడిగా వ్యవహరిస్తున్నారు. మార్క్ ఆంటోనీ విజయం తర్వాత సంగీత దర్శకుడు జి.వి. ప్రకాష్ కుమార్ మరోసారి ఈ చిత్రానికి విశాల్‌తో కలిసి పనిచేస్తున్నారు.

# 'ప్రేమంటే' లవ్లీ ఫస్ట్ లుక్

కోర్ట్ సినిమా సక్సెస్ తర్వాత హీరో ప్రియదర్శి ప్రస్తుతం రానా దగ్గుబాటి, పుస్కూర్ రామ్ మోహన్ రావు, జాన్వి నారంగ్ వంటి పవర్‌హౌస్ టీంతో కలిసి ఒక రొమాంటిక్ కామెడీ చిత్రంలో నటిస్తున్నారు. ఈ చిత్రంలో ఆనంది హీరోయిన్. ప్రముఖ యాంకర్–నటి సుమ కనకాల కీలక పాత్ర పోషిస్తున్నారు. నవనీత్ శ్రీరామ్ డైరెక్టర్‌గా అరంగేట్రం చేయడంతో పాటు జాన్వి నారంగ్ ఈ మూవీతో చిత్ర నిర్మాణంలోకి అడుగు పెడుతున్నారు. శ్రీ వెంకటేశ్వర సినిమాస్ బ్యానర్‌పై నారా యణ్ దాస్ నారంగ్ ఆశీస్సులతో నిర్మిస్తున్న ఈ మూవీ టైటిల్ 'ప్రేమంటే'. "థ్రిల్–యు ప్రాప్తిరస్తు!" అనేది ట్యాగ్ లైన్. యువ సామ్రాట్ నాగ చైతన్య ఫస్ట్–లుక్ పోస్టర్ లాంచ్ చేశారు.



లీడ్ పెయిర్ రొమాంటిక్ కెమిస్ట్రీని ప్రజెంట్ చేస్తున్న ఈ పోస్టర్ లవ్లీగా వుంది. కిటికీ దగ్గర కూర్చున్న దర్శి, చొక్కా, షార్ట్స్‌లో రిలాక్స్‌గా కనిపిస్తాడు, మగ్ పట్టుకుని ఆనంది వైపు చూస్తున్నాడు. టాప్, డార్క్ ప్యాంటు ధరించి మగ్ పట్టుకొని ఆనంది చిరునవ్వుతో కనిపించింది. ఈ చిత్రానికి టాప్ టెక్నికల్ టీం వర్క్ చేస్తోంది. 'గామి' చిత్రానికి గద్దర్ అవార్డు అందు కున్న విశ్వనాథ్ రెడ్డి సినిమాటోగ్ర ఫీని అందిస్తుండగా, బ్లాక్ బస్టర్ 'డ్రాగన్' కు చార్ట్ బస్టర్ మ్యూజిక్ అందించిన లియోన్ జేమ్స్ సంగీతం అందిస్తున్నారు. రాఘవేంద్ర తిరున్ ఎడిటర్, అరవింద్ ములే ప్రొడక్షన్ డిజైనర్, కార్తీక్ తుపురాని, రాజ్ కుమార్ సంభాషణలు అందిస్తున్నారు.

# "K-ర్యాంప్" గ్లింప్స్ రిలీజ్,

## అక్టోబర్ 18నథియేట్రికల్ రిలీజ్



సక్సెస్ ఫుల్ హీరో కిరణ్ అబ్బవరం నటిస్తున్న కొత్త సినిమా "K-ర్యాంప్". ఈ సినిమాను ప్రముఖ నిర్మాణ సంస్థ హాస్య మూవీస్, రుద్రాంశ్ సెల్యులాయిడ్ బ్యానర్‌ల మీద సక్సెస్ ఫుల్ ప్రొడ్యూసర్ రాజేష్‌దండ, శివ బొమ్మకు సంయుక్తంగా నిర్మిస్తున్నారు. యుక్తి తరేజా హీరోయిన్‌గా నటిస్తోంది."K-ర్యాంప్" సినిమాకు జైన్స్ నాని దర్శకత్వం వహిస్తున్నారు. "K-ర్యాంప్"మూవీ దీపావళి పండుగ సందర్భంగా అక్టోబర్ 18న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రాబోతోంది. "K-ర్యాంప్" సినిమా నుంచి 'రిచెస్ట్ చిల్లర్ గయ్' గ్లింప్స్ రిలీజ్ చేశారు. ఈ గ్లింప్స్‌లో మాస్ ఆటిట్యూడ్ ఉన్న కుమార్ అనే యువకుడిగా కిరణ్ అబ్బవరం కనిపించారు. చిల్ కావ డంలో అతనికి పోటీ లేదు. ఈ క్యారెక్టర్ ను ఫుల్ ఎనర్జీతో పర్ ఫార్మ్ చేశారు కిరణ్ అబ్బవరం. ఈ గ్లింప్స్ చివరలో 'మనం ఏఎంబీ సినిమాలో మలయాళ ప్రేమకథలు చూసి హిట్ చేస్తాం, కానీ తెలుగు ప్రేమ కథలతోనే మనకు ప్రాబ్లం. ఎందుకంటే ఆ సినిమాల్లో ఉండే ఆంథెటిసిటీ మన సినిమాల్లో ఉండదు. ప్రేమ మాత్రం బాగుండాలని కోరుకుంటాం..' అంటూ కిరణ్ అబ్బవరం "K-ర్యాంప్"తో కంప్లీట్ ఎంటర్‌టైన్ మెంట్ గ్యారెంటీ అని తెలుస్తోంది.

# 'మిస్టర్ రెడ్డి' ఆకట్టుకునేలా ఉంటుంది

టీ ఎన్ఆర్ ప్రొడక్షన్స్ బ్యానర్ మీద గోల్డ్ మ్యాన్ రాజా (టి. నరసింహా రెడ్డి–టీఎన్ఆర్) నటిస్తూ, నిర్మించిన చిత్రం 'మిస్టర్ రెడ్డి'. ఈ చిత్రానికి వెంకట్ వోలాద్రి దర్శకత్వం వహించారు. ఈ సినిమాలో టీఎన్ఆర్‌తో పాటుగా..



మహాదేవ్, అనుపమ ప్రకాష్, దీప్తి శ్రీరంగం, భాస్కర్, మల్లికార్జున్, శంకర్ మహతి, రాధిక, ఏకే మణి, ఫణి వంటి వారు ముఖ్య పాత్రల్ని పోషించారు. ఈ మూవీని జూలై 18న రిలీజ్ చేయబోతోన్నారు. ఈ క్రమంలో ఈ చిత్రానికి సంబంధించిన ప్రీ రిలీజ్ ఈవెంట్‌ను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో.. హీరో, నిర్మాత టీఎన్ఆర్ మాట్లాడుతూ .. "మిస్టర్ రెడ్డి'కి సపోర్ట్ చేస్తున్న మీడియాకు శిరస్సు వంచి నమస్కరిస్తున్నాను. ఎంతో తపన ఉంటేనే సినిమాలు నిర్మిస్తారు. ఎన్నో వ్యయ ప్రయాసలు పడితే గానీ ఓ మూవీ బయటకు రాదు. ఈ క్రమంలో నన్ను ఎంతో మంది మోసం చేశారు. కానీ నేను ఎప్పుడూ ఎక్కడా భయపడలేదు. నా టాలెంట్‌ను నమ్ముకుని ఇక్కడి వరకు వచ్చాను.

# "పోలీస్ వారి హెచ్చరిక" తొలి టికెట్ లాంచ్



తూలికా తనిష్క్ క్రియేషన్స్ బ్యానర్ పై అభ్యుదయ దర్శకుడు బాబ్జీ దర్శకత్వంలో బెల్లి జనార్ధన్ నిర్మాతగా ఈ నెల 18న ప్రేక్షకుల ముందుకు రానున్న చిత్రం "పోలీస్ వారి హెచ్చరిక". ఈ చిత్రానికి కిషన్ సాగర్, నళినీ కాంత్ సినిమాటోగ్రాఫర్స్ గా పనిచేయగా గజ్వేల్ వేణు ఈ చిత్రానికి సంగీతాన్ని అందించారు. శివ శర్వాణి ఈ చిత్రానికి ఎడిటింగ్ వర్క్ చేశారు. నేడు ఈ చిత్ర తొలి టికెట్ లాంచ్ చేసిన సందర్భంగా మీడియా సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరు అయిన మట్టి కవి బెల్లి యాదయ్య మాట్లాడుతూ... మా తమ్ముడు బెల్లి జనార్ధన్ నిర్మాతగా బాబ్జి దర్శకత్వంలో ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సినిమాలో ఎందరో సీనియర్ నటీనటులు నటించడం చాలా గొప్ప విషయం. ఈ సినిమా కోసం పనిచేసిన చిత్ర బృందం అందరికీ ఆల్ ద బెస్ట్. నేను ఎన్నో సంవత్సరాల క్రితం నాటక రంగంలో నటించడం జరిగింది. ఇన్ని సంవత్సరాల తర్వాత ఈ సినిమా కోసం ఇప్పుడు కెమెరాల ముందుకు వచ్చి మాట్లాడుతున్నాను. ఈ సినిమా మా ప్రాంతంలో కొన్ని నిజమైన లొకేషన్స్ లో షూటింగ్ చేయడం జరిగింది. ఈ సినిమాలో మంచి కంటెంట్ ఉంది. ఈ సినిమా కోసం పనిచేసిన వారి అందరికీ మంచి పేరును తీసుకొస్తుంది. అలాగే సమాజానికి మంచి సందేశాన్ని ఇస్తుంది" అన్నారు. దర్శకుడు బాబ్జి మాట్లాడుతూ... ఈ సినిమాకు నిర్మాతగా వ్యవహరించిన జనార్ధన్‌గారికి, సినిమాలో నటించిన నటీనటులకు, సాంకేతిక బృందానికి పేరుపేరునా నా ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను. నేను గతంలో కూడా జర్నలిస్టుల కోసం ఒక పాటను రాయడం జరిగింది. దయచేసి మీరంతా ఈ సినిమాకు సపోర్ట్ చేసి సినిమాను ప్రేక్షకులలోకి తీసుకువెళ్లాల్సిందిగా కోరుకుంటున్నాను. పోలీస్ వారి హెచ్చరిక మనకు సాధారణంగా బయట కనిపించే సినిమాలు కాకుండా ఈ సినిమా కాస్త భిన్నంగా ఉండబోతుంది.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044